WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, మార్చి 7, 2024 | సంపుటి - 20 | సంచిక 176 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## అమేథీ నుంచే రాహుల్ పోటీ..?

### మరోమారు స్మృతి ఇరానీతో ఢీ

### జిల్లా కాంగ్రెస్ స్పష్టీకరణ



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈసారి ఏ స్థానం నుంచి పోటీ చేస్తారన్నది గత కొన్ని రోజుల నుంచి హాట్ టాపిక్‌గా మారింది. తన కంచుకోట అయిన అమేథీ నుంచే పోటీ చేస్తారా? లేక గత ఎన్నికల్లో పరాభావం ఎదురైన తరుణంలో మరో స్థానం నుంచి బరిలోకి దిగుతారా? అనే సస్పెన్స్ నెలకొంది.

02

## రాయబరేలిలో ప్రియాంక పోటీ

### కాంగ్రెస్ ఆసక్తికర పోస్టర్లు ఆవిష్కరణ



ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ పోటీ చేయడం అనివార్యంగా కనిపిస్తోంది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సోనియా ఇటీవల రాజ్య సభకు ఎన్నికయ్యారు. ఈ సీటు కాంగ్రెస్ కంచుకోటగా ఉంది. 1950ల నుంచి కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉంది.

# రాజకీయ పార్టీల దూకుడు

### మారుతున్న జాతీయ రాజకీయ సమీకరణాలు

- బిజెపికి చేరువవుతున్న అనేకమంది నేతలు
- పొత్తుల కోసం విపక్షాలతో రాజీపడుతున్న కాంగ్రెస్
- రాహుల్ పోటీపై కానరాని స్పష్టత..?
- తెలంగాణలో పోటీకి నేతల యత్నాలు

**న్యూఢిల్లీ, మార్చి6(నినాదం న్యూస్):**

ఇండియా కూటమి కూడా బీజేపీకి గట్టి పోటీ ఇచ్చేందుకు సన్నాహాలను ప్రారంభించింది.. ఒకప్పుడు టికెట్లు ఇచ్చిన గ్రాండ్ ఓల్డ్ పార్టీ.. ఇప్పుడు తీసుకునే స్థాయికి చేరింది. దీనికి నిదర్శనం ఇటీవల ఉత్తరప్రదేశ్, ఢల్లీ పలు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలతో జరిగిన చర్చలే.. సమాజ్ వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ తో చర్చల అనంతరం 80స్థానాల్లో 17 స్థానాలే ఇచ్చేందుకు ఆయన సుముఖత వ్యక్తంచేశారు.. మిగతా 63 స్థానాల్లో ఎస్పీ పోటీచేయనుంది. ఇక ఢల్లీలో కూడా ఆప్ 4, కాంగ్రెస్ 3 స్థానాల్లో పోటీకి అంగీకరించాయి. గుజరాత్, హర్యానా, గోవాలో కూడా పోటీచేసే సీట్లపై క్లారిటీ వచ్చింది. అయితే, ఒక్క పశ్చిమ బెంగాల్ లో మాత్రం పరిస్థితి మరోలా ఉంది.. అసలు కాంగ్రెస్ కు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సీట్లు ఇచ్చేందుకు నిరాకరించారు.. అంతేకాకుండా.. పొత్తు ఉండదంటూ కూడా ప్రకటించారు.. 2019లో జరిగిన లోక సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథీలో.. స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయిన విషయం తెలిసిందే..

02

**లోక్‌సభ ఎన్నికల వేళ దేశంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి.. ప్రధాన పార్టీలన్నీ దూకుడు పెంచాయి. వరుసగా మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తోంది.. రామమందిర ప్రారంభోత్సవం అనంతరం బీజేపీకి అంతటా అనుకూల పవనాలు వీస్తున్నాయి. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్, పలు పార్టీల నుంచి పలువురు కీలక నేతలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అనేకమంది కాంగ్రెస్ అగ్రనేతలు కూడా కాంగ్రెస్ నుంచి బీజేపీ లోకి వెళ్తారన్న ఊహాగానాలు కూడా మొదలయ్యాయి.**

## గ్రూప్స్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్
- ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్`2
- నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్`3 పరీక్షలు

**హైదరాబాద్,మార్చి6(నినాదం న్యూస్):**

తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త వచ్చింది. నియామక పరీక్షల తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 1, గ్రూప్`2, గ్రూప్`3 పరీక్ష తేదీలను బుధవారం నాడు టీఎస్ పీఎస్సీ ప్రకటిచింది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్`2 పరీక్ష నిర్వహించనున్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్`3 పరీక్షలను నిర్వహిస్తామని ప్రకటించారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ జూన్ 9న నిర్వహించనున్నారు. గ్రూప్`1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 న ప్రారంభం కానున్నాయి. తరువాయి 2లో..

## 18 నుంచి టెన్త్ పరీక్షలు

**మార్చి 18వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ క్రమంలో మార్చి 7న పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లను బోర్డు విడుదల చేయనుంది.**

### అందుబాటులోకి హాల్‌టిక్కెట్లు

02

## పెళ్లింట విషాదం

### నవదంపతులతో పాటు తల్లిదండ్రులు మృతి

### ఆళ్లగడ్డ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగివున్న లారీని ఢీకొన్న కారు

### మొత్తం ఐదురుగు మృతి చెందినట్లు పోలీసుల వెల్లడి

### మృతులంతా హైదరాబాద్ అల్వాల్ వాసులుగా గుర్తింపు



**నంద్యాల/హైదరాబాద్, మార్చి6 (నినాదం న్యూస్):**

ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. కారులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఓ ఫ్యామిలీ తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరించింది. ఆళ్లగడ్డ మండలానికి చేరుకునే సరికి మరి డ్రైవర్‌ను నిద్ర మత్తు ఆవహించిందో లేదంటే అతి వేగం కారణంగానో తరువాయి 2లో..

## నేడు మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించనున్న ఎన్డీఎస్ఏ కమిటీ

### కమిటీ నివేదిక ఇచ్చాకే మరమ్మతులపై చర్యలు

02

### త్వరగా ప్రాజెక్ట్ అందుబాటులోకి రావాలని కోరుకుంటున్నాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులకు సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అయితే ఎన్డీఎస్ఏ కమిటీ రిపోర్ట్ వచ్చేవరకు ఎలాంటి రిపేర్లు చేయబోమన్నారు. వారు ఇచ్చే నివేదిక ఆధారంగానే మరమ్మత్తులు చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకే ఎన్డీఎస్ఏ కమిటీ పర్యటిస్తుందని తెలిపారు.

## గొర్రెలు, చేపల పంపిణీ పథకాలపై విచారణ

### విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కు బాధ్యతలు



- ప్రాథమిక నివేదిక ఆధారంగా ఏసీబీకి ఇవ్వాలని ఆదేశాలు
- ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ప్రోత్సాహకం చెల్లింపు
- వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నియామకాలకు వెయిటేజీ
- పశు సంవర్ధక శాఖ సమీక్షలో సీఎం రేవంత్

గొర్రెలు, చేపల పంపిణీ పథకాల్లో జరిగిన లావాదేవీలపై సమగ్రంగా విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకాలు ప్రారంభించినప్పటి నుంచీ ఇప్పటివరకు లబ్ధిదారుల ఎంపిక మొదలు గొర్రెల కొనుగోలు, పంపిణీ జరిగిన తీరుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని చెప్పారు. విజిలెన్స్ ఇచ్చే ప్రాథమిక నివేదికలో ఏమైనా అవినీతి, అవకతవకలను గుర్తిస్తే వెంటనే ఈ వివరాలను ఏసీబీకి అప్పగించాలని సీఎం అధికారులకు సూచించారు. బుధవారం సచివాలయంలో పశు సంవర్ధక శాఖ, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.

**హైదరాబాద్,మార్చి6(నినాదం న్యూస్):**

గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలు, ఇటీవల ఈ పథకంలో జరిగిన భారీ అవినీతిని కాగ్ తమ నివేదికలో వేలెత్తి చూపిన విషయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఇటీవల గొర్రెల పంపిణీకి సంబంధించిన నిధులను బినామీ పేర్లతో కొందరు ఉద్యోగులు సొంత ఖాతాలకు మళ్లించుకున్న కేసులో ఏసీబీ దర్యాప్తు గుర్తు చేస్తూ.. అదులో శాఖాపరంగా వివరాలేమీ సేకరించలేదా.. అని ఆరా తీశారు. 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో మొదటి విడతకు రూ. 3955 కోట్ల రుణం ఇచ్చిన చేసిన నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రెండో విడతకు ఎందుకు రుణం ఇవ్వటం నిలిపివేసిందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. అప్పటికే ఈ పథకంపై కాగ్ వివిధ అభ్యంతరాలు లేవనెత్తడం, అవకతవకలను గుర్తించిందని, తదితర కారణాలతో ఎన్సీడీసీ రుణం ఇవ్వలేదని అధికారులు సమాధానమిచ్చారు. ఇప్పటికే తమ వాటా కింద 25 శాతం డీడీలు చెల్లించిన అందజేసిన లబ్ధిదారులకు ఎందుకు గొర్రెలను పంపిణీ చేయలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. రెండో విడతలో 85488 మంది తరువాయి 2లో..

### రైతులకు అండగా రైతునేస్తం

**రైతులకు సూచనలు,సలహాలు ఇస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు.**

02

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటించే ఛాన్స్

### గెలుపు గుర్రాలు లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక

02

## వేడెక్కుతున్న నల్లగొండ రాజకీయం

- బిఆర్ఎస్‌లో కనిపించని దూకుడు
- రెండు ఎంపి సీట్లను గెలుస్తామంటున్న కాంగ్రెస్

**నల్లగొండ :**

ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సూర్యాపేటలో మాత్రమే బిఆర్ఎస్ నెగ్గింది. అక్కడా ఆనాటి మంత్రి జగదీశ్ రెడ్డి ఒక్కరే గెలిచారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాని బిఆర్ఎస్ నేతలు ఎవరూ పెద్దా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.అసెంబ్లీ ఫలితాల తర్వాత పార్లమెంటుకు సై అన్న నేతలు ఇప్పుడు సైలెంట్ అయ్యారు. ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధమే అన్న మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొడుకు పోటీకి ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారని సమాచారం.

04



## బిఆర్ఎస్‌లో మరో వికెట్ డౌన్

### బిఎస్పీతో బిఆర్ఎస్ మైత్రిపై ఆగ్రహం

### సిఎం రేవంత్‌తో మాజీ ఎమ్మెల్యే కోనప్ప భేటీ

తరువాయి 2లో..



## నదీగర్భ మెట్రోకు ప్రధాని మోడీ ప్రారంభం

- మమతతో కలసి జెండా ఊపిన పీఎం
- మెట్రోలో ప్రయాణిస్తూ ప్రజలకు అభివాదం

**కోల్‌కతా,మార్చి6(నినాదం న్యూస్):**

దేశంలో తొలి అండర్ రివర్ మెట్రో రైలును ప్రధాని మోదీ బుధవారం కోల్ కతాలో ప్రారంభించారు. కోల్‌కతా ఈస్ట్ వెస్ట్ మెట్రో కారిడార్ కింద హుగ్లీ నది దిగువన రైలు మార్గాన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.120 కోట్ల ఖర్చు చేశారు. కోల్ కతా ఈస్ట్ వెస్ట్ మధ్య 16.6 కిలోవి ◌ూటర్ల మేర మెట్రో మార్గాన్ని నిర్మించారు. 10.8 కిలోమీటర్లు భూగర్భంలో ఉంది. హావ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కిలో మీటర్ల మేర ఉన్న లైన్‌లో భాగంగా 520 మీటర్ల పొడవు గల అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. తరువాయి 2లో..

# గ్రూప్స్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ వచ్చి పదేళ్లు అవుతున్నా, ఒక్కసారి కూడా గ్రూప్`1 పోస్టులు భర్తీ కాలేదు. గత నోటిఫికేషన్ రద్దు చేసి, మొత్తం 563 పోస్టుల భర్తీకి కమిషన్ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ అర్హత ఉన్నవారు గ్రూప్`1 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గత నోటిఫికేషన్ సమయంలో దరఖాస్తు చేసుకున్నవారు తాజా నోటిఫికేషన్ కు ఎలాంటి ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరంలేదు. సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14న సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. గరిష్ఠవయోపరిమితి 44 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాలకు పెంచారు. 83 'గ్రూప్`2' పోస్టుల భర్తీకి గతంలోనే నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే పరీక్షా తేదీలను వాయిదా వేస్తూ వచ్చింది గత ప్రభుత్వం. చివరగా నవంబర్ నెలలో గ్రూప్ 2 ఎగ్జామ్ రీషెడ్యూల్ చేయగా.. ఎన్నికల షెడ్యూల్ కారణంగా ఈ ఏడాది జనవరిలో నిర్వహించడానికి రీషెడ్యూల్ చేసింది గత బోర్డ్. అంతలోనే ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పీఎస్సీ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిన నియమించింది. ఈ క్రమంలో ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్`2 పరీక్ష నిర్వహించనున్నట్లు తాజాగా ప్రకటించారు. మున్సిపల్ కమిషనర్, ఏసీటీవో, తహసిల్దార్, సబ్`రిజిస్ట్రార్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. తెలంగాణలో 'గ్రూప్`3' ఉద్యోగాల భర్తీకి టీఎస్ పీఎస్సీ 2022 డిసెంబరు 30న నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1363 ఖాళీలను భర్తీ చేయనున్నారు. పలు విభాగాల్లో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్, ఆడిటర్, సీనియర్ ఆడిటర్, అసిస్టెంట్ ఆడిటర్, అకౌంటెంట్ పోస్టులను టీఎస్ పీఎస్సీ భర్తీ చేయనుంది. గ్రూప్`3 పరీక్షలను నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహిస్తామని ప్రకటించారు. తెలంగాణ నిరుద్యోగులకు బిగ్ అలర్ట్. టీఎస్‌పీఎస్సీ కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల షెడ్యూల్‌ను ఖరారు చేసింది టీఎస్‌పీఎస్సీ. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త గ్రూప్ 1 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ తాజాగా ఎగ్జామ్ షెడ్యూల్‌ను ప్రకటించింది.

# 18 నుంచి టెన్త్ పరీక్షలు

హైదరాబాద్ :

మార్చి 18వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ క్రమంలో మార్చి 7న పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లను బోర్డు విడుదల చేయనుంది. ఇప్పటికే పాఠశాలలకు విద్యార్థుల ప్రింటెండ్ హాల్ టికెట్లను పదో తరగతి పరీక్షల బోర్డు పంపించింది. అయితే వెబ్ సైట్ నుంచి కూడా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకునేందుకు వీలు కల్పించింది. పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టెన్త్ పరీక్షల కోసం 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసారి 5,08 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు, మార్చి 18వ తేదీనే ఇంటర్ పరీక్షలు ముగియనున్నాయి.

పదో తరగతి పరీక్షల షెడ్యూల్

మార్చి 18: ఫస్ట్ లాంగ్వేజ్(తెలుగు, కాంపోజిట్ కోర్సు)
మార్చి 19: సెకండ్ లాంగ్వేజ్( హిందీ)
మార్చి 21: థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
మార్చి 23: మ్యాథమెటిక్స్
మార్చి 26: సైన్స్ పేపర్ `1(ఫిజిక్స్)
మార్చి 28: సైన్స్ పేపర్ `2(బయాలజీ)
మార్చి 30: సోషల్ స్టడీస్
ఏప్రిల్ 1: ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, అరబిక్ మొదటి పేపర్),
ఏప్రిల్ 2: ఒకేషనల్ కోర్సు(సంస్కృతం, అరబిక్ రెండో పేపర్)
పెళ్లింట విషాదం

# పెళ్లింట విషాదం

**మొదటిపేజీ తరువాయి**

ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఇక మృతులంతా హైదరాబాద్‌లోని ఆల్వాల్‌లోని వెస్ట్ వెంకటాపురానికి చెందిన రవికుమార్, లక్ష్మి, సాయి కిరణ్, ఉదయ్ కిరణ్, కావ్య శ్రీగా గుర్తించారు. వీరిలో బాలకిరణ్, కావ్యలకు ఫిబ్రవరి 29న తెనాలిలోపెళ్ళైంది. ఈ నెల 3న షామీర్‌పేటలో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. లక్ష్మి, రవికుమార్ వచ్చేసి.. బాలకిరణ్ తల్లిదండ్రులు. రిసెప్షన్ వేడుకలు ముగిసిన వెంటనే స్విఫ్ట్ కారులో తిరుమల దైవదర్శనానికి వెళ్లినట్టుగా తెలుస్తోంది. తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. వీరంతా తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి నిద్రమత్తు కారణమై ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిస్తున్నారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులతో పాటు మరో ముగ్గురు చెందారు. సికింద్రాబాద్లోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతానికి చెందిన మంత్రి రవీందర్ తన కుటుంబంతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. కారులో రవీందర్‌తోపాటు అతడి భార్య లక్ష్మీ, కుమారుడు బాల కిరణ్, కోడలు కావ్య, మరో కుమారుడు ఉదయ్ కిరణ్ ఉన్నారు. వీరిలోనే ఒకరు కార్ డ్రైవ్ చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. తెల్లవారుజాము కావడంతో నిద్రమత్తులోకి జారుకోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. గత నెల 29న బాలకిరణకు కావ్య తో గుంటూరు జిల్లా తెనాలిలో వివాహం జరిపించారు. ఈ నెల మూడో తేదీన శామీర్పేటలో ఘనంగా రిసెప్షన్ కూడా పూర్తి చేశారు. నాలుగో తేదీన నూతన దంపతులతో కలిసి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వెళ్లారు. తిరిగి ప్రయాణం అవుతున్న క్రమంలోనే ఈ ప్రమాదం సంభవించింది. కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రమాదంలో మృతి చెందడంతో వీరు వివరాలను తెలుసుకోవడానికి పోలీసులకు కొంత సమయం పట్టింది. వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు, ఐడి కార్డు వివరాలను బట్టి వీరిని పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. నిండు నూరేళ్లు కలిసి మెలగాల్సిన నూతన జంట.. పెళ్లి జరిగిన పది రోజులు కూడా కలిసి జీవించలేకపోయారంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయ పార్టీల దూకుడు

## మారుతున్న జాతీయ రాజకీయ సమీకరణాలు

**మొదటిపేజీ తరువాయి**

రెండో చోట వయనాడ్ పోటీచేసిన రాహుల్ గాంధీ గెలిచారు.. వాస్తవానికి అమేథీలో రాహుల్ ఓడిపోవడం సంచలనమే.. ఎందుకంటే.. కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంది.. దీంతో ఈ సారి రాహుల్ అమేథి నుంచి పోటీచేస్తారా..? లేక వాయనాడ్ నుంచే పోటీచేస్తారా..? అన్న సందిగ్ధంలో కమ్యూనిస్టులు మరో షాకింగ్ న్యూస్ చెప్పారు.. ఇండియా కూటమిలో కొనసాగుతున్న కమ్యూనిస్టులు (ఎల్డీఎఫ్) ఈసారి వయనాడ్ సీటును రాహుల్ గాంధీకి ఇచ్చేది లేదంటూ ప్రకటించారు..అయితే, రాహుల్ ఎక్కడినుంచి పోటీచేస్తారన్న దానిపై పార్టీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకు రాహుల్ గాంధీ మాత్రం పోటీచేస్తే స్థానంపై క్లారిటీ ఇవ్వలేదు.. నార్త్ నుంచి పోటీచేస్తారా..? లేదా సౌత్ నుంచి పోటీచేస్తారా..? లేదా.. గతంలో లాగా రెండు చోట్ల నుంచి పోటీచేస్తారా..? రాహుల్ గాంధీ నిర్ణయం ఎలా ఉంటుందనే విషయాలు తెలియాల్సి ఉంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) ప్రధాన కార్యదర్శి డి రాజా సతీమణి యాని రాజా వాయనాడ్ నుంచి పోటీకి దింపుతున్నట్లు ఎల్‌డిఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్, కేరళలో అధికార కూటమి) ప్రకటించింది. ఇదిలా ఉంటే, ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ (కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ) కేరళలో రెండు ప్రధాన రాజకీయ కూటములు.. ఈ క్రమంలో కమ్యూనిస్టుల మధ్య సయోధ్య కుదరకపోతే.. రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి తప్పుకోవాల్సి ఉంటుంది. దీంతో రాహుల్ గాంధీ.. కర్ణాటక లేదా తెలంగాణ నుంచి పోటీచేయవచ్చని జాతీయ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది.. అయితే, రాహుల్‌కు కర్ణాటక కంటే..తెలంగాణ నే బెస్ట్ ప్లేస్ అని నాయకత్వం అభిప్రాయపడుతుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, కర్ణాటక, తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిస్థాయి మెజార్టీతో ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. అక్కడ సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లను సీఎం, డిప్యూటీ సీఎంలుగా నియమించింది.. తెలంగాణలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కను సీఎం, డిప్యూటీ సీఎంలుగా నియమించింది. ముఖ్యంగా కర్ణాటకలో పార్టీలో విబేధాలు తారాస్థాయికి చేరడం, సఖ్యత లేకపోవడం వల్ల రాహుల్ గాంధీ అక్కడినుంచి పోటీచేయరని.. అందుకే ఆయన తెలంగాణ వైపు చూస్తున్నారని పేర్కొంటున్నారు. ముఖ్యంగా కర్ణాటక నుంచి రాహుల్ గాంధీ పోటీచేస్తే.. గెలుపు అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉందని అందుకే తెలంగాణ నుంచి పోటీచేయాలని నాయకత్వం కోరుతోంది. అదికాకుండా.. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ మేనియా కొనసాగుతుండటం కూడా ప్లస్ గా మారింది. అయితే, దేశంలోని పలు రాష్ట్రాల్లో చాలామంది నేతలు బీజేపీ వైపు చూస్తుంటే.. తెలంగాణలో మాత్రం పరిస్థితి భిన్నంగా మారింది.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కి చెందిన నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ లో చేరనున్నట్లు ప్రకటించారు.. దానికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం రాష్ట్రంలో అనుసరిస్తున్న విధానాలు.. ఆరు గ్యారెంటీల అమలు, ప్రాధాన్యం ఇవన్నీ కూడా పార్టీకి కలిసి వచ్చాయి. అంతేకాకుండా.. పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా సోనియా గాంధీ, లేదా రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీచేయాలని ఇప్పటికే తీర్మానం చేశాయి.. ఈ క్రమంలో సోనియాగాంధీ అనూహ్యంగా ప్రత్యక్ష ఎన్నికల నుంచి తప్పుకుని.. రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే, ప్రియాంక గాంధీ అయినా పోటీచేయాలని టీ కాంగ్రెస్ కోరింది. అయితే ఆమె సోనియాగాంధీ సీట్ రాయ్‌బరేలీ నుంచి పోటీచేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో రాహుల్ గాంధీ అయినా.. తెలంగాణ నుంచి పోటీచేయాలని రేవంత్ రెడ్డి కోరుతున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి గత నెలలో సోనియా గాంధీని కలిసి ఖమ్మం నుంచి పోటీ చేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా కోరారు. ఖమ్మం లోక్ సభ ప్రాంతం నుంచి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉండటంతో.. అక్కడ కాంగ్రెస్ కు తిరుగులేదని తెలిపారు. సోనియా గాంధీ, ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, ఈ ఆఫర్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి సున్నితంగా తిరస్కరించడం.. ప్రియాంక గాంధీ సుముఖంగా లేకపోవడంతో.. రాహుల్ గాంధీ పోటీచేయాలని కోరుతున్నారు. ఖమ్మం లేదా భువనగిరి నుండి బరిలోకి దింపాలని పార్టీ నాయకత్వం యోచిస్తోంది. తిరుగులేదని ఇప్పటికే నివేదికలు

# గొర్రెలు, చేపల పంపిణీ పథకాలపై విచారణ

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పటికే తమ వాటా కింద 25 శాతం డబ్బు చెల్లించారని, దాదాపు రూ. 430 కోట్లు జిల్లా కలెక్టర్ల ఖాతాల్లోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. మరో 2,20,792 మంది లబ్ధిదారులు ఇంకా డబ్బులు కట్టలేదని చెప్పారు. ఈ పథకం అమలు జరిగిన తీరుపై రకరకాల అనుమానాలున్నాయని, దీంతో పాటు చేపల పెంపకానికి సంబంధించి ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణకు ఆదేశాలు జారీ చేశారు. పాడి రైతులకు ప్రభుత్వం ఇచ్చే ఒక్కో లీటర్పై ఇచ్చే రూ.4 ప్రోత్సాహకం మూడేండ్లుగా ఇవ్వటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు. దాదాపు రూ.203 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు. స్పందించిన ముఖ్యమంత్రి ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాన్ని క్రమం తప్పకుండా విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు జరిగేలా చూడాలని చెప్పారు. ప్రతి మండలంలో వెటర్నరీ హాస్పిటల్ తప్పకుండా ఉండాలని, 91 కొత్త మండలాల్లోనూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మొబైల్ వెటర్నరీ క్లినిక్ సేవలను కొనసాగించాలని, అందుకు అవసరమైన టెండర్లను వెంటనే పిలవాలని చెప్పారు. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టీఎస్పీఎస్సీ చేపట్టిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల నియామకాల్లో ఈ విభాగంలో ఏళ్లకేళ్లుగా పని చేస్తున్న వారికి వెయిటేజీ ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలించాలని, వైద్యారోగ్య శాఖలో అమలైన వెయిటేజీ విధానాన్ని ఈ విభాగంలోనూ వర్తించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి స్పెషల్ సీఎస్ ఆధర్ సిన్హా, డెయిరీ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మి, ఫిషరీస్ డైరెక్టర్ గోపి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### రైతులకు అండగా రైతునేస్తం

రైతులకు సూచనలు,సలహాలు ఇస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే వినూత్న కార్యక్రమమే 'రైతు నేస్తం'. దశలవారీగా 3 సంవత్సరాల్లో 2,601 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ. రూ.97 కోట్లు కేటాయించారు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రూ. 4.07 కోట్లు విడుదల చేసింది ప్రభుత్వం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ప్లాట్ ఫారం ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చలు జరపనున్నారు. గ్రామాల నుంచే రైతులు ఆన్‌లైన్‌లో తమ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందుకోవటం, తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవటానికి అవకాశం ఉంటుంది. ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం కార్యక్రమం అమలవుతుంది. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రైతులకు భరోసానిచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది.

# అమేథీ నుంచే రాహుల్ పోటీ

**లక్నో ,మార్చి 6(నినాదం న్యూస్):** లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో.. రాజకీయ పార్టీలన్నీ తమ అభ్యర్థులను ఫైనల్ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే బీజేపీ 195 మందితో కూడిన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయగా.. ఇండియా కూటమి ఇంకా సీట్ల సర్దుబాటు విషయంపై చర్చలు జరుపుతోంది. అయితే.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈసారి ఏ స్థానం నుంచి పోటీ చేస్తారన్నది గత కొన్ని రోజుల నుంచి హాట్ టాపిక్‌గా మారింది. తన కంచుకోట అయిన అమేఠీ నుంచే పోటీ చేస్తారా? లేక గత ఎన్నికల్లో పరాభావం ఎదురైన తరుణంలో మరో స్థానం నుంచి బరిలోకి దిగుతారా? అనే సస్పెన్స్ నెలకొంది. అయితే రాహుల్ అమేథీ నుంచి పోటీ చేస్తారని రాష్ట్ర కాంగ్రెస్ స్పష్టం చేసింది. దీంతో ఈ సస్పెన్స్‌కు తెరపడిరది. రాహుల్ గాంధీ ఈ ఎన్నికల్లోనూ అమేఠీ నుంచే బరిలోకి దిగనున్నారని స్పష్టత వచ్చింది. ఈ విషయాన్ని ఆ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రదీప్ సింఘాల్ తెలిపారు. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని వెల్లడిరచారు. తన ఢల్లీ పర్యటనను ముగించుకొని వచ్చిన తర్వాత ప్రదీప్ ఈ విషయాన్ని వెల్లడిరచడం గమనార్హం. అయితే.. దీనిపై పార్టీ హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. ఒకవేళ ప్రదీప్ చెప్పినట్లు రాహుల్ ఈసారి అమేఠీ నుంచి బరిలోకి దిగితే.. మరోసారి బలమైన పోటీ జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే.. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ కూడా అమేఠీ నుంచే పోటీ చేస్తున్నారు. ఇటీవల బీజేపీ ప్రకటించిన తొలి జాబితాలో ఆమె స్థానం సంపాదించుకున్నారు. కాగా.. అమేఠీ స్థానం కాంగ్రెస్‌కు కంచుకోట. 1967లో ఆ స్థానం ఏర్పడినప్పటి నుంచి 2019 దాకా.. కాంగ్రెస్ అభ్యర్థులే అక్కడ విజయం సాధిస్తూ వచ్చారు. సంజయ్ గాంధీ రెండుసార్లు, రాజీవ్ గాంధీ మూడుసార్లు, సోనియా గాంధీ ఒకసారి ఈ స్థానం నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఇక రాహుల్ గాంధీ 2002 నుంచి 2019 వరకు అమేఠీ నుంచి పోటీ చేసి గెలిచారు. కానీ.. 2019 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. అయితే.. 2014 ఎన్నికల్లో మాత్రం స్మృతి ఇరానీ ఓటమిపాలయ్యారు. ఇప్పుడు 2024లో రాహుల్ ఇక్కడి నుంచి బరిలోకి దిగితే.. పోటీ రసవత్తరంగా ఉండబోతుంది.

# రాయబరేలిలో ప్రియాంక పోటీ

**లక్నో ,మార్చి 6(నినాదం న్యూస్):** ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ పోటీ చేయడం అనివార్యంగా కనిపిస్తోంది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సోనియా ఇటఅఈవల రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ సీటు కాంగ్రెస్ కంచుకోటగా ఉంది. 1950ల నుంచి కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉంది. నాటి నుంచి నేటి వరకు ఒక్క 1977, 1996, 1998 మినహా ప్రతిసారి కాంగ్రెస్ అభ్యర్థే విజయం సాధిస్తూ వస్తున్నారు. 1977లో జనతాపార్టీకి చెందిన రాజ్ నారాయణ్, 1996, 1998లో బీజేపీకి చెందిన అశోక్‌సింగ్ విజయం సాధించారు. ఇక 2004 నుంచి వరుసగా ఐదుసార్లు సోనియాగాంధీ అక్కడి నుంచి గెలిచారు. అయితే ఈసారి సోనియాగాంధీ రాజ్యసభకు వెళ్లారు. దాంతో రాయ్‌బరేలిలో ఎవరు పోటీ చేస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సోనియాగాంధీ కుమార్తె ప్రియాంకాగాంధీ ఈసారి రాయ్‌బరేలి నుంచి బరిలో దిగుతారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నియోజకవర్గం లోని ప్రియాంకాగాంధీ అభిమానులు ఆమెను నియోజకవర్గానికి ఆహ్వానిస్తూ పోస్టర్‌లు వేశారు. ప్రియాంకా గాంధీజీ రాయ్‌బరేలీ పిలుస్తోంది రండి అంటూ పోస్టర్‌లు అంటించారు. 'ప్రియాంకా గాంధీజీ రాయ్‌బరేలీ పిలుస్తోంది. దయచేసి రండి. కాంగ్రెస్‌ను ముందుకు నడిపించండి' అనే టెక్స్ట్‌తోపాటు సోనియా గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, స్వాతంత్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్‌ల ఫోటోలతో కూడిన పోస్టర్‌లు నియోజకవర్గంలో ప్రత్యక్షమయ్యాయి. రాయ్‌బరేలీకి గతంలో మాజీ ప్రధాని, దివంగత ఇందిరాగాంధీ కూడా ప్రాతినిధ్యం వహించారు. 2019 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోదీ ప్రభంజనంతో అమేథిలో రాహుల్‌గాంధీ ఓడిపోయినా, దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు తీవ్ర ప్రతికూలతలు ఎదురైనా.. రాయ్‌బరేలీలో మాత్రం కాంగ్రెస్ తట్టుకొని నిలబడిరది. సోనియాగాంధీ వరుసగా ఐదోసారి విజయం సాధించారు.

# నేడు ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,మార్చి6(నినాదం న్యూస్): కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏఐసీసీలో జరిగే స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి సీఎం హాజరు కానున్నారు. తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తును ఏఐసీసీ పూర్తి చేయనుంది. ఒకటి రెండు రోజుల్లో మెజారిటీ లోక్‌సభ స్థానాలను ఏఐసీసీ ప్రకటించనుంది. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ముగిసిన విషయం తెలిసిందే. మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ కూడా ఎంపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థుల ఎంపిక బాధ్యత రేవంత్‌కు అధిష్ఠానం అప్పజెప్పింది. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులను రేవంత్ హై కమాండ్‌కు వివరించనున్నారు. గెలుపు గుర్రాలకే సీట్లు ఇస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. తొలి జాబితాలో సీటు దక్కించుకునేందుకు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో ఏకాభిప్రాయం ఉన్న సీట్లను ఏఐసీసీ నేడు ప్రకటించనుంది. తెలంగాణలో 17కి 17 సీట్లు గెలుస్తామని ఢంకా బజాయిస్తున్న కాంగ్రెస్, గెలుపు గుర్రాలను రంగంలోకి దించే కసరత్తును చివరిదశను తీసుకొచ్చింది. చాలా సెగ్మెంట్లలో ఇప్పటికే అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ అయ్యారు. నేడు ఢల్లీలో కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీ అవుతోంది. తొలిజాబితాలో తెలంగాణ సీట్లను కాంగ్రెస్ ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణపై కాంగ్రెస్ ఫోకస్ చేస్తోంది. మహబూబ్‌నగర్ సీటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి పేరును ఇప్పటికే సిఎం రేవంత్ ప్రకటించారు. మిగతా సీట్లపై మాత్రం హైకమాండ్ ప్రకటన చేస్తుందని చెబుతున్నారు. ఒకవైపు తెలంగాణ నుంచి బరిలోకి దిగాల్సిందిగా రాహుల్‌గాంధీని కాంగ్రెస్ నేతలు కోరారు. కేరళలోని వాయనాడ్‌లో సిపిఐ ఈసారి కూడా తమ అభ్యర్థిని బరిలోకి దించడంతో, తెలంగాణ నుంచి ఆయన్ను బరిలోకి దించడానికి కాంగ్రెస్ నేతలు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో 17 సీట్ల టార్గెట్‌ను చేరుకోవాలంటే పార్టీకి మరింత జోష్ కావాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇందుకోసమే రాహుల్‌గాంధీని పోటీకి దించేలా లాబీయింగ్ చేస్తున్నారు. షెడ్యూల్ కంటే ముందే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు.

# బిఆర్ఎస్‌లో మరో వికెట్ డౌన్

హైదరాబాద్,మార్చి6(నినాదం న్యూస్): తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు బీఆర్ఎస్‌ను వీడగా.. ఇప్పుడు మరో కీలక నేత పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. గత ఎన్నికల్లో కోనప్పపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పోటీ చేశారు. తన ఓటమికి ప్రవీణ్ కుమార్ కూడా కారణమనే భావన కోనప్పలో ఉంది. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ తనతో కనీసం మాట మాత్రమైనా చెప్పకుండా పొత్తు నిర్ణయం తీసుకున్నారని అసంతృప్తితో ఉన్నారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కోనేరు కోనప్ప భేటీ అయ్యారు . మంగళవారం నాడు తన అనుచరులతో రహస్య సమావేశం నిర్వహించిన కోనేరు కోనప్ప.. ఇప్పుడు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. నేడోరేపో పార్టీకి రాజీనామా చేయాలని భావిస్తున్నారు. అనంతరం ఈ నెల 12వ తేదీన గానీ.. 15వ తేదీన గానీ కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారని సమాచారం. కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీని వీడటానికి ప్రధాన కారణం బీఎస్పీతో పొత్తు పెట్టుకోవడమే అని ఆయన అనుచరులు చెబుతున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలు ఇతర పార్టీల్లో చేరుతుండగా.. మరికొందరు ఎమ్మెల్యేలు సైతం బీజేపీ, కాంగ్రెస్‌తో మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. క్షేత్రస్థాయిలో నేతలు ఇప్పటికే జెండా మార్చేశారు. ఇప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు పక్క చూపులు చూస్తున్నారు. మరి పార్లమెంట్ ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

# నేడు మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించనున్న ఎన్డీఎస్ఏ కమిటీ

హైదరాబాద్ : మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులకు సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అయితే ఎన్డీఎస్ఏ కమిటీ రిపోర్ట్ వచ్చేవరకు ఎలాంటి రిపేర్లు చేయబోమన్నారు. వారు ఇచ్చే నివేదిక ఆధారంగానే మరమ్మత్తులు చేపడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకే ఎన్డీఎస్ఏ కమిటీ పర్యటిస్తుందని తెలిపారు. గురువార్ ఉదయం మెడిగడ్డ, అనంతరం అన్నారం, రాత్రి రామగుండం ,మార్చి8న సుంధిల్ల బ్యారేజ్‌లను కమిటీ సందర్శిస్తుందని అన్నారు. కమిటీకి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం వద్ద ఉన్న అన్ని డాక్యుమెంట్స్ కమిటీకి ఇవ్వాలని కోరారు. ఎవరైనా కమిటీ కి సహకారం ఇవ్వకపోతే, డాక్యుమెంట్స్ దాచితే కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బ్యారేజి డ్యామేజ్‌కి కమిటీ రీజన్స్ చెప్పాలన్నారు. సమస్యకు కారణం ఎవరు అనేది అడిగామని.. వర్షాలు రాకముందే ఎలాంటి స్టెప్స్ తీసుకోవాలో చెప్పాలన్నారు. టెస్టుల కోసం ప్రపంచంలో అత్యాధునిక టెక్నాలజీ వాడాలని కమిటీకి సుచించామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. రిపేర్ చేసిన తరవాత మేడిగడ్డ మళ్ళీ అందుబాటులోకి వస్తే రాష్ట్రాని మంచిదన్నారు. వర్షాకాలంకు ముందే అందుబాటులోకి ఇంకా మంచిదని చెప్పారు. నాగేందర్ ఆధ్వర్యంలో అయ్యర్ కమిటీ పర్యటిస్తుందన్నారు. ప్రాథమిక రిపోర్ట్ రాగానే తప్పులు ఉంటే నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకుంటామని చెప్పారు ఉత్తమ్. ఎల్ అండ్ టీ రాష్ట్రంలో అనేక వ్యాపారాలు చేస్తోంది. తాము చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నాం. నిర్మాణ సంస్థకు భాధ్యత ఉండాలి . జుడిష్యల్ ఎంక్వైరీపై త్వరలోనే ముందడుగు ఉంటుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# నదీగర్భ మెట్రోకు ప్రధాని మోడీ ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి**



నదిలో ఈ దూరాన్ని మెట్రో రైలు 45 సెకన్లలో పూర్తి చేస్తుంది. ఈ సొరంగాన్ని నదీ గర్భానికి 16 మీటర్ల లోతులో, భూమి లోపలికి 32 మీటర్ల లోతులో నిర్మించారు. ఈ సొరంగం అంతర్గత వ్యాసం 5.5 మీటర్లుగా.. బాహ్య వ్యాసం 6.1 మీటర్లుగా ఉంది. హౌడా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లడానికి 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది. అండర్ వాటర్ మెట్రో రైలు నడిచే మార్గంలో మొత్తం ఆరు స్టేషన్లు ఉండగా.. అందులో మూడు భూగర్భంలోనే ఉన్నాయి. అండర్ వాటర్ మెట్రో రైలు ప్రయాణం కోల్‌కతా వాసులకు కొత్త అనుభూతిని కలిగించనుంది. కోల్‌కతాలోని మరిన్ని మెట్రో మార్గాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. హౌరా మైదాన్`ఎస్ప్లానేడ్ మెట్రో మార్గం, కవి సుభాస్`హేమంత ముఖోపాధ్యాయ మెట్రో మార్గం, తరటాలా`మజెరహట్ మెట్రో మార్గం, రూబీ హాల్ క్లినిక్` రాంవాడి మెట్రో మార్గం వంటి తదితర మెట్రో లైన్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు. మెట్రోలో ప్రయాణిస్తూ మరో మెట్రోలోని ప్రయాణికులకు అభివాదం చేశారు ప్రధాని మోదీ. మోదీతో పాటు పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్, ప్రతిపక్ష నేత సువేందు అధికారి, పలువురు మెట్రో అధికారులు రైల్‌లో ఉన్నారు. మార్చి 7 నుంచి ఈ సర్వీస్‌లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నట్టు రైల్వే అధికారులు వెల్లడిరచారు. ఇప్పటికే కోల్‌కత్తాలో ఓ కీలక ప్రాజెక్ట్‌ని గతేడాదే ప్రారంభించారు ప్రధాని మోదీ. గతేడాది ఏప్రిల్‌లో అండర్ వాటర్ టన్నెల్‌లో ట్రైన్ సర్వీస్‌లను ప్రారంభించారు. ఇది కూడా భారత్‌లో తొలిసారి. ఇవి ప్రధాని మోదీ కోల్‌కత్తా ప్రజలకు ఇచ్చిన కానుకలు అంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి కలగా ఉండిపోయిన ఈ ప్రాజెక్ట్‌ని సాకారం చేసుకున్నామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ రూ.15,400 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేశారు. గత ఐదు రోజుల్లో రెండోసారి ప్రధాని మోదీ కోల్‌కతా వచ్చారు. రూ.15,400 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ఉత్తర 24 పరగణ జిల్లాలో గల బరాసత్ వద్ద బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. బరాసత్, సందేశ్ ఖాళి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఉంటుంది. టీఎంసీ నేత షేక్ షాజహాన్ ఇష్యూకి సంబంధించి బెంగాల్‌లో రగడ నెలకొంది. ఈ క్రమంలో ప్రధాని మోదీ బరాసత్‌లో ప్రసంగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## సంపాదకీయం

# కుటుంబ పెద్ద బాధ్యత ఇలాగే ఉంటుందా ?

భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలను ప్రయోగిస్తారో ఊహించలేం. ఆయన ఎక్కడి రోటిపాట అక్కడ పాడుతున్నారు. ఇప్పుడు కొత్త నినాదం ఎత్తుకున్నారు. ప్రజలంతా నా కుటుంబం అంటున్నారు. మంచిదే..మరి ప్రజల బాధలు వినాల్సిన పాలకుడిగా మోడీ ఆ పనిచేయడం లేదు. కేవలం తాను చేసిన గొప్పలను గోరంతలు కొండంతలుగా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో రెండ్రోజుల పర్యటనలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారు. కాళేశ్వరంపై కేంద్రం చర్యలు తీసుకోదు. తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించి బిఆర్ఎస్‌కు ప్రాణం పోసే ప్రయత్నం చేశారు. గతంలో కాళేశ్వరం బిఆర్ఎస్‌కు ఎటిఎం అన్న మోడీ ఏనాడూ అవినీతిపై చర్యలు తీసుకోలేదు. కేవలం 370 ఆర్టికల్, అయోధ్యను చూపి సమస్యలు పరిష్కరించానని, ఇది మోడీ గ్యారెంటీ అంటూ ఊదరగొట్టారు. ఈ రెండు కూడా ప్రజలకు కూడు పెట్టేవి కావు. మోడీ చేస్తున్న రాజకీయ విన్యాసాలు ఎక్కువ కాలం పనిచేయవని గుర్తించాలి. ప్రజలు ప్రధానంగా ధరలతో సతమతం అవుతు న్నారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయి. జిఎస్టీతో సామాన్యుల నడ్డి విరుగు తోంది. ప్రధానిగా ప్రజల్లో ఈ సమస్యలను ఏనాడు చర్చించడం లేదు. కుటుంబం అంటున్న మోడీ ఇవన్నీ చర్చించాలి. నిత్యం భజన చేస్తున్న వందిమాగధులు ఈ సమస్యలను అధినేత దృష్టికి తీసుకుని వెళ్లడం లేదు. అప్రజాస్వామిక చర్యలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పట్టించుకోవడం లేదు. చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నిక తీరును సుప్రీం తప్పుపట్టింది. దీనికి సమాధానం లేదు. లోక్‌సభ ఎన్నికల సమయంలో బిహార్, జార్ఖండ్‌లో ఈడీ స్వైరవిహారం చేస్తున్నాయి. జెఎంఎం కనుక ఎన్డీఏలో ఉండి ఉంటే ఇప్పుడు ఈడీ దాడులనుంచి సోరేన్‌కు బాధలు ఉండేవి కావు. అందుకే ఇవన్నీ పక్కన పెట్టి తను ఓ అవతార పురుషుడినని చెప్పుకోవడం.. చెప్పించుకోవడం ద్వారా మరోమారు ఎన్నిక కావాలని మోడీ చూస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే విపక్షాల్లో అనైక్యత లేదు. వారిలో నిబద్దత లేదు. స్వార్థ రాజకీయాల్లో అవి కొట్టు మిట్టాడుతున్నాయి. ప్రజల సమస్యలను బలంగా వినిపించే గళం లేకుండా పోయింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు విపక్షాలు సర్వశక్తులు ఒడ్డుతున్నా లాభం లేదని తెలుస్తోంది. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే తమ మనుగడ ఏమవుతుందో అని కొన్ని రాజకీయ పార్టీలు భయపడడం, మరి కొన్ని రాజకీయ పార్టీలు ఈ భయంతోనే మోదీ అండదండలకు ప్రయత్నించడం జరుగుతోంది. ఎపిలో జగన్, టిడిపి కూటమి ఇదే కోరుకుంటోంది. మోడీ ప్రాపకం ఉంటే చాలని మోకరిల్లే పరిస్థితికి వచ్చాయి. నిజంగానే మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే అసలు ప్రతిపక్ష మే ఉండకపోవచ్చు. కాని ఈ భయం ప్రజల్లో ఏర్పడడం లేదు. కాంగ్రెస్ తదితర పక్షాల తీరు కారణంగానే మోడీ బలోపేతం అవుతున్నారు. దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సాధించలేకపోతోందని వివేచన చేయడం లేదు. జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చుకోవడం మాత్రమే కాదు, ఈ ప్రత్యామ్నాయాన్ని నీరుకార్చేందుకు చేసే ప్రయత్నాలను వమ్ము చేసే నాయకత్వం కూడా దేశానికి అవసరం. ఈ లోటు స్పష్టంగా కనపడుతోంది. కేవలం రాహుల్ ను ముందు పెట్టడం ద్వారా ప్రజల ఆకాంక్ష లను ప్రతిఫలించలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగడంలో కాంగ్రెస్ తదితర పక్షాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. వారికి ఏది సమస్యనేది తెలియడం లేదు. ఈ క్రమంలోనే రెండ్రోజుల తెలంగాణ పర్యటనలో మోడీ కేవలం తన వాక్చాతుర్యంతో స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన సమాచారంతో మాట్లాడారని గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కొత్త ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ చేసిన ఆరోపణలో రాజకీయం తప్ప నిజాలు లేవనే చెప్పాలి. రాష్ట్రంలో డబ్బు దోచుకొనే పనిలో ఆ పార్టీ బిజీ అయ్యిందని విమర్శించడం ద్వారా తనస్థాయిని ప్రధాని మోడీ తక్కువ చేసుకున్నారు. ఎందుకంటే రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్‌ను ఏమీ చేయలేని అసమర్థ ప్రధానిగా మోడీ పేరు సంపాదించుకున్నారు. ఇది తెలంగాణ పల్లెల్లో ఎక్కడికి వెళ్లినా ప్రజలే చెబుతారు. బిఆర్ఎస్‌తో మోడీ కుమ్మక్కయ్యారని చెబుతారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలపై మోదీ పాలనలో సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్‌స్ట్రైక్స్ ఉంటాయని హెచ్చరించడం ద్వారా బెదిరింపు రాజకీయాలకు పాల్పడ్డారనే చెప్పాలి. తెలంగాణతో పాటు దేశంలోని ప్రజలంతా మూడోసారి బీజేపీకి పట్టం కట్టాలని, 400 ఎంపీ సీట్లు గెలిపించాలని కోరారు. అలా చేయాలంటే ప్రజలు ఏం కోరుకుంటున్నారో మోడీ గుర్తించాలి. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలపై మోదీ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అవినీతిని బట్టబయలు చేస్తుండటం తో ఆ పార్టీ తనపై విమర్శలు చేస్తున్నదని వెల్లడిరచారు. అవినీతి విషయంలో ఎన్ని చర్యలు తసీఉకున్నా ఎవరికీ అభ్యంతరం లేదు. అంత ఖచ్చితంగా ఉండివుంటే కెసిఆర్, జగన్‌ల అవినీతిపై ఎందుకు ఉపేక్షిస్తు న్నారో బహిరంగ ప్రకటన చేయాలి. తనకు కుటుంబం లేదంటూనే ఇండియా కూటమి తనపై అనైతిక యుద్ధానికి దిగుతున్నదని చెప్పారు. దేశంలోని ప్రతి వ్యక్తి మోదీ కుటుంబ సభ్యుడేనని, తనను ప్రజలంతా తమ కుటుంబసభ్యునిగా భావిస్తున్నారని అన్నారు. ప్రజలపై అంతగా ప్రేమ ఉంటే వారి సమస్యలు వినాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి నివేదికలు తెప్పించుకోవాలి. పరిష్కారం చూపాలి. వారసత్వ రాజకీయ పార్టీలకు మోదీ భయం పట్టుకున్నదని పదేపదే చెప్పి ప్రజలను నమ్మించలేరు. దేశాన్ని మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా తీర్చిదిద్దుతానని, ఇది తన గ్యారెంటీ అని వెల్లడిరచారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా అవుతుందని అన్నారు. నిజంగా ఇంతగా అభివృద్ధి చెందితే ప్రజలు ఎందుకు అథఃపాతాళంలోకి తొక్కబడుతున్నారో మోడీ చెప్పాలి. ఎందుకు బతికి బట్టలేక పోతున్నారో చెప్పాలి. ఎందుకు తిండికి కూడా కష్టపడుతున్నారో చెప్పాలి. పెరుగుతున్న ధరలను ఎలా కంట్రోల్ చేస్తారో చెప్పాలి. పెరుగుతున్న ఔషధ ధరలను ఎవరు నియంత్రిస్తారో చెప్పాలి. ఇవన్నీ చెప్పి, ప్రధానిగా చర్యలు తీసుకుని ఉంటే మోడీ తప్పకుండా ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యుడు అవుతారు.

# లంచం తీసుకొని ఓటేయడం నేరమే..!



లంచం తీసుకొని చట్టసభలలో ఓటు వేయడం నేరం అవుతుందని ఇటువంటి సందర్భంలో ఒక పార్లమెంటు సభ్యుడు లేదా రాష్ట్ర శాసనసభ సభ్యుడు ప్రాసిక్యూషన్ నుండి మినహాయింపు పొందలేరని సీతాసోరెన్ వర్సెస్ కేంద్రప్రభుత్వం కేసులో గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు ఎఎస్ బోపన్న, ఎంఎం సుందరేష్, పిఎస్ నరసింహ, జెబి పార్డివాలా, సంజయ్ కుమార్, మనోజ్ మిశ్రాలతో కూడిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. వీరికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 105(2) మరియు 194(2) వర్తించవని తెలిపింది. పీవీ నరసింహారావు కేసులో 1998 నాటి సుప్రీంకోర్టు తీర్పును ధర్మాసనం కొట్టేసింది. చట్టసభల్లో సభ్యులు డబ్బులు తీసుకున్నా, విచారణకు మినహాయింపు ఉంటుందని అప్పట్లో సుప్రీంకోర్టు తన తీర్పులో తెలిపింది. నేడు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యంలో చట్టం ముందు అందరూ సమానమే అనడానికి ఒక ఉదాహరణగా నిలిచిపోనుంది. గౌరవ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయంతో నిర్ణయాన్ని వెలువరించడం గమనార్హం. ఎంపీలు, ఎమ్మెల్యేల అవినీతి, లంచగొండితనం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. ఓటు వేయడానికి లేదా సభలో ఒక నిర్దిష్ట పద్ధతిలో మాట్లాడేందుకు లంచం తీసుకునే పార్లమెంటు సభ్యులు మరియు రాష్ట్ర శాసనసభ్యులు ప్రాసిక్యూషన్ నుండి తప్పించుకోలేరని సుప్రీం కోర్టు సోమవారం తన 1998 తీర్పును (జె యం యం లంచం కేసు) తోసిపుచ్చింది. లంచం పార్లమెంటరీ ప్రత్యేకాధికారం ద్వారా రక్షించబడదని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పులో పేర్కొంది. ఒక ప్రజాప్రతినిధి చట్టసభలో ఓటేసేందుకు లంచం స్వీకరించిన, స్వీకరించేందుకు అంగీకరించిన క్షణంలోనే నేరానికి పాల్పడ్డట్టు లెక్క. సభలో ఒక నిర్దిష్ట పద్ధతిలో ప్రసంగం చేయడానికి లేదా ఓటు వేయడానికి లంచం తీసుకున్నారనే ఆరోపణలపై శాసనసభ్యుడికి మినహాయింపునిచ్చే పివి నరసింహ కేసు తీర్పుతో మేము విభేదిస్తున్నాము అని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అన్నారు. ఓటు కోసం లేదా శాసనసభలో ప్రసంగం కోసం లంచం తీసుకున్న పార్లమెంటు మరియు శాసనసభ సభ్యులకు రాజ్యాంగ మినహాయింపును తొలగిస్తూ 1998 నాటి కీలక తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది.

**అప్పట్లో ఏమి జరిగింది :**

1993 లో అప్పటి ప్రధాన మంత్రి పి వి నరసింహారావు ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం 265–251 తేడాతో వీగిపోయిన సందర్భంలో అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి కొంతమంది జె యం యం మరియు జనతాదళ్ (అజిత్ సింగ్ )కి చెందిన యంపీల బృందం లక్షల రూపాయలు లంచం తీసుకున్నారని నేరపూరిత కుట్ర ఆరోపిస్తూ సిబిఐ ముందు ఫిర్యాదు దాఖలైంది. అజిత్ సింగ్ ఓటింగుకు దూరంగా ఉన్నారు. ఆరోపించిన లంచం ఇచ్చినవారు మరియు లంచం తీసుకునే వారిపై ఢిల్లీలోని ప్రత్యేక న్యాయమూర్తి విచారణతో ప్రాసిక్యూషన్ ప్రారంభించగా తమ అభియోగాలను కొట్టివేయాలని నిందితులు ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. కాని నిందితులకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు ప్రజాప్రతినిధులుకు లంచం కేసుల విచారణ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. వీరు ఆర్టికల్ 105 (2) ప్రకారం ప్రాసిక్యూషన్ నుండి మినహాయింపు పొందారు. 2012 రాజ్యసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థికి ఓటు వేయడానికి సీతాసోరెన్ లంచం తీసుకున్నారని ఆరోపించబడింది. అయితే చివరికి ఆమె సొంత పార్టీ అభ్యర్థికి ఓటు వేసింది. దీని తర్వాత సిబిఐ ఆమెపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 194(2) ప్రకారం రక్షణ కల్పించాలని 1998 నాటి తీర్పును ఉటంకిస్తూ చార్జిషీట్ మరియు క్రిమినల్ ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని సోరెన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆరోపించిన లంచం ఇచ్చిన వ్యక్తికి అనుకూలంగా సోరెన్ ఓటు వేయలేదని, అందువల్ల ఆర్టికల్ 194(2) ప్రకారం రక్షణ పొందే అర్హత లేదని పేర్కొంటూ క్రిమినల్ ప్రొసీడింగ్‌లను రద్దు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. సుప్రీం కోర్టును ఆశ్రయించగా నేటి తీర్పు వెల్లడైంది.

**రాజ్యాంగ అధికరణాలు ఏమి చెపుతున్నాయి:**

ఆర్టికల్ 105(2) ప్రకారం పార్లమెంటు సభ్యుడు పార్లమెంటులో గాని పార్లమెంటరీ కమిటీలలో గాని ఏమీ మాట్లాడినా, యే విధంగా ఓటు చేసిన ఆ సభ్యునిపై న్యాయస్థానంలో ఏ విధమైన చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు వీలు లేదు. అదేవిధంగా పార్లమెంటరీ అథారిటీ యొక్క అనుమతితో సభా కార్యక్రమాలను రిపోర్టులను ఓటింగ్ వివరాలను ఇతర పత్రాలను ఎవరు ప్రచురించినా ఆ వ్యక్తిపై న్యాయస్థానంలో ఏ విధముగా నైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వీలు లేదు. ఆర్టికల్ 194(2) శాసన సభ్యుడు శాసనసభలో గానీ శాసనసభా కమిటీలలో గాని ఏమి మాట్లాడినా ఈ విధముగా ఓటు చేసిన ఆ సభ్యునిపై న్యాయస్థానములో ఏ విధమైన చట్టపరమైన చర్యలును తీసుకొనుటకు వీలులేదు.

**జనక మోహన రావు దుంగ**
అధ్యాపకుడు
శ్రీకాకుళం
8247045230



# వేడెక్కుతున్న నల్లగొండ రాజకీయం

## బిఆర్ఎస్‌లో కనిపించని దూకుడు
## రెండు ఎంపి సీట్లను గెలుస్తామంటున్న కాంగ్రెస్

**నల్లగొండ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సూర్యాపేటలో మాత్రమే బిఆర్ఎస్ నెగ్గింది. అక్కడా ఆనాటి మంత్రి జగదీశ్ రెడ్డి ఒక్కరే గెలిచారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడాని బిఆర్ఎస్ నేతలు ఎవరూ పెద్దా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.అసెంబ్లీ ఫలితాల తర్వాత పార్లమెంటుకు సై అన్న నేతలు ఇప్పుడు సైలెంట్ అయ్యారు. ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధమే అన్న మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొడుకు పోటీకి ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారని సమాచారం. ఇదే సందర్భంలో గుత్తా దూకుడును అడ్డుకునే ప్రయత్నాలు సొంత పార్టీలోనే మొదలయ్యాయి. మరో వర్గం చెక్ పెట్టే ప్రయత్నం చేసిందన్న టాక్ వినిపిస్తోంది. ఎంపీ టికెట్ రాజకీయాలతో ఆ నేతల మధ్య గ్యాప్ మరింత పెరిగిందని అంటున్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటానన్న ఆ నేత.. పోటీపై పునరాలోచనలో పడ్డారు. ఇపుడు పార్టీ అధిష్టానంపై ఆ నేత అసంతృప్తితో ఉన్నారా.. లేక పోటీ చేస్తే గెలవమనే భయంతో ఉన్నారా అన్నది చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికలో ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాలకు పదును పెడుతోంది. గులాబీ దళపతి పార్లమెంటు నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాలకు గాను కేవలం సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. దీంతో ఈసారి నల్గొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయడం బీఆర్ఎస్ కు సవాల్ గా మారింది. కృష్ణా జలాలపై కాంగ్రెస్‌ను ఏకిపారేసేందుకు నల్లగొండలో కెసిఆర్ సభ పెట్టినా పెద్దగా ఫలితం ఇవ్వలేదు. అయితే తన కొడుకును రాజకీయ రంగ ప్రవేశం చేయించాలని భావించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ, మునుగోడుల నుండి తనయుడి పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా అమిత్ వ్యవహరించాడు. పార్లమెంట్ ఎన్నికల్లో తనయుడు పొలిటికల్ ఎంట్రీకి గుత్తా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటు గుత్తా సుఖేందర్‌రెడ్డి.. అటు అమిత్ కూడా.. నల్లగొండ ఎంపీగా పోటీ చేయడానికి తాను సిద్ధమంటూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బహిరంగంగానే ప్రకటించారు. ఇదే అదనుగా సుఖేందర్ రెడ్డితో ఉన్న పాత వైరానికి కొందరు నేతలు కొత్త పదును పెట్టారని అంటున్నారు. ఇందులో భాగంగానే నల్లగొండ నుండి పోటీకి కొందరు మాజీల పేర్లను తెరపైకి తీసుకు వచ్చిందట. ఇదంతా అమిత్‌కు టికెట్ రాకుండా చెక్ పెట్టేందుకేనని పార్టీలో టాక్. నల్లగొండ, భువనగిరిలో ఎక్కడ టికెట్ ఇచ్చినా పోటీకి సిద్ధమేనని గుత్తా చెప్పారు. తమకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యేలంతా జట్టు కట్టినందున ఇలాంటి పరిస్థితుల్లో పోటీ చేయడం కంటే.. కామ్‌గా ఉండటమే గౌరవప్రదమని గుత్తా భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో తాజాగా పార్లమెంటుకు పోటీపై గుత్తా పునరాలోచనలో పడ్డారట. కుమారుడి పొలిటికల్ ఎంట్రీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న సుఖేందర్ రెడ్డి ఆశలపై.. సొంత పార్టీ నేతలే నీళ్లు చల్లడాన్ని గుత్తా జీర్ణించుకోలేక పోతున్నారని అంటున్నారు. ప్రస్తుతం పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తాను పోటీకి సిద్ధమైతే సహకరించాల్సింది పోయి.. వ్యతిరేకించడం ఏంటని గుత్తా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సమాచారం. తమను ఉద్దేశ్యపూర్వకంగా వ్యతిరేకిస్తున్న వారితో మాట్లాడి సమన్వయం చేయాల్సిన పార్టీ పెద్దలు కూడా మిన్నకుండడం పట్ల గుత్తా ఫ్యామిలీ అసంతృప్తితో ఉందని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. పార్లమెంటు ఎన్నికలకు కూడా దూకుడు పెంచుతోంది. అయితే బీఆర్ఎస్ లో మాత్రం టికెట్ల గోలతో నేతల మధ్య కోల్డ్ వార్ పిక్ స్టేజికి వెళ్తోందట. దీంతో పార్టీ క్యాడర్ ఆందోళన చెందుతుంది. కాంగ్రెస్ మాత్రం రంగం సిద్ధం చేసుకుంది. భువనగిరి, నల్లగొండల్లో పాగా వేస్తామని అంటున్నారు.

## రంగులు మార్చే రాజీ రీనీతి

రాజనీతి రాజీరీతి
ఆయే
అవకాశ వాదమే
రాజకీయాలకు
అర్హతయ్యె
సిద్ధాంతాలు లేని
రాద్ధాంతాలే
రాజ్యమేలుతున్న
రంకు రాజకీయాల్లో
రాటుతేలడమే నాయకుల
లక్షణమయ్యె
రంగులు మార్చే రాజకీయం
నీతి నిజాయితీ
నిభద్ధత విశ్వసనీయత
నీటి మూటలాయే
తక్కట్లో కప్పల్లాగ
రాజకీయ విఫణిలో
కందువాలు మార్చే
హంగు పొంగు ఆర్భాటాలతో
రాజకీయ కాలుష్యం పెరిగిపోయె
మనం ఏపార్టీలోవుంటే
అదే మంచి పార్టీ
పార్టీ మారగానే
చెడు అయ్యేది అదే పార్టీ
నిన్నటి పార్టీ నిరంకుశత్వం
నేడు చేరిన పార్టీ
లౌకికత్వం
నీతి రీతికే రాజీరీతినినేర్పే
పార్టీల నాయకులు
పొద్దున ఒక మాట
సాయం కాలానికి సంపద మూట
ఊసర వెల్లిని మించి
రంగులు మార్చే రాజకీయం
రాజనీతి అంతరించి
దూషణలే భూషణాలయ్యే
తెర వెనుక రాజకీయ
వ్యూహాలు అధికార
దాహమే అందరినీతి
దనస్వాములదే నేటి
ప్రజాస్వామ్యం
రూపాంతరం చెందే
రాజకీయ వైరస్
ప్రజాస్వామ్యానికి
తగిలిన చీడ పీడ
రాజకీయ రహస్యాల
మర్మమం తెలుసుకో
ఉత్తమ అభ్యర్థులను
గుర్తించి ఎన్నుకో
ప్రజాస్వామ్యాన్ని ఏలుకో
ప్రగతి శీల పాలనకు పూనుకో

**నేదునూరి కనకయ్య**
రాష్ట్ర అధ్యక్షులు
తెలంగాణ ఎకానమిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
9440245771

(లోకసభ ఎన్నకల్లో పోటీ చేయడానికి పార్టీలు మారుతున్న జంప్ జిలానీల గురించి స్పందిస్తూ రాసిన కవిత)

# గాజాలో పౌరుల ఆకలి ఆక్రందనలు

గాజ లో పౌరుల ఆకలి ఆక్రందనలు, పసి పిల్లల ఆకలి ఏడుపుల మధ్య అగ్రదేశం అమెరికా మానవత్వం చూపింది. సి –130 సైనిక రవాణా విమానం ద్వారా ఆహార పొట్లాలు జారవిడిచింది. ఈ పొట్లాల కోసం జనం ఎగబడటం చుస్తే గుండె తరుక్కుపోతుంది. అందరికీ ఆహారం అందివ్వటమే లక్షంగా అమెరికా నిర్ణయించింది. అందుకే మారు మూల ప్రాంతాలకు సైతం చాలా సులువుగా పోయే సి –130 విమానాలు ఉపయోగిస్తోంది.ఎవరూ ఆకలితో చనిపోకూడదు అనే విధంగా అమెరికా భారీ స్థాయిలో ఆహార పొట్లాలు జారవిడుస్తోంది. ఇది కొంచెం ఉపశమనం కలిగించే చర్య అని భావించవచ్చు. మొత్తానికి ఇజ్రాయెల్ కాల్పులు జరుపకుంటే మేలు. ఇక కొద్ది రోజులలో రంజాన్ మాసం ఉపవాస దీక్షలు మొదలవుతున్నాయి. దరిమిల అప్పుడు ఎటువంటి నష్టం కలిగించకుండా ఇజ్రాయెల్ మత సామరస్యం తో మెలిగితే విశ్వం సంతోషిస్తుంది. గాజ పౌరులు కూడ 'నమాజ్ 'చేసుకోవడానికి ఎటువంటి భయం ఉండకపోవచ్చు. కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ సిద్ధంగా ఉంది. అయితే హమాస్ చెరలో ఉన్న తమ పౌరులను విడిచి పెట్టాలని షరతు పెట్టింది. హమాస్ అనుకున్నట్లుగా వారు నష్టపరిచే వారు కాదు. వారి చెరలో ఉండేది వృద్ధులు, మహిళలు, పిల్లలే వారిని విడిచి పెట్టాలి అని అల్టిమేటం జారి చేసింది. ఇప్పుడు హమాస్ కూడ రంజాన్ సందర్భంగా మానవతా దృక్పథం తో వ్యవహరించి సమస్యను పరిష్కరించుకోవాలి. కాల్పులకు సిద్ధంగా ఉన్నాం అన్నప్పుడు హమాస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అమెరికా కూడ ఈ విషయం లో సానుకూలం ప్రదర్శించింది. గాజ లో వినవస్తున్న ఆకలి కేకలకు తట్టుకోలేక ఎంతటి సాయం అయినా పౌరులకు చేస్తాం అని అమెరికా ముందుకు రావడం గమనార్హం. ఆకలి తో అలమటిస్తున్న వారికి ప్రతి దేశం నడుం బిగించి సహాయ సహకారాలు అందించాలి అని అగ్రదేశం పిలుపు ఇచ్చింది. ఇది సరే ముందు కాల్పులు విరమణ జరిగితే అది ఇరువైపులా ఆమోదయోగ్యంగా ఉంటే పౌరులకు ఎటువంటి నష్టం జరగకుంటే సత్ఫలితాలు వచ్చినట్లే. హమాస్ ఎటువంటి బేషజాలకు పోకుండా వారి చెరలో ఉన్న బందీలను విడిచి పెడితే ఇజ్రాయెల్ కాల్పులు జరుపదు. ఇప్పుడు నిర్ణయం హమాస్ తీసుకోవాలి. బందీలను విముక్తి చేసి తన ధర్మాన్ని పాటించాలి. లేకపోతే కాల్పుల మోత, పౌరుల ఆకలి కేకలు, దేశాల సహాయాలు, అగ్రదేశం యొక్క మానవతా దృక్పథం కొనసాగుతూనే ఉంటుంది. కనుక ఇప్పుడు నిర్ణయం హమాస్ పై ఉంది.

**కనుమ ఎల్లారెడ్డి,**
ఆస్టిన్, టెక్సస్ స్టేట్,
అమెరికా,93915 23027.

# యాదాద్రి వైభవం అద్భుతం !

హిరణ్యకశిపుణ్ని నృసింహుడు వధించాక ప్రహ్లాదుడికి సౌజన్య మూర్తిగా, భక్తాభయ వరదుడిగా తన దర్శనాన్ని అనుగ్రహించిన దివ్య సన్నిధే` యాదగిరి క్షేత్రమని పురాణాలు విశ్లేషించాయి. చరాత్ర ఆగమోక్త విధానంలో ఈ క్షేత్రంలో నిత్యోత్సవాలతో మొదలుకొని బ్రహ్మోత్సవాల వరకు నేత్రపర్వంగా కొనసాగుతాయి. ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ విదియ నుంచి ద్వాదశి వరకు పదకొండు రోజులపాటు యాదాద్రిలో బ్రహ్మోత్సవ సంరంభం పరిఢవిల్లుతుంది.యాదర్షి తపస్సు చేసిన ఆ గిరి యాదగిరి. సింహాకార గుహాలయంలో గరుడ శిలపై స్వయంభువుగా, నృసింహుడు భక్తానుగ్రహ కారక మూర్తిగా విలసిల్లుతున్నాడు. విశేషమైన జలనిధి కలిగిన ప్రదేశంపై భారీ ఏకశిలా గిరి ఉన్న క్షేత్రమే యాదగిరి. జలం జీవశక్తికి సంకేతం. సంపదకు చిహ్నం. సకల జీవులకు చైతన్యదాయక శక్తిగా నారసింహుడు ఆకృతి దాల్చాడు... జగద్గురువు ఆదిశంకరులు నృసింహుడిని జీవులకు ప్రాణదీప్తిగా దర్శించారు. కాకతీయలు ఈ క్షేత్రాన్ని చాలా అభివృద్ధి చేశారు. శ్రీకృష్ణదేవరాయలు పదిహేనో శతాబ్దంలో ఈ ఆలయాన్ని దర్శించి, భూరి విరాళాలు సమర్పించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. కీసరగుట్టను రాజధానిగా చేసుకుని పరిపాలించిన తూర్పు చాళుక్య రాజు త్రిభువన మల్లుడికి యాదగిరి స్వామి ఆరాధ్య దైవం. యాదగిరి క్షేత్రం ప్రస్తుతం నవ్యకళా సౌందర్యాన్ని సంతరించుకుంది. తెలంగాణ ప్రభుత్వం యాదగిరి ఆలయాన్ని సంపూర్ణంగా పునర్నిర్మించింది. ఆళ్వారుల ముఖ మంటపాలు, నలుదిక్కులా మాడవీధులు, సప్త గోపురాలు, అంతర బాహ్య ప్రాకారాలతో కాకతీయ, చాళుక్య, హోయసాల, పల్లవుల కాలంనాటి శిల్పకళా నైపుణ్యాల్ని మేళవించారు.రుద్రగిరి, దేవగిరి, వేదగిరి, ప్రసన్నగిరిగా వినుతికెక్కిన యాదగిరి భక్తుల అభీష్టాల్ని నెరవేర్చే భవ్యమైన దివ్యగిరి!



# యువకులు ఉద్యోగాన్వేషణ కాకుండా స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద




**కుత్బుల్లాపూర్, మార్చి 6 (నినాదం న్యూస్)** యువకులు ఉద్యోగాన్వేషణ చేయకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేసి ఉపాధి పొందడంతో పాటు మరికొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులు తెలిపారు. జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలో నల్ల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య మిల్క్ పార్లర్ ను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ యువకులు తాము పొందిన విజ్ఞానంతో స్వయం సమృద్ధి సాధించుటకు కావలసిన నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శనిగల ధనరాజ్ యాదవ్, నల్ల లింగం గౌడ్, లక్ష్మణ్ గౌడ్, వేణుగోపాల్, నల్ల ప్రసాద్ గౌడ్, పురుషోత్తం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభ విజయవంతంతో
# కార్యకర్తల్లో ఉత్సాహం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్



**సంగారెడ్డి ప్రతినిధి,మార్చి 6 (నినాదం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ విజయ సంకల్ప సభ విజయవంతం కావడంతో భారతీయ జనతా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నిండిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ పేర్కొన్నారు. బుధవారం పటాన్చెరు నియోజ కవర్గంలోని బీరంగూడలో రవీందర్ మాట్లాడుతూ దేశ ప్రధాని పటాన్ చెరువులో నరేంద్ర మోడీ నిర్వహించిన సభ విజయవంతం కావడంతో బిజెపి కార్య కర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 15 ఎంపీ స్థానాలు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందనిఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీకి ఆదరణ పెరుగుతుందని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు తెలంగాణ ప్రజలు ఓట్లు వేసే అవకాశం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక పథకాలు ప్రజలను ఆకర్షించాయని వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఎన్ని జిమిక్కులు చేసిన విజయం భారతీయ జనతా పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు.

# మట్కా ఆడుతున్న వ్యక్తిపై కేసు

**సిర్పూర్, మార్చి 6(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం కాగజ్‌నగర్ పట్టణంలోని ఇర్ఫాన్ నగర్ కాలనీకి చెందిన షేక్ రియాజ్ అనే వ్యక్తి మట్కా ఆడుతుండగా కాగజ్‌నగర్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ పట్టుకున్నారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్‌టౌన్ సీఐ శంకరయ్య ఆదేశాల మేరకు, తమకు అందిన పక్కా సమాచారంతో ఇర్ఫాన్ నగర్లో తణిఖీలు చేపట్టగా షేక్ రియాజ్ అనే వ్యక్తి మట్కా ఆడుతూ పట్టుబడ్డాడని, అతని వద్ద నుండి మట్కాకు సంబంధించిన చిట్టీలు, ఒక సెల్ ఫోన్, రూ.1230 నగదు స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. పట్టణంలో మట్కా, జూదం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిలిండర్ పేలి అగ్నిప్రమాదం



**సంగారెడ్డి మార్చి 6 (నినాదం న్యూస్):** నారాయణఖేడ్ పట్టణ పరిధిలోని కాకతీయ పాఠశాల ఎదురుగా ఉన్న కార్ మెకానిక్ షెడ్డులో బుధవారం రోజు మధ్యాన్నం12:00 సమయంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రిపేర్ కోసం వచ్చిన కారులో ఉన్న సిలిండర్ హఠాత్తుగా పేలిపోవడంతో ఒక్కసారిగా మంటలు ఉవ్వెత్తున చెలరేగాయి.దాంతో అక్కడ పరిసరాల దుకాణ దారులు,కాక తీయ పాఠశాల పిల్లలు భయంతో పరుగులు తీశారు.స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి పిలిపించి చాకచక్యంగా మంటలను ఆర్పేశారు.

# పెన్నార్‌లో బిఆర్‌టియు జయకేతనం





- వరుసగా రెండోసారి ఘన విజయం
- విశ్వసనీయతకు మారుపేరు ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వం
- కలిసి పోటీ చేసిన సిఐటియు, ఐఎన్‌టియుసి కూటమికి తప్పని ఓటమి
- 59 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం

**పటాన్ చెరు మార్చి 6 (నినాదం న్యూస్):** పెన్నార్ పరిశ్రమలో నిర్వహించిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఆర్టియు జయకేతనం ఎగరవేసింది. వరుసగా రెండుసార్లు గెలిచి కార్మికుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంది.బుధవారం పరిశ్రమలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో.. మొత్తం 508 ఓట్లకు గాను 507 ఓట్లు పోలయ్యాయి.ఇందులో రెండు ఓట్లు చెల్లక పోగా,బిఆర్టియు సంఘానికి 282 ఓట్లు, సిఐటియు ఐ ఎన్ టి యు సి ఐక్య కూటమికి 223 ఓట్లు పోలయ్యాయి.59 ఓట్ల మెజారిటీతో బిఆర్టియు వరుసగా రెండవసారి ఘన విజయం సాధించింది. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో బి ఆర్ టి యు తరఫున సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ అధ్యక్షుడిగా పోటీ చేశారు. బిఆర్టియును ఓడించాలన్న లక్ష్యంతో సిఐటియు,ఐ ఎన్ టి యు సి యూనియన్లు కూటమిగా పోటీ చేసిన వారికి పరాజయం తప్పలేదు.ఈ సందర్భంగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 40 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గంలోని కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు,వారి కష్టసుఖాల్లో అండగా నిలిచామని తెలిపారు.గత ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో కార్మికులకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు.వరుసగా రెండుసార్లు బిఆర్టియు యూనియన్ ను గెలిపించిన పెన్నార్ కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ఆయన తెలిపారు.బిఆర్టియు రాష్ట్ర కార్య దర్శి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ.. కార్మి కుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న పటా న్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పెన్నార్ పరిశ్రమలో వరుసగా రెండోసారి బిఆర్టియు యూని యన్ ఘన విజయం సాధించడం జరిగిందని తెలిపారు. యూనియన్ విజయానికి సహకరించిన ప్రతి కార్మికుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెన్నార్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా బిఆర్టియు నాయ కులు పరిశ్రమ గేటు వద్ద సంబరాలు నిర్వహించారు. టపాకా యలు కాలుస్తూ మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సంఘం ప్రతినిధులు, పరిశ్రమ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**సదాశివపేట మార్చ్ 6(నినాదం న్యూస్):** సదాశివపేట మండలం వెల్టూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు అందజేసినట్లు మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్ స్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని విద్యార్థి జీవితంలో 10వ తరగతి మొదటి మెట్టు కనక ఇష్టపడి చదివి అత్యుత్తమ మార్కు లతో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.సమాజంలో ఉన్నటువంటి మనం కూడా సమాజ హితం కోరుకుంటూ ఉడతా భక్తిగా సేవా కార్యక్రమాలు చేయాలని ఉద్దేశంతో మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన సమాజం ఫౌండేషన్ నిర్వాహకులు సంగమేశ్వర్ రెడ్డి యాదగిరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ఫౌండేషన్ సభ్యులకి ధన్యవాదాలు తెలియజేశారు.

# పార్వతీ పరమేశ్వర ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు

- కొనసాగుతున్న సప్తా కార్యక్రమం
- దేవాలయంలోప్రతిరోజు అన్నదానం



**రాయికోడు మార్చి 6 (నినాదం న్యూస్)**

మండల పరిధిలోని కుసునూరు గ్రామంలో వెలసిన శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలలో భాగంగా గత నాలుగు రోజుల నుండి సప్తహా భజన కార్యక్ర మాలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు రాత్రి వివిధ గ్రామాల భజన మండలి భక్తులు భజన కీర్తనలు నిర్వహిస్తున్నారు. మంగ ళవారం రాత్రి జంబిగి కె, రాయికోడు, అల్లాపూర్, మనూర్, తదితర గ్రామాల భక్తులు భజన కీర్తనలు నిర్వహించారు. దేవాలయంలో ప్రతిరోజు పార్వతీ పరమేశ్వరునికి జలాభిషేకం, కుంకుమార్చన, హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారని నిర్వాహకులు తెలిపారు. దేవాలయంలో గ్రామ పుర ప్రముఖులు హోమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు దేవాలయంలో అన్నదాన కార్యక్రమం పలు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈనెల 8న మహాశివరాత్రి ఉదయం వరకు భజన సప్త కార్యక్రమాలు కొనసాగుతాయని అదే రోజు సాయంత్రం శివపార్వతుల కళ్యాణం, అనంతరం ప్రముఖ కళాకారులు, ఆర్కె స్టార్ బృందం సభ్యులచే భక్తి గీతాల కార్యక్రమం అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని గ్రామ పెద్దలు నిర్వా హకులు తెలిపారు. అదేవిధంగా దేవాలయంలో ప్రతిరోజు అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శివకుమార్ పాటిల్, తాజా మాజీ సర్పంచ్ రాధిక సతీష్ కుమార్, గ్రామ పెద్దలు చంద్రశేఖర్, సంగమేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్, రాజశేఖర్ గౌడ్, పలువురు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బండారు లేఔట్ సంక్షేమ సంఘ భవనంలో మహిళా ఉపాధి అవకాశాలపై అవగాహన

- సెట్విన్, ప్రభుత్వ సూపర్ జ్యూస్ సర్వీస్ ఆధ్వర్యంలో సమీక్ష



**కుత్బుల్లాపూర్, మార్చి 6 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ గ్రామంలో భండారి లేఔట్ కాలనీలోని రోడ్ నెంబర్ 3బి కమ్యూనిటీహాల్‌లో భండారి లేఔట్ సంక్షేమ సంఘం (బిఎల్ఎస్ఎస్), మన సేవా సర్వీస్ టు మన్ కింద్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త సహకారంతో అంతర్జా తీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్ర మానికి 27వవార్డు కార్పొరేటర్ ఎల్ఎం బాయ్ జ్యోతి నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. తర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న ఉన్నందున మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుటకు సెట్విన్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ ప్రమోషన్ ట్రైనింగ్ ఇన్ ట్విన్ సిటీస్) , డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీస్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి పై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెట్విన్ ఎం.డి కొండాబత్తుల వేణు గోపాలరావు, కోఆర్డినేటర్ వనజ హాజరై మహిళలకు తమ సంస్థ ఇచ్చే శిక్షణ, కోర్స్ ల గురించి సమావేశంలో అవగాహన కల్పిం చారు. శిక్షణ కాలంలో మహిళలు తమ నైపుణ్యమును పెంపొం దించుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకొని ఆదాయ మార్గా లను ఎంచు కునే విధంగా వివరించారు. అనంతరం నరసిం హారెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ రామకృష్ణారావును ప్రసంగించాలని ఆహ్వానించారు. కమీషనర్ మాట్లాడుతూ Setwin పీర్జాదిగూడలో పనిచేస్తున్న కాలంలో సెట్ ఇన్ సహకారంతో చాలా మహిళలు ఉపాధి అవకాశాలు పొందా రని చెప్పారు. మహిళలందరూ ఇక్కడ ఒక ట్రైనింగ్ భవనం కోరగా తనవంతు కృషి చేసి అన్ని విధాలుగా సహకరిస్తా అని భరోసా ఇచ్చారు. చెప్పి ఇలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు భండారి లేఔట్ సంక్షేమ సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తున్న విష యాన్ని ఆయన అభినందించారు. అనంతరం సమీక్షా సమావేశం లో పాల్గొన్న అనేకమంది మహిళలు వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ 27వ డివిజన్ కార్పొరేటర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, మనబ్ సేవా సంస్థ లు పంచాయతీ వున్నప్పటినుంచి సేవలందిస్తున్నందుకు జితేంద్ర సాహూ ను సత్కరించి అభినం దనలు తెలిపారు. ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి ఈ కార్యక్రమానికి వచ్చిన కమీషనర్ కు, కార్పొరేటర్, సెట్విన్ సంస్థ వారికి కాలనీ మహిళామతల్లులకు ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## సేవా రత్న అవార్డును అందుకున్న వికలాంగుల
# కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వినయ్




**మల్కాజిగిరి, మార్చి 5(నినాదం న్యూస్):** వాగ్మిక రావు పౌండేషన్ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఫౌండేషన్ చైర్మన్ విష్ణు రావు ఆధ్వర్యం లో వివిధ రంగాల్లో సేవలు అందించే వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రధాన చేశారు. కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వినయ్ పాల్గొన్నారు. వినయ్ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం, వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం, వికలాం గులకు అన్ని సౌకర్యాలు అందేలా చూస్తున్న తనకు వివిఆర్ తెలంగాణ సేవా రత్న అవార్డును ఇవ్వడం జరిగిందని, ఈ అవార్డును ఫిలిం అండ్ సీరియల్ ఆర్టిస్ట్ చిన్నమనేని వాసుదేవ్ రావు, సర్వ్ నీడి సంస్థ చైర్మన్ గౌతమ్, ఇం టర్నేషనల్ యోగ కోచ్మైనంపల్లి రజిత, ఫిలిం సపోర్టింగ్ ఆర్టిస్ట్ గీతా భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విగ్నేశ్వర రెడ్డిల చేతుల మీదగా అవార్డును ప్రయాణం చేయడం జరిగిందని తెలిపారు. తమను ప్రత్యేకంగా ఆహ్వానించి సంతోషంగా ఉందని వాల్మికరావు ఫౌండేషన్ ధన్యవాదాలు తెలియజేసారు.

# నాబార్డ్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**మంథని,మార్చి6 (నినాదం న్యూస్):** నాబార్డ్ వారి సౌజన్యంతో మంథని మండలంలోని మండల సమైక్య ఆఫీ సులో బుధవారం అంత ర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్ జయ ప్రకాష్ హాజరైనారు. వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే సమాజం బాగు పడుతుందని అలాగే అన్ని రంగాల్లో కూడా మహిళలు ముందంజలో ఉన్నారని వారు తెలిపారు. నాబార్డ్ ద్వారా మహిళలకు కావలసిన ఆదాయ వనరులను సమకూర్చే కుటీర పరిశ్రమల శిక్షణ కార్యక్రమాలను అందించడం జరుగుతుందని వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక సాధికారత ద్వారా మహిళలు వేగవంతమైన ఆర్థిక అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన లాయర్ షబానాను పిఎస్‌సి డాక్టర్ స్రవంతి ఏపి ఎమ్ పద్మ మహిళా సంఘాల వివోఏలను వారు చేసిన సేవలను కొనియాడారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో వెలుగు రేఖ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి రజిత జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ జన వికాస ప్రతినిధులు రాజు 65మంది శివశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## భ్రమరాంబిక కళ్యాణ మహోత్సవానికి
# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, మార్చి 6 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పై వెలిసిన శ్రీమల్లికార్జున స్వామి భ్రమరాంభిక, కేతమ్మ ఆలయ కమిటీ సభ్యులు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన జరుగనున్న శ్రీమల్లికార్జున స్వామి భ్రమరాంభిక కళ్యాణ మహోత్సవ వేడుకలకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జేకే శేఖర్ యాదవ్, సింహ యాదవ్, సమ్మయ్య యాదవ్, రేణుక యాదవ్, ఆంజనేయులు యాదవ్, కుమార్, ఎల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా నారి శక్తి వందన్

### సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్):** నరేంద్ర మోదీ చేపట్టిన నారి శక్తి వందన్ కార్యక్రమంలో విజయవంతమైందని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు అన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలో టీఎన్జీవో భవనములో పులిమామిడి రాజు నారి శక్తి వందన్ కోల్కత్త పట్టణం నుండి మోదీ ప్రసంగాన్ని డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసి నారీ మణులకు వీక్షింప జేశారు. కార్యక్రమానికి బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ప్రభారీ దారం గురువారెడ్డి హాజరైనారు. సమావేశాన్ని ఉద్దేహించి పులిమామిడి రాజు మాట్లాడుతూ మోదీ మహిళలకోసం నారీ శక్షి వందన్ అభియాన్ ప్రారంభించి 33 % రిజర్వేషన్ కల్పించడం జరిగింది. అదేవిధంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన క్రింద 18 రకాల కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే వడ్రంగి, కుమ్మరి, కమ్మరి, స్వర్ణకారు, మత్స్యకారులకు రుణ సదుపాయం వంటి పథకాలను మోదీ గారు ప్రవేశ పెట్టారని, దీనివలన చిన్నకారు, చిరు వ్యాపారులు లబ్ధి పొందుతున్నారని, ప్రవేశపెట్టిన పథకాలు చాలా బ్రహ్మాండంగా ఉపయోగ పడుతున్నాయన్నారు. మోదీ గారు ఉచిత రేషన్, కుట్టుమిషన్లు, చిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఇంత మంచి కార్యక్రమాలను అందిస్తున్న నరేంద్ర మోదీ గారిని మరొకసారి గెలిపించాలని మహిళలందరిని కోరడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్, సెక్రటరీ రాకేష్ ఠాగూర్, ద్వారకా రవి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు యశ్వంత్,పిట్టల రమేష్, బిక్షపతి, శ్రీశైలం, మహిళా నాయకులు లక్ష్మి, కవిత, స్రవంతి, తేజశ్రీ మొదలగు వారు పాల్గొన్నారు..

# రైతు సమస్యలను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించాలి

## - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**మార్చి,06,ఖమ్మం( నినాదం న్యూస్):** రైతు సమస్యలను కేతస్థాయిలో అధికారులు తిరిగి పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం హైద్రాబాదు నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఒక రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రైతుల ముంగిట అందించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు రైతు నేస్తం కార్యక్రమం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు.

ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. పంట వేసే సమయంలో రైతులకు వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష పరస్పర విషయ మార్పిడికి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థతో జూమ్, యూట్యూబ్ ల్కెవ్ ద్వారా లింక్ చేయడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు రైతులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చించి, అవసరమైన సలహాలు అందిస్తారని, ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికలలో ఈ వ్యవస్థ ఏర్పాటు చేశామని, దశలవారీగా ప్రతి రైతు వేదికలో ఈ వ్యవస్థ తీసుకొని వస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతుల పొలాలు దున్నడం నుంచి పంట చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే వరకు ప్రతి దశలో రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు లాభసాటి ధరలు లభించేలా చూస్తుందని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, ఐకెపి సెంటర్ల ద్వారా పంట కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ నేలలపై దాదాపు 26 రకాల పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని, వరి, పత్తి, మిర్చి వంటి పంటలకు పరిమితం కాకుండా ఇతర పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, పంట మార్పిడి విధానాన్ని అమ లు చేయాలని, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలు వచ్చేలా అవసరమైన సహకారం అందిం చేందుకు రైతు నేస్తం కార్యక్రమం దోహద పడుతుందని అన్నారు.

రైతుల కోసం ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని తీసుకొని వస్తుందని, కరువు, వరద వంటి పరిస్థితులలో పంట నష్టం జరగకుండా పంటల భీమా పథకం ఉపయోగపడుతుందని అన్నారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. రఘునాధపాలెం మండలం వి.వి.పాలెం రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లా డుతూ ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం రైతుల ముంగిటకు అందిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. రైతులు సాగు చేసే ప్రతిదశలో ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, డిసిఓ. వి. మురళీధర్ రావు, డి.పి.ఓ. హరికిషన్, ఎ.డి. ఫిషరీస్ ఆంజనేయ శర్మ, ఎల్.డి.ఎం. శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ లు, ఏ.ఓ.లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వద్దిరాజు రవికి అభినందన సభ



**ఖమ్మం, మార్చి6, (నినాదం న్యూస్):** రాజ్యసభ సభ్యుడు వుద్దిరాజు రవిచంద్రకు గురువారం అభినందన సభ ఏర్పాటు చేసినట్లు వ్యక్తిగత కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిది; లుగా మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్‌రావు, పువ్వాడ, అజయ్ కుమార్, MPనామ నాగేశ్వరరావు జిల్లా నాయకులు మాజీ ఎమ్మెల్యేలు పాల్గోను న్నారు. కావున అందరు కులమ తాల కతీతంగా రాజకీయా లకతీతంగా అన్ని వర్గాల వారు గాయత్రి రవి అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయలని కోరారు.

## రాజీవ్ స్వగృహ టౌన్ షిప్ ఆస్తుల వివరాలను చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం,మార్చి,6, ( నినాదం న్యూస్):** రాజీవ్ స్వగృహా జలజ టౌన్‌షిప్ ఆస్తులను ఖచ్చితమైన ధరల నిర్ణయానికి ప్రతిపాద నలు సమర్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం నూతన కలెక్ట రేట్ సమావేశ మందిరంలో ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లిలో గల జలజ టౌన్‌షిప్ (రాజీవ్ స్వగృహ) గృహసము దాయాల ఆస్తులను ధరలు నిర్ణయించడానికి జిల్లా కలెక్టర్/ చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలపై రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ లిమిటెడ్, రెవెన్యూ, మున్సిపల్, ఆర్.అండ్.బి, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు.

ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న 8 టవర్స్ (576), ఫ్లాట్స్, ఖాళీస్థలాన్ని 2013లో పనిచేపట్టబడి అసం పూర్తిగా ఉన్నటువంటి వాటి విలువను నిర్ధారించేందుకు ఏర్పా టు చేసిన సమావేశంలో కూలంకషంగా చర్చించి తదుపరి చర్య నిమిత్తం సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించేందుకు కమిటి ఆమోదం తెలిపడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ ఎస్.ఈ సి.భాస్కర్‌రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ శ్యాంప్రసాద్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పద్మ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేంలో పాల్గొన్నారు.

## గిరిజన డైరీని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం మార్చి06( నినాదం న్యూస్):** తెలంగాణ షెడ్యూల్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గిరిజన డైరీ, 2024 క్యాలెం డర్ నుబుధవారం ప్రజాభవన్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్యే సీతారాం నాయక్ ఆవిష్కరించారు.విద్యత్తు శాఖలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు వివరించిన ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి నారాయణ నాయక్, ఎం రాంజీ, బి సురేష్ తదితరులు. విద్యుత్ ఉద్యోగుల ప్రమోషన్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పారదర్శకంగా అమలు చేయాలని కోరారు.ట్రాన్స్కో,జెన్కో,ఎన్పీడీసీఎల్, ఎస్పిడిసి ఎల్ డైరెక్టర్ల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీల రేషియో ప్రకారం అవకాశం కల్పించాలని కోరారు.విద్యుత్ ప్రాజెక్టుల స్థాపనలో



భూములు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు నెహ్రూ నాయక్, ఫకీరా నాయక్, పాండ్యా, రాందాస్ నాయక్, నాగేశ్వరరావు, బాల్య నాయక్ తదితరులు ఉన్నారు.

## వైభవంగా ధ్వజస్తంభన ప్రతిష్ఠ....

### వేదమంత్రాలు సాక్షిగా శంభో స్వామి ప్రతిష్ట





**మణుగూరు, మార్చి6 (నినాదం న్యూస్):** మణుగూరు మండలంలో సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో నెలకు నీ ఉన్న కోదండ రామాలయంలో బుధవారం వైభవంగా వేదమంత్రాలు సాక్షిగా ప్రతిష్ట కార్యక్రమం విజయవంతంగా ముగిసింది కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలో మహిళలు పురుషులు పెద్ద ఎత్తులో పాల్గొని సాంప్రదాయ బద్ధంగా దుస్తులు ధరించి మంగళ వాయిద్యాలుతో ధ్వజస్తంభన క్రతువు నిర్వహించారు ప్రతిష్ట కార్యక్రమంలో రామ భక్తులు జైశ్రీరామ్ జైజై శ్రీరామ్ జైజై ధ్వనులతో ఆలపించగా ఈక్రతువును నిర్వహించేందుకు విద్యా అరణ్య భారత శంభు మహా స్వామీజీ మంత్రోత్సవాలతో సాంప్రదాయ పద్ధతిలో ధ్వజస్తంభన ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా పాల్గొని ఆలయ సాంప్రదాయ నడుమున స్వామీజీ ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామీజీ ఆశీర్వాదాలు పొందారు.స్వామీజీ మాట్లాడుతూ హిందూ సంప్రదాయాన్ని బతికించాలంటే ప్రతి వ్యక్తి జై శ్రీరామ్ అంటూ రామ నామాన్ని జపించాల్సిందేనని ఆయన అన్నారు దేశంలో మరుగున పడుతున్న హిందూ సాంప్ర దాయాలను వేగవంతం చేయాలి అంటే యువతరం ముందుండాలనే అని పిలుపునిచ్చారు త్రేతాయుగ కాలంలో ఇప్పుడు దేవాలయంలో ప్రతిష్టించబడిన దేవుళ్లంతా ఒకప్పుడు భూమి మీద సంచరించిన వాళ్లేనని ఆయన అన్నారు అప్పట్లో హిందూ మతాన్ని హిందూ సాంప్రదాయాన్ని బోధిస్తూ ప్రజలను బలోపేతం చేసిన వాళ్లే వాళ్లే దేవుళ్ళు అన్నారు ఇప్పుడు అప్పుడు సంచరించిన దేవుళ్లంతా దేవాలయంలో ప్రతిష్టించబడి అద్భుత కార్యాలు చేస్తూ మానవులను దైవమార్గంలోవ నడిపిస్తున్నారన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దఎత్తులో పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం మార్చి,6,( నినాదం న్యూస్):** ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం ఎన్ఎస్.పి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో ఎంత మంది విద్యార్థులను కేటాయించినది హాజరయిన విద్యార్థులు వివరాలను తెలుసుకున్నారు. విద్యర్థుల హాల్‌టికెట్‌తో పోల్చి చూశారు. వేసవి దృ'ష్టా తాగునీరు, విద్యుత్ నిరంతరాయంగా ఉండేలా చూడాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్‌ఫోన్‌ను నుమతించకూడదని



కలెక్టర్ భద్రాతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.

## రుద్రాక్షల శివలింగ రూపంకు మాహా అభిషేకం

- 2 లక్షల 25 వేల రుద్రాక్షలతో శివలింగ దర్శనం
- శివలింగంకు కపాల మాలదారణ అఘోర పూజ
- మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబౌతున్న - నీలాద్రి







**పెనుబల్లి మార్చి 6( నినాదం న్యూస్)** పెనుబల్లి మండలంలోని నీలాద్రిస్వర ఆలయం మహాశివ రాత్రి పర్వదినాన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి నీలాద్రి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. నీలాద్రీశ్వర ఆలయానికి వేలాదిగా భక్తులు శివయ్యను దర్శించుకొనే భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఏర్పాట్లను సంసిద్ధం చేశారు. మహ శివరాత్రిని పురస్కరించుకొని ప్రత్యేకత సంతరంచుకుంది. 14 ఆడుగులు ఎత్తు 2 లక్షల 25 వేలు రుద్రాక్షలతో భారీ మహ శివలింగాన్ని ఏర్పాటు చేసారు. తిరుపతికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ప్రముఖ జ్యోతిష్కులు బోధనపు విజయ్ కుమార్ పర్యవేక్షణలో నీలాద్రిశ్వర ఆలయ ప్రాగణంలో మహా రుద్రాక్ష శివలింగాన్ని నిర్మించారు. మహా శివరాత్రి రోజున రుద్రాక్ష శివలింగానికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించి తౌలిత కపాల మాల ధారణ అఘోర పూజ, మహావిష్ణువు లక్ష్మీ నమిత అభిషేకం, అష్ట శ్రీ యంత్రములతో శ్రీ సూక్త పారాయణం, సామూహిక మహా మృత్యుం జయ హెూమం, నక్షత్ర శాంతి మంత్రాలతో రక్షాధారణ, ప్రత్యేక పూజల అనంతరం సాయం త్రం 5నుండి రుద్రాక్షలు, గుర్రపు నాడ, స్పటిక శ్రీ యంత్రం, ముత్యాలు, పగడాలు, నల్లపూ సలు, అభికరాళ్లు, బాల అరిష్ట యంత్రాలు, రక్ష యంత్రాలు గురువులు బోధనపు విజయ్ కుమార్ చేతుల మీదగా భక్తులకు ఉచితముగా పంపిణీ చేయడం జరుగుతుందని ఈ మహాశివరాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం శుక్రవారం ప్రత్యేకత సంతరించుకుందని అనుపరించారు.

ఈ అవకాశాన్ని వినియో గించుకొని పూజలు పాల్గొని శివయ్య ఆశ్శీస్సులు పొందాలని,అలాగే మహాశివరాత్రి రోజున లోక కళ్యాణం కొరకు జరిగే శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకంతో రుద్రాక్షలకు ప్రాణ ప్రతిష్టతో అతీతమైన శక్తిని రుద్రాక్షలు ధరించి పొందవచ్చు నని ఆ రుద్రాక్షలను పూజానం తరం భక్తులకు వితరణగా అందజేస్తామని తెలిపారు.

## రేపే ఇల్లందులో మహాశివరాత్రి జాగరణ ఉత్సవాలు

### -సినీ సెలబ్రిటీస్,జబర్దస్త్ టీంలచే సాంస్కృతిక కార్యక్రమాలు



**ఇల్లందు, మార్చి6 (నినాదం న్యూస్):** రేపు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మొట్టమొద`టిసారిగా ఇల్లందులో మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో శైవక్షేత్రాలన్నీ శివ నామస్మరణతో మారుమోగుతూ..ప్రముఖ శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయన్నారు. అందులో భాగంగానే ఎన్నడు లేని విధంగా ఇల్లందు జేకే కాలనీ సింగరేణి గ్రౌండ్ లో సాయం త్రం జాగరణ చేసే భక్తులను ఆకట్టుకునేందుకు సినీ సెలబ్రిటీస్,జబర్దస్త్ టీంలచే ప్రత్యేకంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలందరూ విచ్చేసి భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో కమిటీ సభ్యులు దొడ్డ డానియల్, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,మడుగు సాంబమూర్తి,ఎంపీటీసీ రాము తదితరులు పాల్గొన్నారు.

## మన ఇసుక - మన వాహనంకు పిసా గ్రామసభలు



**ఆళ్లపల్లి మార్చి 6 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని రాఘవాపురం, రాయిపాడు, అనంతోగు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పిసా గ్రామ సభల్లో మన ఇసుక - మన వాహనం ద్వారా ఇసుక తోలకాల తీర్మానానికి మూడు పిసా కమిటీలు, సభ్యులు, ప్రజలు నిరాకరించినట్లు స్థానిక ఎంపీఓ బత్తిన శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఈ గ్రామ సభలు పిసా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, జీపీ ప్రత్యేక అధికారులు, జీపీ కార్యదర్శుల సమక్షంలో నిర్వహించామన్నారు. రాయిపాడులో జరిగిన గ్రామసభలో గత 2020 సంవత్సరంలో ఇసుక ద్వారా వచ్చినటువంటి జమా, ఖర్చులు తెలియజేయాలని పిసా కమిటీ, ప్రజలు కోరినట్లు చెప్పారు. అలాగే షెడ్యూల్ ప్రాంతంలోని షెడ్యూలు తెగలకు గతంలో అసైన్డ్ పట్టాలు ఇచ్చారని, ఆ పట్టాలకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసి, లబ్దిదారులకు అందజేయాలని అడిగినట్లు తెలిపారు. ఈ అంశాలపై అధికారులు పూర్తి అవగాహన కల్పించినా మన ఇసుక - మన వాహనం కార్యక్రమాన్ని బహిష్కరించినట్లు చెప్పారు. అలాగే అనంతోగు జీపీలో సైతం పిసా కమిటీ, ప్రజలు నిరాకరణ పరిస్థితి నెలకొందన్నారు. రాఘవాపురం గ్రామపంచాయతీలో హాజరైన వారిలో కొందరు గ్రామాభివృద్ధికి మన ఇసుక - మన వాహనం అవసరమని.. తెలియజేయగా మరికొందరు తటస్థంగా.. మరికొందరు నిరాకరించడంతో తీర్మానం తిరస్కరణకు గురైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పిసా కమిటీలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్‌కు సన్మానం

### ఎల్ఐసి ఏజెంట్ సురేందర్ రెడ్డిను సన్మానించిన వరంగల్ డివిజనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యన్




**కారేపల్లి, మార్చి 6 (నినాదం న్యూస్):** ఇన్సూరెన్స్ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఎండిఆర్టి ఏజెంట్‌గా ఐదోసారి అర్హత సాధించిన కారేపల్లి కి చెందిన సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ ఇందుర్తి సురేందర్ రెడ్డిను ఎల్ఐసి సంస్థ వరంగల్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎం.సుబ్రహ్మణ్యన్ వరంగల్‌లో ఘనంగా సన్మానించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల ఏజెంట్లతో జరిగే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (ఎం.డి.అర్.టి) సమావేశానికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ డివిజన్ నుండి అర్హత సాధించిన ఏజెంట్లతో బుధవారం వరంగల్‌లో ఆ సంస్థ అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యన్, సురేందర్ రెడ్డి ను జ్ఞాపిక అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ బస్వరాజు ప్రసాద్, మేనేజర్ సేల్స్ చిరంజీవి, ప్రోడక్ట్ మేనేజర్ సి.హెచ్.ఎన్.ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు..

# గిరి వికాస్ పై గిరి పుత్రులు రోదన?

**-బోర్ వేశారు ..వదిలేశారు..**

**-మోటర్లు లేవు ..త్రిఫేస్ కరెంటు లేదు.. గిరిజనులు ఎదురుచూపు**



**ఆళ్లపల్లి మార్చి 6 (నినాదం న్యూస్):** గిరి పుత్రుల రైతుల రోదన పట్టించుకునే వారే కరువయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహ కారంతో గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి వ్యవసాయ పరంగా ముందుకెళ్లాలని లక్ష్యంతో... ప్రభుత్వం గిరి వికాస్ పథకం తీసుకొని వస్తే ఆదిలోనే హంస పాదంలాగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా సమస్యలు తీష్ట వేసుకుని గిరిజనులను రోదనకు గురి చేస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనేకమంది గిరిజనులకు గిరి వికాస్ పథకము ద్వారా ఆళ్లపల్లి మండల పరిధిలోని రాఘవపురం గ్రామపంచాయతీ పరిధిలో గల చంద్రాపురం గ్రామంలోని ఓ రైతు చంద శ్రీను వ్యవసాయ భూమిలో బోరు వేసి నేటికీ సంవత్సరం కావస్తున్న బోర్లు దింపక త్రీఫేస్ కరెంటు ఇవ్వక బోర్లని పూడుకు పోయే పరిస్థితిలు వచ్చా యంటూ అనేక మంది గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొంతమందికి నేటికీ గిరి వికాస్ పథకం మంజూరై బోరు వేసినప్పటికీ ఉపయోగకరంగా ఆచరణలోకి అమలు కాలేదు. మండలంలోని ఇదే పరిస్థితి దాపరించాయి. ప్రధానంగా ఆళ్లపల్లి మండలంలో గిరి వికాస్ పథకం మంజూరై బోర్లు సౌకర్యం నేటికి అందజేయ డంలో ఐటిడిఏ పూర్తిగా వైఫల్యం చెందింది. గిరిజనులను వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలి వ్యవసాయపరంగా ముందుకు తీసుకెళ్లాలని లక్ష్యం గొప్పదైనప్పటికీ ఆచరణలో మాత్రం నేటికీ పూర్తిగా సౌకర్యాలు అందజేయ డంలో ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు అనేక విమర్శలకు తావిస్తోంది. అలాగే బోరు వేసి మోటర్లు విద్యుత్ సౌకర్యం పూర్తిస్థాయిలో అందజేయకుండా అక్కడక్కడ కంటి తడుపు చర్యలు చేపట్టి నేటికి బోర్లు వేసి వదిలేయడంపై గిరిజన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఐటీడీఏ అధికారులు బోర్లు వేసి వదిలేయకుండా బోర్లు వేసిన వాటిపై శ్రద్ధ చూపించి మోటర్లు ఇచ్చి, త్రీఫేస్ కరెంటు తక్షణమే అందజేయాలని గిరిజనులు కోరుతున్నారు.

**గిరి వికాస్ పై గిరి పుత్రులు రోదన?**

గిరి వికాస్ పథకంపై గిరి పుత్రులు రోధిస్తున్నారు. బోరు వేసి ఐటిడిఏ అధికారులు వదిలేశారు. బోర్లన్ని పుడుకు పోయే పరిస్థితికి వచ్చాయి. మోటర్లు లేవు త్రీఫేస్ కరెంటు జాడే లేదు. నిధులు వృధా అవుతున్నాయంటూ గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఐటీడీఏ అధికారులు గిరిజనుల గిరి వికాస్ పై దృష్టి సారించి ఆదుకోవాలని గిరిజనులు వేడుకుంటున్నారు.

# మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 6 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్ప గూడెం, అన్నారం గ్రామాలలో నీరులేక ఎండిపోయిన పంటపొలాలు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో సిపిఎం బృందం పరిశీలించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని మండలాలో అనేక గ్రామాలలో సుమారు కొన్ని వందల ఎకరాలు పంట చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోవడం జరిగాయని ముఖ్యంగా వరి పంటలు రైతులకు కోతకు వచ్చే దశలో మరియు మరికొన్ని పాలు పోసుకొని ఈనే దశలో ఈ రకంగా పంటలు ఎండిపోవడం జరుగుతుంది. సుమారు ఒక ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచనే పరిస్థితిలో



అప్పుల బాధలతో అల్లాడుతున్నారు, కౌలు రైతుల పరిస్థితి ఇంకా గోరంగా ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గం లో అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి కాలం గడుపుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగము, మంత్రులు,ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించి ముఖ్యంగా వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అన్నారు. తాగునీరు సమస్య కోసం మండల స్థాయి అధికారులు స్పెషల్ అధికారులు గ్రామా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి టాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించి అదే రకంగా మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, శ్రీను, నాగయ్య, నాగరాజు, రవి రైతులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో రఘువీర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**చింతపల్లి, మార్చి 6 (నినాదం న్యూస్)**
మాజీ మంత్రివర్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి కుమారుడు, కుందూరు రఘువీర్ రెడ్డి బుధవారం స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి, బాబా చిత్ర పటాన్ని అందజేసి ,ఆశీర్వచనం పలికారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధి, స్థానిక మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద రవి, పార్టీ యువజన సంఘ నాయకులు గోవింద్ యాదగిరి, ఎండి సిద్దిక్ బాబా తదితరులు ఉన్నారు.

## శివరాత్రి సంబరాలకు శివాలయం ముస్తాబు



**చింతపల్లి, మార్చి 6 (నినాదం న్యూస్)**
ఈనెల ఎనిమిదో తేదీన జరగనున్న మహాశివరాత్రి పర్వదిన సంబరాల సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరాలయాన్నివిద్యుత్ దీపాలతో ఎంతో సుందరంగా నిర్వాహకులు ముస్తాబు చేశారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈనెల 8వ తేదీన ఉదయం 6.00 గంటలకు శ్రీ విఘ్నేశ్వర పూజ అంకురార్పణ, సర్వ దేవతాహ్వానం ,ఏకాదశ రుద్రాభిషేకం, తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం రాత్రి 8.30 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల తొమ్మిదో తేదీన రాత్రి 7:30 గంటలకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. 11వ తేదీన ఉదయం 4.30 గంటలకు రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. అదే రోజు రాత్రి 7.30 గంటలకు స్వామివారి పల్లకి సేవ, కోలాట బృందం చే ఊరేగింపు , దోపోత్సవం, తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి వెంకటయ్య తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

- ప్రజల్ని దోచుకునేందుకేనా ఎల్ఆర్ఎస్
- కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్
- పార్టీ శ్రేణులతో కలిసి కోదాడలో భారీ నిరసన కార్యక్రమం..

**కోదాడ, మార్చి 6 (నినాదం న్యూస్)**
ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ. 20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని కోదాడ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. బుధవారం కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నయా నగర్ పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం ఎక్స్ రోడ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తూ ఎక్స్ ఖమ్మం రోడ్లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.......ఎల్ఆర్ఎస్‌ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్... అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా మ్యానిఫెస్టోలో 420 హామీలు, 6 గ్యారెంటీలను ఇచ్చారని, కానీ బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని అయన డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడినరు అని







ఆయన అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, ఎల్ఆర్ఎస్ బాధితులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు

- చిలుకూరు, మునగాల, అనంతగిరి రెవెన్యూ కార్యాలయాలు తనిఖీ...
- ధరణి ఫైల్‌లు పరిశీలన

**కోదాడ, మార్చి 6 (నినాదం న్యూస్)**
చిలుకూరు ఎమ్మార్వో కార్యాలయాన్ని కోదాడ ఆర్డీవో ఆర్. సూర్యనారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి ఫైల్ ను పరిశీలించారు. పెండింగ్ ఉన్న సమస్యల పై స్థానిక ఎమ్మార్వో, సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు.ధరణి సమస్యలు పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల ఓటరు జాబితా తయారీ పై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో సిబ్బంది ఉన్నారు.

**మునగాలలో.....**

రాష్ట్రంలో జరగబోయే ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితా తయారీ పై కోదాడ ఆర్డీవో ఆర్ సూర్యనారాయణ బుధవారం మునగాల తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలం లో అన్ని గ్రామాల్లో ఎన్నికల జాబితా లో గతంలో జరిగిన దోషాలు తిరిగి జరగకుండా జాగ్రత్తలు





తీసుకోవాలన్నారు.అనంతరం ధరణి సమస్యల ను పరిశీలించారు.ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలన్నారు.

**అనంతగిరిలో...**

ధరణి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఆర్డీవో సూర్యనారాయణ అనంతగిరి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం పరిశీలించి ఫైళ్లను రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ధరణి సంబంధించి సమస్యలు పెండింగ్ లేకుండా చూడాలని, స్థానిక ఎమ్మార్వో రవికుమార్ కు సూచించారు.

## ప్రజాపాలన సేవా కేంద్రాలలో సవరణలను జాగ్రత్తగా చేయాలి

- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, మార్చి 6 (నినాదం న్యూస్)**
ప్రజా పాలన సేవా కేంద్రాలలో లబ్ధిదారుల దరఖాస్తులలో సవరణలను జాగ్రత్తగా చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.బుధవారం ఆమె తిప్పర్తి మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్తు బిల్లు, ఎల్పిజి కనెక్షన్ కింద 500 రూపాయలకు సిలిండర్ పొందేందుకు సేవా కేంద్రానికి వచ్చిన లబ్ధిదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ముందుగా జొన్నగడ్డల గూడెం గ్రామానికి చెందిన ఎం. కోటయ్యతో మాట్లాడుతూ దేనికోసం ఎంపీడీవో కార్యాలయం వచ్చారని అడిగారు. గృహ జ్యోతి కింద జీరో బిల్లు కోసం, అలాగే 500 రూపాయల ఎల్పీజీ కనెక్షన్ కోసం వచ్చానని కోటయ్య జిల్లా కలెక్టర్ కు తెలుపగా,సేవా కేంద్రంలో ఆ రెండింటికి సంబంధించిన సవరణలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి జీరో విద్యుత్ బిల్లు రసీదును జిల్లా కలెక్టర్ కోటయ్యకు అందజేశారు. సునీత,ఆండాళ్ అనే ఎల్పిజి సిలిండర్ లబ్ధిదారులతో సైతం కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారి వినియోగదారు నంబరు తీసుకొని 500 రూపాయలకే ఎల్ పి జి సిలిండర్ పొందేందుకు ప్రజాపాలన దరఖాస్తులో వారి వినియోగదారు నంబర్ల సవరణ లు పరిశీలించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ,తహసిల్దార్ స్వప్న, తదితరులు ఉన్నారు.

## ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, మార్చి 6 (నినాదం న్యూస్)**
ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆన్లైన్ ద్వారా "రైతు నేస్తం " వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ప్రారంభించగా , తిప్పర్తి రైతు వేదికలో ఈ కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం వచ్చిన జిల్లా కలెక్టర్ ముందుగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి వెబ్‌సైట్లోని దరఖాస్తులు, ఫైళ్ళ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ధరణిలో ఉన్న వివిధ రకాల మాడ్యూల్స్ పై వచ్చిన దరఖాస్తులపై ఆరా తీశారు. భూముల సర్వే ,కోర్ట్ కేసులు తదితర అంశాలను తహసీల్దార్ స్వప్న ద్వారా అడిగి తెలుసుకున్నారు. మండల తహసిల్దార్ తో పాటు, డిప్యూటీ తహసీల్దార్,సర్వేయర్ లకు పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో సైదు బాయి గూడెం కి చెందిన దివ్యాంగురాలు జక్కా లక్ష్మి తనకు రేషన్ కార్డు కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ఇవ్వగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు .రేషన్ కార్డుతో పాటు ఉపాధి చేసుకునేందుకు ముందుకు వస్తే అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ రవి, తిప్పర్తి తహసిల్దార్ స్వప్న, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**
విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... విద్యార్థులు, ప్రజలు తమ వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోకూడదని సూచించారు. ఫోన్ లో , ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటిఎం, ఫోన్ పే, గూగుల్ పే, అప్డేట్, కేవైసీ చేయాలంటూ వచ్చే మెసేజ్ లను నమ్మవద్దని తెలిపారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలను పిల్లలను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు అనేక మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మీనారాయణ వివిధ ఉదాహరణలతో విద్యార్థులకు విస్తృతంగా వివరించారు. పిసి లు మహేష్, సైదులు, నిరంజన్ ,తెలుగు అధ్యాపకుడు శాస్త్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ సమస్యలపై దృష్టి సారించాలి

- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూరు, మార్చి 6 (నినాదం న్యూస్)**
భారత రాష్ట్ర సమితి పార్టీని బలోపేతం చేస్తూ సమస్యలపై దృష్టి సారించి బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో పట్టణంలోని బీరప్ప నగర్ చెందిన అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి కి పట్టణ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామక పత్రాన్ని ఎర్రబెల్లి దయాకర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సభ్యులను సమన్వయపరచుకుంటూ పార్టీని బలోపేతం చేయడానికి నా శాయ శక్తుల కు మించి కృషి చేస్తూ పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నునియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా నన్ను నియమించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు విధేయుడిగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి తొర్రూరు మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, ప్రధాన కార్యదర్శి నాలమాస ప్రమోద్, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు కుర్ర శ్రీనివాస్ పేర్ల జంపా, తూర్పాటి రవి, కర్నె నాగరాజు, గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డ టీఆర్ఎస్ నేతలు

- ఎల్ఆర్ఎస్ వసూలు అక్రమం
- చెప్పేది ఒకటి చేసేది ఒకటి కాంగ్రెస్ నీతి...
- మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు ధ్వజం...

**మిర్యాలగూడ, మార్చి 6 (నినాదం న్యూస్)**
ఎల్ఆర్ఎస్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల కోట్ల దోపిడీకి సిద్ధమైందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్ఆర్ఎస్ వసూళ్లపై నిరసన గా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ల పిలుపుమేరకు బుధవారం నాడు ఆర్డీవో కార్యాలయం ముందు పట్టణ పార్టీ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన చేపట్టిన నిరసన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలుకు నిర్ణయం తీసుకుందో దానికి నిరసనగా మరియు సాగర్ ఎడమ కాలువకు ఇప్పటివరకు నీళ్లు ఇవ్వనందుకు, అదేవిధంగా జీ.వో నెంబర్: 58 %డ% 59 ద్వారా ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పరచుకొని నివసిస్తున్న పేద ప్రజల క్రమబద్ధీకరణ కార్యక్రమం ఏదైతే ఉందో దాన్ని కొనసాగించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ నాటి నుండి గత సంవత్సరం డిసెంబర్ వరకు త్రాగు సాగునీటికి, విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాలు లేకుండా పరిపాలించిన బారస ప్రభుత్వ పనితీరును ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకోవాలని భాస్కర్ రావు పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై ధర్నా కార్యక్రమంలో పాల్గొని వారి నిరసన వ్యక్తపరిచారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో డీఏవో కి వినతి పత్రం అందించారు .ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాలగూడ మండల ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, జడ్పిటిసి కుర్ర సేవియా నాయక్, నల్గొండ జిల్లా జడ్పీ కోఆప్షన్ మెంబర్ మోసీన్ అలీ, అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల



బాబయ్య ,మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్ష , కార్యదర్శులు పెండ్యాల పద్మ, కొదాటి రమా, రాఖీ పెరుమళ్ల, అన్ని గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పట్టణ మరియు అన్ని మండలాలలో అన్ని విభాగాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న తునికి బోనస్ వెంటనే చెల్లించాలి

- తునికాకు కొమ్మ కొట్టే పని వెంటనే పూర్తి చేయాలి
- తునికి ఆకు యూనిట్లకు కాంట్రాక్టర్లను పిలిచి వెంటనే టెండర్లు పూర్తి చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)
పెండింగ్ లో ఉన్న బోనస్సు పూర్తిస్థాయిలో లబ్ధిదారుల అకౌంట్లో వేయాలని అదేవిధంగా కొమ్మగొట్టే పనిని వెంటనే పూర్తి చేయాలని మరియు తునికాకు యూనిట్లకు కాంట్రాక్టర్లను పిలిచి టెండర్లు పూర్తి చేయాలని, తెలంగాణ ఆదివాసిక గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున జిల్లా అటవీశాఖ కార్యాలయంలో సూపర్డెంట్ కి వినతి పత్రం అందజేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం పోరాట ఫలితంగా 2016 నుండి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న తునకాకు బోనస్ 200 కోట్లు విడుదల చేశారని అన్నారు, ఇంకా 400 కోట్లు పెండింగ్లో ఉంచడం మూలంగా పూర్తిస్థాయిలో తునికాకు సేకరణ దారులకు వారి



అకౌంట్లో పెండింగ్ బోనస్ చేరలేదని అన్నారు, వెంటనే లబ్ధిదారుల అకౌంట్లో గాని నేరుగా గాని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా తునికాకు లబ్ధిదారుల లిస్టు పైకి సీసీఎఫ్ కు పంపించడంలో ఏమైనా లోపం జరుగుతే, మళ్లీ కిందిస్థాయి అధికారులైన రేంజర్ బీట్ ఆఫీసర్లకు మళ్ళీ లబ్ధిదారుల లిస్టు తయారుచేసి పైకి పంపించాలని ఆదేశాలు జారీ చేయాలని వారు కోరినట్లు తెలియజేశారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వ్యవసాయం పంట తర్వాత తునికాకు పంట రెండవ ఆదాయ వనరుగా ఉందని అనేకమంది గిరిజనులు గిరిజనేతరులు తునికాకు సేకరణ చేసి లబ్ధి పొందుతారని ఇంత ప్రాధాన్యత ఉన్నప్పటికీ కొమ్ముకొట్టే పని (ప్రూనింగ్) చేయడంలో అటవీశాఖ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉందని వెంటనే ప్రూనింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఈ జిల్లాలో మొత్తం 29 యూనిట్లకు కేవలం మూడు యూనిట్లు(నీలంపల్లి,శింగపల్లి,పంకెన) మాత్రమే టెండర్లు పూర్తి చేశారని మిగతా 26 యూనిట్లకు కాంట్రాక్టర్లను పిలిచి టెండర్లు ఇవ్వాలని కాంట్రాక్టర్లు ముందుకు రాని యెడల ప్రభుత్వమే బాధ్యత తీసుకొని తునికాకు సేకరణ దారులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మేకల రాజు తదితరులు ఉన్నారు.

## చిట్యాల సిఐగా బాధ్యతలు చేపట్టిన మల్లేష్ యాదవ్

- సీఐని కలిసిన ఎస్ఐలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**



చిట్యాల సీఐగా మల్లేష్ యాదవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ వేణు చందర్ ను బదిలీ చేస్తూ చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ ను నియమించారు. ఈ మేరకు ఆయన చిట్యాల సర్కిల్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ మల్లేష్ ను చిట్యాల ఎస్సై రమేష్, మొగుళ్లపల్లి ఎస్సై మాధవ్ గౌడ్, టేకుమట్ల ఎస్ఐ సుధాకర్, రేగొండ ఎస్సై రవికుమార్, ఘన్ పూ ర్ ఎస్సై సాంబమూర్తిలు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్‌ను మొట్టమొదటిగా వర్ధన్నపేటలో ఏర్పాటు

**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సౌకర్యం కోసం, వారి యొక్క సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం, లో వెసులుబాటు లేనందున తెలంగాణ రాష్ట్రంలోనే ప్రప్రదంగా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ ను వర్ధన్నపేట నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఎలాంటి ఆపద, సమస్య లు, ఎదురైనా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 ద్వారా ఎలాంటి ఫిర్యాదులైన, సూచనలు, అయినా చేసుకొనుటకు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఈ నెంబర్ తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్కం ట్రాన్స్‌కో క్రీడలు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**
రాష్ట్రస్థాయి ఇంటర్ సర్కిల్ ట్రాన్స్ కో డిస్కం క్రీడా పోటీల్లో అథ్లెటిక్స్ లో ఓవరాల్ ఛాంపియన్ నిజామాబాద్ జిల్లా, ఫుట్ బాల్ లో ప్రథమ బహుమతి గా, మహబూబ్ నగర్ జిల్లా రన్నరప్ గా నిజామాబాద్ జిల్లా నిలిచాయి. క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీ.అశోక్ కుమార్, ఇంచార్జ్ డైరెక్టర్ హెచ్ఆర్డి టీఎస్ ఎన్పీడీసీఎల్ వరంగల్ లు హాజరై మాట్లాడుతూ క్రీడలు మనిషికి ఎంతో అవసరమన్నారు. ఉద్యోగంలో ప్రతిరోజు కూడా పని ఒత్తిడితో అలసిపోయి మూడు రోజుల పాటు ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపే అవకాశం మన ఉద్యోగులకు కల్పించిన సిఎండి పిఎస్ ఎన్పీడీసీఎల్ కే. వరుణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినిత్యం కూడా వ్యాయామం క్రీడలు మనిషి దృఢంగా ఉండడానికి, పని ఒత్తిడి తగ్గడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఆర్ రవీందర్ ఎస్ ఈ ఆపరేషన్ నిజామాబాద్, సూర్య నారాయణ ఎస్సీ ట్రాన్స్కో, స్పోర్ట్స్ సెక్రటరీ ఏ గోపి, కోశాధికారి ఉత్తమ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట రాజశేఖర్, సీనియర్ జాతీయ కబడి క్రీడాకారుడు గంగారాం నాయక్ ,బి సురేష్ కుమార్,. మూర్తి ,దినేష్, అనిల్ ,డీఈ లు వెంకటరమణ, ఎం శ్రీనివాసరావు, రాజేశ్వరరావు ఉత్తం జాడే, విక్రమ్ ఏ డీ ఈ లు వీరేశం, లింబద్రి. రిఫ్రీస్ గా దుర్గా దాస్, నాగరాజ్ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**
ప్రస్తుత సమాజంలో మీడియా రంగంలో పురుషులతో సమానంగా మహిళా జర్నలిస్టులు పోటీ పడుతుండటం విశేషమని నగర మేయర్ నీతూ కిరణ్ కొనియాడారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మేయర్ నీతూ కిరణ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి హాజర య్యారు.మహిళా జర్నలిస్టుల తో కలిసి క్యారం ఆడారు.వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టులు యాంకర్లు సబ్ ఎడిటర్లను ఘనంగా సన్మానించారు. మహిళా జర్నలిస్టుల ఆధ్వర్యంలో అతిథులను సన్మానించారు. ఎంతో మంది శ్రమిస్తేనే ఒక వార్త ఒక కథనం ప్రజల్లోకి వెళ్తుందని వివరించారు.అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు మీడియా రంగంలోనూ రాణించాలని మేయర్ పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేది ఒక్క మీడియా తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు.కులం కంటే కలం గొప్పదని జర్నలిస్టులు రాసే ప్రతివార్త సమాజానికి ఒక మంచి సందేశంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్, కోశాధికారి సందీప్, నిర్వహణ కార్యదర్శి మోహన్, కమిటీ ప్రతినిధులు జెట్టి గోవింద్ రాజు, ప్రసాద్,రవి చరణ్, సుదర్శన్,ప్రీతం, అహ్మద్ లతో పాటు సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ఇద్దరిపై మాల్ ప్రాక్టీస్ కేసు

- 627మంది గైర్హాజరు

నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)
మొదటి సంవత్సరం గణితం 1బి, జూలజీ, హిస్టరీ పరీక్షల్లో జిల్లాలో ఇద్దరి పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాగా, 627 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్ హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ తెలిపారు. నిజామాబాద్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఒక విద్యార్థినీ, వర్ని మోడల్ స్కూల్ కళాశాలలో ఓ విద్యార్థి చీటీలు రాస్తూండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ లు పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలిపారు. జిల్లాలో ఈరోజు 96.4 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 45 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 7 గురు విద్యార్థుల పై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ తెలిపారు.

## ఎన్‌జీఎస్‌లో అట్టహాసంగా ప్రారంభమైన వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**
నగరంలోని దాస్ నగర్ లోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలు బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ను పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీదేవిలు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్ ప్రిన్సిపల్ శ్రీదేవిలు వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన ఉద్దేశించి మాట్లాడుతూ నర్సరీ నుండి తొమ్మిదవ తరగతి వరకు గల విద్యార్థులు సైన్స్ ఈవీఎస్ సోషల్ మ్యాథమెటిక్స్ అంశాలలో ప్రాజెక్ట్ మోడల్స్ సుమారు 300 లకు పైగా ప్రదర్శించారని వారు పేర్కొన్నారు. తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం నిర్వహించే కల్చర్ స్పోర్ట్స్ ఈవెంట్స్ తో పాటు సైన్స్ ఫెయిర్ ను నిర్వహించడం పరిపాటిగా మారిందని తమ పాఠశాలను విద్యార్థులు ప్రతి ఒక్కరు అన్ని అంశాలలో ప్రాతినిధ్యం వహించి వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ఉద్దేశంతో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించామని వారు తెలిపారు.
ఈ ప్రదర్శనను విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనను వీక్షించారు. ముఖ్యంగా నర్సరీ నుండి ప్రైమరీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సోలార్ సిస్టం, మ్యాథమెటిక్స్ ట్రిక్స్, వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సైన్స్ ఫెయిర్ ప్రదర్శన రెండు రోజులు తమ పాఠశాలలో నిర్వహించనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ లత వైస్ ప్రిన్సిపల్ సరిత ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల ఆదేశాల మేరకు ధర్నా చౌక్ లో ఎల్ఆర్ఎస్ ఉచితంగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో 25.44 లక్షల మంది ఎల్లారీస్ దరఖాస్తుదారుల నుంచి రూ.20వేల కోట్లు వసూలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుందని ఆరోపించారు. ప్రజల దగ్గర నుంచి ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండానే రెగ్యులరైజ్ చేస్తామన్న హామీకి కట్టుబడి ఉండాలన్నారు. ఎన్నికల ముందు చెప్పిన మాటలు కాంగ్రెస్ నేతలు ప్రస్తుతం మంత్రులుగా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరెంటు కోతలు మొదలయ్యాయని, రైతులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడమే కాకుండా ఫ్రీ బస్సులు పెట్టి ఎక్కువ బస్సులు నడపకుండా మహిళల మధ్య గొడవలకు దారి



తీస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని లేని పక్షంలో ఈనెల 7న జిల్లా కలెక్టర్ ఆర్డీవోలకు వినతి పత్రాలను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు,కార్యదర్శి ఎనగందుల మురళి,మీర్ మాజాజ్ అలీ, ప్రభాకర్ రెడ్డి,దండు శేఖర్, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సుదాం రవి చందర్,ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో పన్నుల వసూళ్లు 100% పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**
జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్యపరమైన ఆస్తులకు సంబంధించిన పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్నిమున్సిపాలిటీల్లో వాణిజ్య భవనాలు, ఆస్తులను గుర్తించి పన్నుల వసూళ్లు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో అలసత్వం వహించవద్దని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి లభ్యతను నిర్ధారించుకుని అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, మున్సిపాలిటీలలో బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రదేశాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పార్కుల్లో పక్షులు, ఇతర మూగ జీవుల కోసం నీటి కుంటల ఏర్పాట్లు



చేయాలని సూచించారు. నర్సరీలలో లక్ష్యానికి తగ్గట్లుగా మొక్కల లభ్యతను ఏర్పాటు చేయాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు మున్సిపాలిటి వార్డుల్లో ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో వనపర్తి మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్ సహా పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల కమిషనర్లు, డీఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

## కనీస వేతన చట్టం అమలు చేయాలి

- వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. యాకూబ్



**తొర్రూరు, మార్చి 6 (నినాదం న్యూస్)**
ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుండి 200 రోజులకు పెంచి కనీస వేతన చట్ట ప్రకారం ఉపాధి హామీ కూలీలకు వేతనాలు అందజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గుర్తూరు కంటాయపాలెం గ్రామాలలో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి యాకూబ్ పరిశీలించి సదుపాయాల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ ఎండాకాల అలవెన్స్ కింద మార్చి ఏప్రిల్ మే నెలలో ఉపాధి హామీ కూలీలకు వేతనాన్ని పెంచి ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ యంత్రాలు పెరగడం వల్ల కూలీలకు ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం కింద ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచలేని ఎడల నిరుద్యోగ భృతి ప్రభుత్వం అందజేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులను పట్టణాలలో కూడా వర్తింపజేయాలని అన్నారు. 60 సంవత్సరాలు దాటిన భూమి లేని నిరుపేద ఉపాధి హామీ కూలీలకు 5 వేల రూపాయల పెన్షన్ అందజేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలు పెన్షన్ ఎడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

## పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించండి




**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**
ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు ఉద పెడుతూ ప్రభు పేద బలహీన వర్గాలైన కార్మికుల పట్ల ప్రభుత్వం అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి 25 రూపాయల స్లాబ్ రేటు ఇవ్వాలని, నిత్యవసర వస్తువులు, వంటగ్యాస్, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఏజెన్సీల అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్ ఏవో కి వినతిపత్రం అందించారు. ఈనెల 12వ తేదీ వరకు బిల్లులు చెల్లించని ఎడల 13వ తేదీ నుండి సమ్మెకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయమ్మ, చక్రపాణి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి నర్సింగరావు, నాయకులు పి. హనుమాన్లు, నాగలక్ష్మి స్రవంతి బాలరాజ్ గంగాధర్ విజయలక్ష్మి నరేష్ మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్సింగ్ సమావేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 6 (నినాదం న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని రైతువేదిక లో వీడియో కాన్ఫరెన్సింగ్ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ఈ నేపథ్యంలోనే రైతు నేస్తం పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో వినూత్న కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారని, ఇందులో భాగంగా రాష్ట్రంలోని రైతు వేదికల్లో దృశ్యశ్రవణ (వీడియో కాన్ఫరెన్సింగ్) సేవలను రైతునేస్తం పేరిట సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బుధవారం సచివాలయం నుంచి ప్రారంభించారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలు ఉన్నాయి. వీటిలో రియల్ టైమ్ సొల్యూషన్ త్రూ డిజిటల్ ప్లాట్‌ఫాం ప్రాజెక్టు కింద ప్రయోగాత్మకంగా మొదటి విడత 110 కేంద్రాల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు.తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ దీనికి పరికరాలు సమకూర్చింది. టీఫైబర్, బీఎస్ఎన్ఎల్ లు కనెక్టివిటీ కేబుల్ నెట్‌వర్క్‌ను సమకూర్చాయి.వచ్చే ఉగాది నాటికి మిగిలిన అన్ని రైతువేదికల్లో ఈ వ్యవస్థను అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష, పరస్పర విషయ మార్పిడికి జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా రైతువేదికలకు లింక్ చేస్తారని సీఎం తెలిపారు. శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చిస్తారన్నారు. డిజిటల్ సేవలలో భాగంగా శాస్త్రవేత్తలు, నిపుణులు ఎల్లపుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. రైతు వేదికల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం రైతులకు నేరుగా ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్



అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, మండల, గ్రామ పార్టీ నాయకులు స్థానిక మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్, రైతు సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వొడితల ప్రణవ్

**జమ్మికుంట, మార్చి 6 (నినాదం న్యూస్)**
రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీతోనే భవిష్యత్తు ఉంటుందని మండలం అభివృద్ధి చెందాలన్న గ్రామాలకు నిధులు రావాలన్నా ప్రజలకు ఇచ్చిన హామీలు మేము నెరవేర్చాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్మి టిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు టిఆర్ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ ఎక్కటి సంజీవరెడ్డి బిజెపి నాయకులు మహిపాల్ యాదవ్ తమ అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న నాయకులందరూ కూడా క్రమశిక్షణతో సీనియర్ జూనియర్ అన్న బేధాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క



కార్యకర్త నాయకులు కలిసి పనిచేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీని చూపించాలని అందులో హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లంతకుంట మండలం నుండి అత్యధిక మెజార్టీ చూపించి మీ సత్తా ఏమిటో నిరూపించాలని ఆయన నాయకులకు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ పదవితో పాటు గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు. పార్టీలో అందరూ సమానమే అని ఒంటెద్దు పోకడలకు పోవద్దని ఎంపీ సీటు గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని ఆయన మరోసారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీల నుండి వచ్చిన నాయకులను అక్కున చేర్చుకోవడం వల్ల ఆ పార్టీలు బలహీనపడతాయని అందుకొరకే కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానం తో ఎవరు వచ్చినా వారిని పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పాతర్ల పెల్లి ఎంపిటిసి ఎక్కటి సంజీవరెడ్డి బిజెపి నాయకులు మహిపాల్ యాదవ్ పాతర్లపల్లి మాజీ సర్పంచ్ బైరెడ్డి రాజిరెడ్డి ఉపసర్పంచ్ పుట్ట స్వరూప సది తో పాటు కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి ఇంగిలే రామారావు వంగ రామకృష్ణ కనుమల సంపత్ కనుమల రామకృష్ణ ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ ఆధాయం పెంచేందుకు ప్రత్యేక చర్యలు

- నగర మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, మార్చి 6 (నినాదం న్యూస్)**
కరీంనగర్ నగరపాలక సంస్థలో బడ్జెట్, సాధారణ సర్వ సభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. మేయర్ యాదగిరి సునీల్ రావు అద్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ మరియు 2023-24 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ ను పాలకవర్గ సభ్యుల సమక్షంలో ప్రవేశ పెట్టారు. నగరపాలక సంస్థ చట్టం 2019 సెక్షన్ 107,108 ప్రకారం మేయర్ యాదగిరి సునీల్ రావు అద్యక్షతన, కమీషనర్ బోనగిరి శ్రీనివాస్ సమక్షంలో 577 కోట్ల 52 లక్షల, 53 వేల అంచనా బడ్జెట్ పద్దలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి... వివిధ పద్దుల కింద కేటాయించిన బడ్జెట్ అంచనాల పై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. నగరపాలక సంస్థ సొంత ఆదాయ వనరులు, స్టేట్ మాచింగ్ గ్రాంట్, 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి పొరుగు సేవల ఉద్యోగుల జీతాలు, పారిశుధ్య నిర్వాహణా, రుణ వాయిదాల చెల్లినించి సునీల్ రావు అద్యక్షతన 6 ఎజెండా అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. జిరో అవర్ లో పాలకవర్గ సభ్యులు నగరంలోని పలు డివిజన్ లలో ప్రజా సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. పెండింగ్ అభివృద్ధి పనుల పై సుదీర్గంగా చర్చించారు. ముఖ్యంగా నగరపాలక సంస్థ త్రాగు నీటి అంశం పై మేయర్ సభా అధ్యక్షులు యాదగిరి సునీల్ రావు మానేరు జలాశయంలో ప్రభుత్వం గతంలో ఇచ్చిన జీవో ప్రకారం 10 టీఎంసీల తగ్గకుండా కెపాసిటీ పాటించాలని ప్రవేశ పెట్టిన ప్రపోజల్ కు పాలకవర్గ సభ్యులు ఏక పక్షంగా తీర్మాణం తెలిపారు. ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందిస్తారన్నారని. నగరంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా దశల వారిగా పరిష్కరిస్తూ,మా పాలకవర్గం కరీంనగర్ నగరాన్ని గొప్పగా తీర్చిదిద్దే దిశగా పని చేస్తుందని తెలిపారు. నగరంలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులన్ని మా పాలకవర్గం ఆయాంలో పూర్తి చేసి... ప్రజలకు సరైన మౌలిక వసతులు కల్పించి నగరాన్ని గొప్ప నగరంగా మార్చుతామని తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశంలో పాలకవర్గం సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం



**వెల్గటూర్, మార్చి 9 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని అమరేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం శివ పార్వతుల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.అమరేశ్వర ఆలయంలో పార్వతీ పరమేశ్వరులను పట్టు వస్త్రాలు,వివిధ రకాల ఆభరనాలు,పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.అశేష భక్తుల మధ్య శివ పార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.వేద పండితుల ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి,కళ్యాణ ఉత్సవాన్ని,శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కళ్యాణం అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సాయంత్రం గ్రామంలోని పుర వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా..

- ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్...

**జమ్మికుంట, మార్చి 6 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ బుధవారం ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని వావిలాల, పెద్ద%శీ%పల్లె, జగ్గయ్యపల్లి, పాపక్కపల్లె శంభునిపల్లె తనుగుల, నాగంపేట్, కోరపల్లి,వెంకటేశ్వరపల్లి, గ్రామాలలో జిల్లా పరిషత్ నిధుల నుండి ఒక్కొక్క గ్రామానికి ఒక లక్ష రూపాయలు చొప్పున కేటాయించి ఆయా గ్రామాలలో ఇదువరకే ఐమాక్స్ లైట్లు నిర్మాణం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఇవే కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని వారు గుర్తు చేశారు.జమ్మికుంట మండలాన్ని అభివృద్ధి దశలో నడిపించడంలో తన వంతు కృషి చేస్తున్నానని వారు గుర్తు చేశారు.ఈ నిధులే కాకుండా ఇతరత్రా నిధులు కూడా తీసుకువచ్చి జమ్మికుంట మండలాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన హామీ



ఇచ్చారు. అభివృద్ధిలో భాగంగా ఆయా గ్రామాలకు అత్యవసర నిధులు అవసరం ఉన్నట్టయితే మా దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ సర్పంచ్ ఆకినపల్లి సుజాత భద్రయ్య,మాజీ ఉప సర్పంచ్ లింగంపల్లి రవీందర్రావు,మాజీ సర్పంచులు దేవేందర్ రావు,యామ రవీందర్,సుంకరి శ్రీనివాస్, కిషన్ రావు, పంచాయతీ కార్యదర్శి కిషన్, కారాబర్ స్వామి,రాజు అరవింద్ ,క్రాంతి, శివ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తాగునీటి అవసరాలు తీర్చండి



**కరీంనగర్, మార్చి 6 (నినాదం న్యూస్)**
కరీంనగర్ నగర సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, రాబోయే వేసవినీ దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఇబ్బందులు లేకుండా తక్షణం చర్యలు చేపట్టాలని బిజెపి ఒకటవ డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ కోరారు. బుధవారం కరీంనగర్లో నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం ఈ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానంగా తీగల గుట్టపల్లి గ్రామపంచాయతీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై నాలుగు సంవత్సరాలైనా నేటికీ డివిజన్ ప్రజలకు తాగునీరు అందలేని దయనీయ పరిస్థితి ఉందన్నారు. ప్రధానంగా డివిజన్లోని సరస్వతి నగర్ త్రాగునీటి సమస్య ఇబ్బందికరంగా మారిందని,. గత నాలుగు సంవత్సరాలుగా తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా ప్రతి వేసవికాలంలో ప్రజలకు మంచినీటిని అందించడం జరుగుతుందిని తెలిపారు. డివిజన్లో ఇంతవరకు పైప్ లైన్ పనులు ఇంకా పూర్తి చేయలేదని, పైప్ లైన్ పూర్తిచేసిన వీధులలో కనీసం తాగునీరును అందించడం లేదన్నారు. గతంలో 24 గంటలు మంచినీటిని ఇస్తామని చెప్పిన నేటి కి ఆ హామీని నిలబెట్టుకోలేకపోయారని, ఒకటో డివిజన్లో ఒక గంట కూడా తాగునీటిని ఇచ్చే పరిస్థితిలో నగరపాలక సంస్థ లేదని , కనీసం ఇప్పటికైనా పైపులైను డివిజన్లో పూర్తి చేసి ఈ వేసవి కాలం లోపు ప్రజలకు మంచినీటి కష్టాలు లేకుండా చేయాలని ఆయన కోరారు. పలుమార్లు ఈ విషయాన్ని మున్సిపల్ దృష్టికి జిల్లా కలెక్టర్ కు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు విన్నవించి వినతి పత్రం కూడా అందించడం జరిగిందన్నారు . తక్షణం ఈ విషయంలో స్పందించి, డివిజన్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ కోరారు.

## కమనీయం కడురమణీయం శివపార్వతుల కళ్యాణం

**జమ్మికుంట, మార్చి 6(నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట శ్రీ మహాదేవ లింగేశ్వరస్వామి దేవాలయంలో మహ శివరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా శివపార్వతుల కళ్యాణం కమనీయం రమనీయంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగగా వీక్షించారు. భక్తులు స్వామివారికి పూజలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ప్రధాన వీధుల గుండా రథోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్



చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సతీమణి రాధిక,కుమారుడు అభినయ్ రావు,కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ దంపతులు, పంజాల అనిల్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌కు నిరసనగా బిఆర్ఎస్ ధర్నా



**కరీంనగర్, మార్చి 6 (నినాదం న్యూస్)**
మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలోని పల్లెమీద చౌరస్తా లో ఎల్ఆర్ఎస్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణికి నిరసనగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధర్నా కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు ఈ ధర్నా కార్యక్రమం లో నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, సింగల్ విండో చైర్మన్ లు, సర్పంచులు, ఎంపిటిసిలు, అనుబంధం సంఘాల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన ప్రణవ్

- బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

**జమ్మికుంట, మార్చి 6 (నినాదం న్యూస్)**
ఇల్లంతకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన సాదిరేవు మదనయ్య అనే వ్యక్తి మోకాలి శాస్త్ర చికిత్స నిమిత్తం బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో 150,000/- రూపాయల ఎల్ ఓ సి ని మధునయ్య కుటుంబానికి అందచేసిన హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆ కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు లక్ష 50 వేల రూపాయల ఎల్ఓసి ని వారికి అందజేయడం జరిగిందని కష్టాల్లో ఉన్న వారిని ప్రభుత్వం



ఆదుకుంటుందని భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా చికిత్స చేయించుకోవాలని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.

## నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

**జమ్మికుంట, మార్చి 6 (నినాదం న్యూస్)**
వీణవంక ఎమ్మార్వో కార్యాలయములో ధరణి ఆపరేటర్ గా గతములో పని చేసిన కె.అరుణ్ చౌదరి తన తెలివితేటలతో తనది కానీ భూమిని అక్రమంగా మరొకరికి పట్టా చేసిన విషయంలో అతనిపై కేసు నమోదు చేసినట్లు వీణవంక ఎస్సై బి వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వివరాలు వెల్లడిస్తూ గతంలో ధరణి ఆపరేటర్ గా పనిచేసిన కే అరుణ్ చౌదరి తో పాటు అతనికి సహకరించిన సుకాసి సురేష్,నీల పూర్ణ చందర్ మహ్మద్ అక్బర్ లు కుమ్మక్కై వీణవంక గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 1224/ఏ గల దానిలో 6 గుంటలు, సర్వే నెంబర్ 1230/2/1 గల దానిలో 16 గుంటల భూమిని అసలు పట్టాదారు అయిన రామిడి శివప్రియకు తెలియకుండా సుకాశి సురేష్ అనే వ్యక్తికి పట్టా చేశారని ఎమ్మార్వో తిరుమల రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రామిడి శివ ప్రియ అమెరికాలో ఉండగానే, ఆమె ఫొటో ద్వారా ఫొటో తీసి, సంతకమును వారే పెట్టి, అప్పటి యం.ఆర్.ఓ. ఎన్నికల విధులలో తీరిక లేకుండా ఉన్న సమయములో సుకసి సురేష్ కు పట్టా చేసినారని, ప్రభుత్వాన్ని, యం.ఆర్.ఓ ని మోసము చేసినారని యం.ఆర్.ఓ తిరుమల రావు ఫిర్యాదు చేయగా నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ ఫీజుకు వ్యతిరేకంగా టిఆర్ఎస్ నిరసన

**జగిత్యాల, మార్చి 6 (నినాదం న్యూస్)**
ఎల్ ఆర్ ఎస్ ఫీజుకు వ్యతిరేకంగా ఆ పార్టీ పిలుపు మేరకు బుధవారం నాడు జగిత్యాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఆఫీసు ఎదుట బైఠాయించి నిరసనగా కార్యక్రమంను నిర్వహించారు. జగిత్యాల టౌన్ లో దాదాపు 8000 పైగా దరఖాస్తులు క్రమబద్ధీకరణ కొరకు పెండింగ్ లో ఉన్నాయని, కాంగ్రెస్ ఎన్నికల హామీలో భాగంగా ఉచిత ఎల్ ఆర్ ఎస్ అమలు చేయాలని,లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని,మాస్టర్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ




సందర్భంగా పలువురు నాయకులు ఎల్ ఆర్ ఎస్ ఫీజు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నిక



**వెల్గటూర్, మార్చి 6 (నినాదం న్యూస్)**
తెలంగాణ మాదిగ మహా దండు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుని ఎన్నిక బుధవారం జరిగింది. మండలంలోని కిషన్ రావు పేట లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం వద్ద రాష్ట్ర మాదిగ మహా దండు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుషనపల్లి దుర్గయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా పైడిపల్లి గ్రామానికి చెందిన బరిగెల సురేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ... మాదిగల సంక్షేమానికి రాష్ట్ర,జిల్లా,సీనియర్ నాయకుల సహకారంతో కృషి చేస్తానని,తన ఎన్నిక పట్ల అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. నియామక పత్రాన్ని రాష్ట్ర నాయకులు సురేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లయ్య,లింగయ్య,మల్లేష్, రాములు,రాజ్ కుమార్,అశోక్,వంశీ,రమేష్ పాల్గొన్నారు.

## తాండ్ర మహేష్‌ను పరమర్శించిన పురమళ్ళ శ్రీనివాస్

**కరీంనగర్, మార్చి 6 (నినాదం న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామం తాండ్ర మహేష్ సతీమణి అనరోగ్యం తో మారనిచడం జరిగింది. కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పూరమల్ల శ్రీనివాస్, తాండ్ర మహేష్ని పరమర్షిచారు వారి కుటుంబ సబ్యులకు తానా ప్రగాడ సానుభూతిని తెలిపి తాన వంతు, క్వింటాలు బీయ్యం అదిచాడం జరిగింది. ఇంధులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడూరి శ్రీనివాస్ గౌడ్, బద్దిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని గణేష్, ఉపాధ్యక్షుడు ఆరెపల్లి రవీంధర్, పార్టీ కార్యకర్తలు పాల్గోనడం జరిగింది.

# పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సంజీవని సేవలు

- సంజీవని ఆధ్వర్యంలో నేడు మహిళలకు ఉచిత పరీక్షలు కన్సల్టేషన్
- మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అనిత ప్రణీత

**జమ్మికుంట, మార్చి 6 (నినాదం న్యూస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు మహిళలకు ఉచిత కన్సల్టేషన్ పరీక్షలు నిర్వహిస్తూ వారికి మందులు కూడా అందజేస్తామని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మహిళా డాక్టర్లు ఊడుగుల అనిత ముషం ప్రణీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 శుక్రవారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఒకరోజు ముందుగానే గురువారం రోజున మహిళలకు ఉచిత రక్త పరీక్షలు షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అంతేకాకుండా మహిళలకు ఉచిత మందులు కూడా పంపిణీ చేస్తున్నామని వారు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా మహిళలు హాజరై ఈ సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. గతంలో కూడా సందర్భం ఏదైనా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంలో సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది వైద్యులు ముందు ఉంటారని గతంలో కూడా ఎన్నో క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలతో పాటు లక్షల రూపాయల విలువ చేసే మందులను కూడా మా హాస్పిటల్ నుండి అందించడం జరిగిందని వారు అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం సంజీవని హాస్పిటల్ అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తుందని హనుమకొండ కరీంనగర్ వరంగల్ లాంటి నగరాల్లో ఉన్న హాస్పిటల్స్ కు దీటుగా సంజీవనిలో సేవలు అందిస్తున్నామని 24 గంటల వైద్య సేవలతో పాటు అంబులెన్స్ సౌకర్యం కూడా ఉందని వారు తెలిపారు. సంతానం లేని వారికి కూడా మా వద్ద ప్రత్యేక చికిత్స ఉందని అన్ని విభాగాల డాక్టర్లు సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో




అందుబాటులో ఉంటారని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు ఊడుగుల సురేష్ డాక్టర్ ముషం సురేష్ డాక్టర్ కిషోర్ కామిశెట్టి తోపాటు ఆస్పటల్ అడ్మినిస్ట్రేటర్ పడాల కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇండ్లస్థలాలు ఇస్తాం

### హెచ్ యుజే డైరీ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 6 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇండ్లు లేదా ఇండ్లస్థలాలు ఇస్తామని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం చూపించనున్నదని చెప్పారు. హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్యూజే –టీడబ్ల్యూజేఎఫ్) డైరీని బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లో సంఘం నేతలతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్యూజే కార్యవర్గానికి, సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు జర్నలిస్టులు సహకారం అందించాలని కోరారు. ఇండ్లు, ఇండ్లస్థలాలు, ఇతర జర్నలిస్టుల సమస్యలను హెచ్యూజే నేతలు మంత్రి దృష్టికి తీసుకుపోయారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారం ప్రాధాన్యత అంశంగా ఉందని మంత్రి చెప్పారు. జర్నలిస్టులను సీనియార్టీను బట్టి వారిని కేటగిరిలు ఏర్పాటు చేసి, అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ప్రభుత్వం దృష్టిలో అన్ని జర్నలిస్టు సంఘాలు సమానమేనని వివరించారు. కార్యక్రమంలో హెచ్యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, బి.జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, ట్రెజరర్ రాజశేఖర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాధిక, రాష్ట్ర నాయకులు రామకృష్ణ, హెచ్యూజే ఉపాధ్యక్షులు బి.దామోదర్, నాగవాణి, రమేష్, వీరేష్, విజయ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ కోసం జియోతో జతకట్టిన ఎంఎస్ ధోని

టాటా ఐపీఎల్ 2024 సీజన్ అందించే క్రికెట్ విందును ఆస్వాదించేందుకు అభిమానులు సిద్ధమవుతున్న నేపథ్యంలో జియో సినిమా దీన్ని మరో ఉత్తేజకరమైన ఎడిషన్‌గా మార్చేందుకు తన ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్‌లో రెండు సినిమాలు ఉండగా మొదటి దానిలో ఎంఎస్ ధోని ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఈ మూడు వాణిజ్య ప్రచార చిత్రాలు టాటా ఐపీఎల్‌ను డిజిటల్‌లో వీక్షించ వచ్చు. గత సీజన్‌లో జియో సినిమాలో రికార్డు స్థాయిలో 449 మిలియన్ల మంది వీక్షించిన టాటా ఐపీఎల్‌తో పాటు డిజిటల్‌లో క్రీడల ప్రత్యక్ష ప్రసారాలను చూడాలని కోరుకుంటున్న వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ఈ క్యాంపెయిన్‌ను రూపొందించారు. కాగా, ది స్క్రిప్ట్ రూమ్ అందించిన కాన్సెప్ట్‌కు ఎర్లీ మ్యాన్ ఫిల్మ్స్ చిత్రరూపాన్ని ఇచ్చింది. ఇందులో ఎంఎస్ ధోని తాత, మనవడిగా ద్విపాత్రల్లో కనిపిస్తారు. ఇది ఒక సరదా కథనాన్ని కలిగి ఉంటుంది. తన ఫోన్ స్క్రీన్‌పై మనవడు టాటా ఐపీఎల్ మ్యాచ్‌ను తదేకంగా వీక్షిస్తూ ఉంటాడు. తాత కూడా తన ఫోన్‌లో అదే మ్యాచ్‌ని చూస్తూ ఉంటాడు. అదే సమయంలో తాత తన ఛాతీలో అసౌకర్యంగా ఉన్నట్లు కనిపిస్తాడు. అంబులెన్స్‌లో ఆసుపత్రికి వెళుతున్న సమయంలో అక్కడి మెడికల్ అటెండెంట్ కూడా తన ఫోన్‌లో ఆటను చూస్తూ ఉంటాడు. తాతామనవళ్లు నవ్వుకుంటూ వ్యాన్ వెనుక భాగంలో హాయిగా కూర్చుని మ్యాచ్ చూస్తూ ఉంటారు. తాత తేగడంతో కథనంలో మార్పు వస్తుంది. ఆయనకు అసౌకర్యం కేవలం గ్యాస్‌తోనే వచ్చిందని గుర్తిస్తారు. అప్పుడే మ్యాచ్‌లో ఆటగాడు ఒక సిక్సర్ కొడతాడు. దీంతో ఆ చిత్రానికి తెరపడుతుంది. ఈ క్యాంపెయిన్ టీవీ, డిజిటల్, సోషల్ మీడియాతో పాటు ప్రింట్‌లో త్వరలో అందుబాటులోకి రానుంది. అయితే, జియో సినిమా క్రియేటివ్ మార్కెటింగ్ హెడ్ షగున్ సెడా మాట్లాడుతూ.. ఈ క్యాంపెయిన్ ఇటీవలి కాలంలో వీక్షకుల మధ్య మనం చూసిన అతి పెద్ద వినియోగ మార్పుకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఎందుకంటే వారు తమ రోజు వారీ లైవ్ స్పోర్ట్స్ యాక్షన్‌ను వీక్షించేందుకు సంప్రదాయ విధానాల నుంచి డిజిటల్‌కి మారారని పేర్కొన్నారు.జియో సినిమా ప్రపంచంలోనే అతిపెద్ద టీ20 టోర్నమెంట్‌ను సరసమైన ధరలో అందుబాటులోకి తీసుకురావడంతో పాటు భాష పరమైన అడ్డంకులు లేకుండా ప్రసారం చేస్తుంది. యాక్షన్‌లో ఎంఎస్ ధోనీని ప్రతి నిమిషాన్ని ఆరాధించే అభిమానుల అభిరుచికి అనుగుణంగా.. సృజనాత్మకతతో మేము దీన్ని రూపొందించాము అని జియో సినిమా క్రియేటివ్ మార్కెటింగ్ హెడ్ షగున్ సెడా తెలిపారు. ఇక, ఇది మాకు కేవలం క్యాంపెయిన్ కన్నా ఎక్కువ అని జియో సినిమా క్రియేటివ్ మార్కెటింగ్ హెడ్ షగున్ సెడా తెలిపారు. పెద్ద ఏజెన్సీ అధిపతులు దీన్ని "ఆదేశం"గా వ్యవహరిస్తారు..పలు చిత్రాలకు స్క్రిప్ట్ సిద్ధం చేయడం, ప్రొడక్షన్ టీమ్‌తో మమేకమై పని చేస్తూ, దాని ద్వారా వీక్షించడం అనేది ఒక తీవ్రమైన మరియు మానసికంగా సంతోషకరమైన ప్రయాణం" అని ది స్క్రిప్ట్ రూమ్ వ్యవస్థాపకుడు అయ్యప్పన్ పేర్కొన్నారు. "జియో సినిమా బృందం చూపించిన విశ్వసనీయత, సహృదయతకు కృతజ్ఞతలు. వారు మమ్మల్ని ఉత్తమ సృజనాత్మక అవుట్‌పుట్ వచ్చేలా ప్రోత్సహించినందుకు మాకు చక్కని సంతోషాన్ని ఇస్తోంది. మేము పూర్తి చేసిన పని పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ దీన్ని



ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాము" అని ది స్క్రిప్ట్ రూమ్ వ్యవస్థాపకుడు అయ్యప్పన్ చెప్పుకొచ్చారు. అలాగే, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఎంఎస్ ధోనికి చెందిన చెన్నై సూపర్ కింగ్స్ 2024 మార్చి 22న తలపడనుండగా.. దక్షిణాది డెర్బీతో జియో సినిమాలో టాటా ఐపీఎల్ 2024 ప్రారంభమవుతుంది. వీక్షకులకు హరియాణీని మొదటిసారిగా పరిచయం చేస్తుండగా.. 12 భాషల్లో 4కెలో తాజా సీజన్‌ను ఉచితంగా వీక్షించేందుకు అవకాశం కల్పించారు. మొదటిసారి హీరో క్యామ్‌తో సహా మల్టీ-క్యామ్ ఎంపికలు, జీతో ధన్ ధనా ధన్‌తో సహా మరెన్నో ఫ్యాన్స్ ఎంగేజ్‌మెంట్ ఫీచర్‌లను వినియోగదారులు ఆస్వాదించవచ్చు.

## ప్రకృతి ఒడిలో ఎంజాయ్ చేస్తున్న ఇంగ్లాండ్ క్రికెటర్లు



ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం? భారత్‌లో పర్యటిస్తున్న ఇంగ్లండ్ క్రికెట్ టీమ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 1-3 తేడాతో సిరీస్‌ను చేజార్చుకుంది. ఇక, సిరీస్‌లోని చివరి మ్యాచ్ ధర్మశాల వేదికగా మార్చి 7 స్టార్ట్ కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు లభించిన విరామ సమయాన్ని ఇంగ్లండ్ క్రికెటర్లు చక్కగా సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రకృతి ఒడిలో సేద తీరుతూ చిల్ అవుతున్నారు. ఇంగ్లండ్ వెటరన్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ సహచర క్రికెటర్లతో కలిసి స్థానిక జలపాతంలో రీఫ్రెష్ అవుతూ కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నాయి. ఇక, ఇంగ్లీష్ ఆటగాళ్లు సిరీస్ ఓటమిని సైతం మరిచిపోయి ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఇక్కడి వాతావరణం వారికి బాగా నచ్చినట్లుంది. హిమాచల్ ప్రదేశ్ శీతల రాజధాని అయిన ధర్మశాల ఇంగ్లండ్ పరిస్థితులకు చాలా దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాంతం ప్రకృతి సౌందర్యానికి కూడా పెట్టింది పేరు.. అయితే, ఇక్కడి జలపాతాలు, ఎత్తైన మంచు కొండలు భూతల స్వర్గాన్ని తలపిస్తాయి. అందుకే ఈ ప్రాంతం ఇంగ్లాండ్ క్రికెటర్లకు స్వదేశానుభూతిని కలిగించినట్లుంది. అయితే, ఇదిలా ఉంటే, భారీ అంచనాల నడుమ భారత్‌లో అడుగు పెట్టిన ఇంగ్లండ్ క్రికెట్ టీమ్ పేలవ ప్రదర్శనతో సొంత అభిమానులను నిరుత్సాహపర్చింది. బజ్‌బాల్ అంటూ ఊదరగొట్టిన వీరు రోహిత్ సేన దెబ్బకు తోకముడిచారు. బెన్ డకెట్, ఓలీ పోప్, రూట్ సెంచరీలు మినహా ఈ సిరీస్‌లో ఇంగ్లండ్‌కు చెప్పుకోదగ్గ ప్రదర్శనలు ఏమీ లేవు.. స్టార్లతో నిండిన జట్టు నుంచి ఊహించని ప్రదర్శనతో భారత క్రికెట్ అభిమానులు సైతం అసంతృప్తిగా ఉన్నారు.

## నేటి నుంచి ధర్మశాలలో ఐదో టెస్ట్

ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య నేటి నుంచి అంటే గురువారం చివరి మ్యాచ్ జరగనుంది. ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో ఉదయం 9.30 గంటల నుంచి ఈ మ్యాచ్ జరగనుంది. ఉదయం 9 గంటలకు టాస్ జరగనుంది. రాంచీ టెస్టులో విజయం సాధించిన భారత్ 3-1తో ఆధిక్యంలో నిలిచి సిరీస్ ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా బరిలోకి దిగనున్నాడు. నాలుగో టెస్టులో అతనికి విశ్రాంతినిచ్చారు. అదే సమయంలో సిరీస్‌లో విఫలమైన రజత్ పాటిదార్ స్థానంలో దేవదత్ పడిక్కల్ అరంగేట్రం చేసే అవకాశం దక్కవచ్చు.ఇరు జట్లు ఇప్పటివరకు 135 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. అందులో భారత్ 34, ఇంగ్లండ్ 51 మ్యాచ్‌ల్లో విజయం సాధించాయి. అయితే, భారత్ లో ఇరు జట్ల మధ్య జరిగిన 68 మ్యాచ్ ల్లో భారత్ 25 గెలిచి, 15 ఓడి, 28 డ్రా చేసుకుంది.కాగా, హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ పరాజయం పాలైంది. అయితే, ఆ తర్వాత పునరాగమనం చేసింది. విశాఖపట్నంలో జరిగిన మ్యాచ్ లో విజయం సాధించిన భారత జట్టు రాజ్ కోట్ లో జరిగిన ఏకపక్ష మ్యాచ్ లో 106 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా యశస్వి జైస్వాల్ నిలిచాడు. అదే సమయంలో జస్ప్రీత్ బుమ్రా జట్టులో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.గత మూడు మ్యాచుల్లో ఆ జట్టు ఓడిపోయింది. ఈ సిరీస్ లో ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలీ జట్టు తరపున అత్యధిక పరుగులు చేశాడు. గత నాలుగు మ్యాచుల్లో మూడు హాఫ్ సెంచరీలు సాధించి 328 పరుగులు చేశాడు. ఆ జట్టు తరపున అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో టామ్ హార్ట్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్‌లో రెండు జట్లలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా హార్ట్లీ నిలిచాడు. అండర్సన్ 700 వికెట్లకు చేరువలో - జేమ్స్ అండర్సన్ 700 టెస్టు వికెట్లకు కేవలం రెండు వికెట్ల దూరంలో ఉన్నాడు. ముత్తయ్య మురళీధరన్ (800), షేన్ వార్న్ (708) మాత్రమే 700కు పైగా వికెట్లు తీశారు. 300 వికెట్లకు 8 వికెట్ల దూరంలో జడేజా - రవీంద్ర జడేజా టెస్టుల్లో 300 వికెట్ల మైలురాయికి చేరువలో ఉన్నాడు. ఈ ఘనత సాధించిన ఏడో భారత ఆటగాడిగా నిలవాలంటే మరో ఎనిమిది వికెట్లు కావాలి. వెయ్యి పరుగులకు జైస్వాల్ 29 పరుగుల దూరంలో - యశస్వి 8 మ్యాచ్ ల్లో 15 ఇన్నింగ్స్ ల్లో 971 పరుగులు చేశాడు. 82 శాతం వర్షాలు కురిసే అవ కాశం ఉంది. రేపు ఇక్కడ ఉష్ణోగ్రత 9 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. గంటకు 6 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. ధర్మశాలలోని హెచ్ పీసీఏ స్టేడియంలో పిచ్ పేసర్లకు మరింత ఉపయోగపడుతుంది. ఇప్పటివరకు ఇక్కడ జరిగిన 20 అంతర్జాతీయ మ్యాచ్ ల్లో 61.69 శాతం వికెట్లు ఫాస్ట్ బౌలర్లకే దక్కాయి. స్పిన్నర్లు 248కి గాను 95 వికెట్లు మాత్రమే పడగొట్టారు. అంటే, రెండు జట్లు అదనపు పేసర్లను బరిలోకి దింపడం గురించి ఆలోచించవచ్చు. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 3-1తో ఆధిక్యంలో ఉంది. తొలి మ్యాచ్ లో ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండో మ్యాచ్ లో భారత్ 106 పరుగుల తేడాతో, మూడో మ్యాచ్ లో 434 పరుగుల తేడాతో, నాలుగో టెస్టులో 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఐదో మ్యాచ్ మార్చి 7 నుంచి ధర్మశాలలో జరగనుంది. ఇరుజట్లు.. ఇంగ్లండ్ ప్లేయింగ్ 11: బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలీ, బెన్ డకెట్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్, టామ్ హార్ట్లీ, మార్క్ వుడ్, జేమ్స్ ఆండర్సన్, షోయబ్ బషీర్. ధర్మశాల టెస్టులో భారత ప్రాబబుల్ ప్లేయింగ్ 11: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్, దేవదత్ పడిక్కల్/ రజత్ పాటిదార్, రవీంద్ర జడేజా, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

## టెస్టు ర్యాంకింగ్స్‌ల్లో మెరిసిన భారత ఆటగాళ్లు

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) బుధవారం తాజా టెస్టు ర్యాంకింగ్స్ ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్ లో భారత ఆటగాళ్లు లాభపడ్డారు. ఇంగ్లండ్తో టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన యశస్వి జైస్వాల్‌కు ఈ అవార్డు దక్కింది. యంగ్ జైస్వాల్ తొలిసారి టాప్ 10లో చోటు దక్కించుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా మెరుగయ్యారు. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ తలో 2 స్థానాలు మెరుగుపరుచుకున్నారు. వారి స్థానంలో శుభ్మన్ గిల్, రవీంద్ర జడేజా తుది జట్టులోకి వచ్చారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా మెరుగయ్యాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో విరాట్ కోహ్లీ 1 స్థానం మెరుగుపరుచుకుని 8వ స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ 2 స్థానాలు ఎగబాకి 10వ స్థానానికి చేరుకుంది. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో యశస్వి అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 2 డబుల్ సెంచరీలు సాధించాడు. టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రెండు స్థానాలు ఎగబాకి 11వ స్థానానికి చేరుకున్నాడు. అలాగే శుభ్మన్ గిల్ 31, రవీంద్ర జడేజా 37వ స్థానంలో ఉన్నారు.ఐసీసీ తాజాగా ప్రకటించిన టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్ లో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా సత్తా చాటాడు. అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో రవిచంద్రన్ రెండో స్థానంలో ఉన్నాడు. ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బౌలింగ్ ర్యాంకింగ్స్ లో ఒక స్థానం కోల్పోయి ఏడో స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుత సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా యశస్వి జైస్వాల్ నిలిచాడు. 4 మ్యాచుల్లో 8 ఇన్నింగ్స్‌ల్లో 655 పరుగులు చేశాడు. ఈ సందర్భంగా 2 డబుల్ సెంచరీలు కూడా సాధించాడు. ఈ సిరీస్ లో 700 మార్కును అందుకోవడానికి కేవలం 45 పరుగుల దూరంలో ఉన్నాడు.

# మార్కెట్

## 'జెమిని' వివాదాలు.. ఊడుతున్న ఉద్యోగాలు..




గూగుల్ సంస్థ అత్యాధునిక కృత్రిమమేధ (ఏఐ) టూల్ 'జెమిని'ని గతేడాది డిసెంబరులో పరిచయం చేసింది. అయితే ఇటీవల ఈ టూల్ వెల్లడించిన సమాధానాలు వివాదాస్పదమవుతున్న విషయం తెలిసిందే. దీనిపై కంపెనీ సీఈవో సుందర్ పిచాయ్ కూడా స్పందించారు. కొన్ని ప్రశ్నలకు జెమిని ఇచ్చిన ఫలితాలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఆయనే స్వయంగా తెలిపారు. ఈ 'జెమిని' ఎఫెక్ట్ ఇంటర్నెట్ వాడుతున్న వారిపై ఎక్కువ ప్రభావం ఉండకపోయినా దాన్ని తయారుచేసిన గూగుల్‌పై అయితే కచ్చితంగా ఉంటుంది. బూమింగ్ టెక్నాలజీకి సంబంధించి సరైన సమీక్ష లేకుండా ఇతరులతో పోటీపడాలనే తొందరలో ఉద్యోగులు నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిస్తుంది.

**ట్రస్ట్, సేఫ్టీ టీమ్‌దేనా బాధ్యత..** గూగుల్ 'జెమిని' వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గూగుల్ తన ట్రస్ట్, సేఫ్టీ టీమ్ నుంచి కొంతమంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. కంపెనీ తయారుచేసిన జెమినిలో సమస్యలు తలెత్తుతుండటంతో మిగిలిన వారిని స్టాండ్‌బైలో ఉండమని చెప్పినట్లు పేర్కొంది. మొత్తం 250 మంది ఉద్యోగులు కలిగిన ఈ గ్రూప్ నుంచి పదుల సంఖ్యలో ఉద్యోగాలు పోనున్నట్లు నివేదిక అంచనా వేసింది.

**ఈ టీమ్ ఏం చేస్తుందంటే...** గూగుల్ ట్రస్ట్, సేఫ్టీ టీమ్ ఏఐ ఉత్పత్తుల నియమాలను తారుమారు చేసే సామర్థ్యం ఉన్న అవకాశాలను తగ్గించేలా పనిచేయాలి. అవసరమైన రూల్స్ సెటప్ చేసేందుకు ఈ టీమ్ బాధ్యత వహిస్తుంది. గూగుల్ యూజర్లు వినియోగించే టూల్స్ సురక్షితంగా ఉన్నాయని నిర్ధారించడానికి పలు తనిఖీలను కూడా నిర్వహిస్తుంది. జెమినిలో వరుసగా లోపాలు తలెత్తుతుండటంతో ఈ టూల్ ద్వారా మరిన్ని పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని గూగుల్ కొంతమంది ఉద్యోగులను కోరినట్లు నివేదిక పేర్కొంది. చారిత్రక చిత్రాలను చూపించడంలో జెమిని ఫెయిల్ కావడంతో ఈ వ్యవహారంపై కంపెనీ విచారణ జరుపుతుందని, దాంతో సిబ్బందిపై అధిక పనిభారం ఉన్నట్లు ఇటీవల కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ కూడా అంగీకరించారు.

## సైబర్ దాడితోనే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సర్వీసులు డౌన్..?!




ప్రపంచవ్యాప్తంగా మంగళవారం వాట్సాప్ మినహా మెటా సేవలన్నీ నిలిచిపోయాయి. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, థ్రెడ్ సేవలు ప్రభావితమయ్యాయి. భారత్‌తో పాటు పలు దేశాల్లో దాదాపు గంటన్నర వరకు వినియోగదారులు మెటా సర్వీసెస్ నిలిచిపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. సోషల్ మీడియా అకౌంట్లు పని చేయకపోవడంతో ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందారు. ప్రస్తుతం సేవలు పునరుద్ధరించినా.. సర్వీసులు నిలిచిపోవడానికి మెటా కంపెనీ ఇప్పటి వరకు ఖచ్చితమైన కారణాలను మాత్రం వెల్లడించలేదు. సర్వీసులు నిలిచిపోయిన సమయంలో యూజర్స్ టైమ్‌లైన్ రిఫ్రెష్ కాకపోవడంతో పాటు చాలా అకౌంట్లు ఆటోమేటిక్‌గా లాగ్ అవుట్ అయ్యాయి. సేవలు స్తంభించిపోవడానికి సైబర్ అటాక్ కారణంగా భావిస్తున్నారు. కొద్దిరోజుల కిందట అమెరికాలో జరిగిన సైబర్ దాడిలో ఈ అంతరాయం సైతం భాగమేనని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లో కేవలం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మెస్సెంజర్, థ్రెడ్స్ సేవలు నిలిచిపోయినప్పటికీ.. అమెరికాలో ఇతర కంపెనీలకు చెందిన సేవలను సైతం స్తంభించాయి. ఈ అంతరాయం వెనుక సైబర్ దాడి జరిగినట్లుగా అనుమానిస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఇటీవల అమెరికాలో హెల్త్‌కేర్ సిస్టమ్‌పై సైబర్ దాడి జరిగిందని, ఆ తర్వాత చాలా ఆసుపత్రులు ప్రజల మెడిక్లెయిమ్‌లను బిల్లు చేయలేకపోయిన విషయం తెలిసిందే. హెల్త్‌కేర్ పేమెంట్ సిస్టమ్‌పైనే ఈ దాడి జరిగింది. ఈ దాడి ఘటన అనంతరం మెటా సర్వీసులకు అంతరాయం కలుగగా.. సైబర్ దాడితో ముడిపడి ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. హెల్త్‌కేర్ పేమెంట్ సిస్టమ్‌పై సైబర్ దాడి నేపథ్యంలో అమెరికాలో సేవలు కుప్పకూలిపోయాయి. ఈ దాడిలో చైనీస్ హ్యాకర్ల హస్తం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు.



## 2031 నాటికి ఎగువ మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థగా ఎదగనున్న భారత్



రానున్న ఆర్థిక సంవత్సరంలో భారత్ ఎకానమీ 6.8 శాతం వృద్ధి రేటు సాధిస్తుందని రేటింగ్స్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. 2031 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని పేర్కొంది. భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు చేపట్టే చర్యలు, సంస్కరణల వెన్నుదన్నుతో 2031 నాటికి భారత్ ఈ కీలక మైలురాయిని అధిగమిస్తుందని క్రిసిల్ అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంసత్సరంలో అంచనాలకు మించి 7.6 శాతం వృద్ధితో దేశ జీడీపీ 2025 ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతం వృద్ధి సాధించే అవకాశం ఉందని క్రిసిల్ ఇండియా అవుట్‌లుక్ నివేదిక పేర్కొంది. 2025 నుంచి 2031 వరకూ ఏడు సంవత్సరాల్లో భారత్ ఎకానమీ 5 లక్షల కోట్ల డాలర్లను దాటి 7 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. రాబోయే 7 ఏండ్లలో భారత్ ఈ ఘనతను సాధిస్తుందని పేర్కొంది. ఈ కాలంలో భారత్ సగటు వృద్ధి 6,7 శాతంతో ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని క్రిసిల్ నివేదిక స్పష్టం చేసింది. 2031 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ గ్రూప్‌లో చేరుతుందని, అప్పటికి దేశ తలసరి ఆదాయం రూ. 3,73,500కు చేరుతుందని పేర్కొంది.

## దేశీయ స్టాక్ మార్కెట్ల దూకుడు..

### 74వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్.. ఆల్‌టైమ్ హైకి నిఫ్టీ..!

దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి జీవితకాల గరిష్ఠానికి చేరాయి. సెన్సెక్స్ తొలిసారిగా 74వేల మార్క్‌ను దాటింది. అదే సమయంలో నిఫ్టీ సైతం తొలిసారిగా సరికొత్తగా రికార్డు స్థాయిలో ఆల్‌టైమ్ హైకి చేరింది. క్రితం సెషన్‌తో పోలిస్తే బుధవారం ఉదయం స్టాక్ మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే సూచీలు కోలుకొని లాభాల్లోకి వెళ్లాయి. చివరి వరకు అదే జోరును కొనసాగించాయి. సెన్సెక్స్ ఉదయం 73,587.70 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఒక దశలో 73,321.48 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 74,151.27 పాయింట్ల గరిష్ఠానికి చేరుకొని సరికొత్త రికార్డును నెలకొల్పింది. చివరకు 408.86 పాయింట్ల లాభంతో 74,085.99 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం క్రితం సెషన్‌తో పోలిస్తే నష్టాల్లోనే మొదలైంది. 22,327.50 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభం కాగా.. ఒక దశలో 22,224.35 పాయింట్లకు పడిపోయింది. ఆ తర్వాత 22,497.20 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసి తొలిసారిగా జీవితకాల గరిష్ఠానికి పెరిగింది. చివరకు 22,497.20 పాయింట్ల లాభంతో 22,474.05 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 508 షేర్లు పురోగమించగా, 2820 షేర్లు క్షీణించాయి మరియు 53 షేర్లు మారలేదు. నిఫ్టీలో బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ మరియు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ టాప్ లాభపడగా, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, బీపీసీఎల్ నష్టపోయాయి. సెక్టార్లలో బ్యాంక్ ఇండెక్స్ 1 శాతం, ఫార్మా, ఐటీ సూచీలు 0.7 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు చమురు, గ్యాస్, పవర్, రియాల్టీ 1 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2 శాతం క్షీణించాయి. ట్రేడింగ్‌లో దాదాపు 508 షేర్లు పురోగమించగా.. 2,820 షేర్లు క్షీణించాయి. మరో 53 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లాభపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, బీపీసీఎల్ నష్టపోయాయి. బ్యాంక్ ఇండెక్స్ ఒకశాతం, ఫార్మా, ఐటీ సూచీలు 0.7 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు చమురు, గ్యాస్, పవర్, రియాల్టీ ఒకశాతం



చొప్పున పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2శాతం పడిపోయాయి.

# 'రైతు నేస్తం' ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి






- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
- రైతు నేస్తం వర్చువల్ విధానం ప్రారంభ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే

**సుల్తానాబాద్, మార్చి 6 (నినాదం న్యూస్):** ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం రైతుల ముంగి ట అందిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభా లు రైతులకు అందించేందుకు ప్రభుత్వం చేపట్టి న రైతు నేస్తంకార్యక్రమాన్నిరైతులు సద్వినియో గం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు పిలుపునిచ్చారు.ఈ మేరకు మండలంలోని కాట్నపల్లి రైతు వేదిక వద్ద వర్చువల్ విధానంలో నిర్వహించిన రైతు నేస్తం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొ న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఒక రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫెరెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రైతుల ముంగిట అందించే రైతు నేస్తం కార్యక్ర మాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నా గేశ్వరరావు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభిం చారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రైతు సమస్య లను క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటూవా.సమస్యలకుపరిష్కారంచూపేం దుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభిం చామన్నారు. పంట వేసే సమయంలో రైతులకు వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి తగిన సలహాలు, సూచనలు అందించడం జరు గుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష పరస్పర విషయ మార్పి డికి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థతో జూమ్,యూట్యూబ్ లైవ్ ద్వారా లింక్చే యడం జరుగుతుందని తెలి పారు.శాస్త్రవేత్తలు రైతులతో క్షేత్రస్థాయి సమస్య లపై ముఖాముఖిగా చర్చించి,అవసరమైన సలహాలు అందిస్తారని, ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేది కలలో ఈ వ్యవస్థ ఏర్పాటు చేశామని,దశలవా రీగా ప్రతి రైతు వేదికలో ఈ వ్యవస్థ తీసుకొని వ స్తామని సీఎం తెలిపారు.రైతుల పొలాలు దున్న డం నుంచి పంట చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే వరకు ప్రతిదశలో రైతులకు సహకారం అందిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు లాభసాటి ధరలు లభించేలా చూస్తుం దని అన్నారు.రైతు భరోసా,రుణమాఫీ,విత్తనా లు అందుబాటులోకి తీసుకురావడం,ఐకెపి సెం టర్ల ద్వారా పంట కొనుగోలు చేయడం జరుగు తుందని తెలిపారు.తెలంగాణ నేలలపై దాదాపు 26 రకాల పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని,వరి,పత్తి, మిర్చి వంటి పంటలకు పరిమి తం కాకుండా ఇతర పంటలసాగుపై రైతులు దృ ష్టి సారించాలని,పంట మార్పిడి విధానాన్ని అమ లు చేయాలని,తక్కువ పెట్టుబడితో రైతులకు అ ధిక లాభాలు వచ్చేలా అవసరమైన సహకారం అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం దోహద పడుతుందన్నారు. రైతుల కోసం ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని తీసుకొని వస్తుందని, క రువు, వరద వంటి పరిస్థితులలో పంటనష్టం జ రగకుండా పంటల భీమా పథకం ఉపయోగప డుతుందని అన్నారు.అనంతరం పెద్దపల్లి ఎమ్మె ల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్విని యో గం చేసుకోవాలని, రైతులు సాగు చేసే ప్రతి ద శలో తమ ప్రభుత్వం అండగాఉంటుందని, రైతు లకు అవసరమైన సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం ఎ ప్పటికప్పుడు అందించడం జరుగుతుందని అ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శా ఖ అధికారి ఆదిరెడ్డి,సుల్తానాబాద్ జడ్పిటిసి మి నుపాల స్వరూప ప్రకాష్ రావు,కాల్వశ్రీరాంపూర్ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,కాట్నాపల్లి ఎంపి టిసి పొన్నాల అనిత,వ్యవసాయ శాఖ ఏ.ఈ. ఓ లు, ఏ. ఓ లు, సంబంధిత అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ గూటికి..?



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప,బిఆర్ఎస్ పార్టీని వీడనాడి కాంగ్రెస్ లోకి చేరనున్నట్లు తనతో పాటు నలుగురు జడ్పిట సిలు ఐదుగురు ఎంపీపీలు జడ్పీ చైర్మన్తో సహాకాంగ్రెస్ లోకి వెళ్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.బిఆర్ఎస్ బీఎస్పీ పొత్తు పెట్టుకోవడం, కెసిఆర్, కేటీఆర్ ,పార్టీ వర్గాలు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే పొత్తును ప్రకటించడంతో కోనేరు కోనప్ప బిఅర్ఎస్ పార్టీ విడనున్నట్లు తెలుస్తుంది.అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ,సిర్పూర్ (టి ) నియోజకవర్గంలో తనపై పోటీ చేయడంతో దాదాపు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్కు40వేల ఓట్లు రావడంతోనే తాను ఒడిపాయినట్లు భావిస్తున్న కోనేరు కొనప్ప,కనీసం తనను సంప్రదించకుండనే,అర్ఎస్ ప్రవీణ్కుమార్తో పొత్తు పెట్టుకోవడంపై తీవ్రఅసంతృప్తితో పార్టీ విడానున్నట్లు తెలుస్తోంది. బుధవారం హైదరాబాద్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసినట్లు సమాచారం. సిర్పూర్ ( టి)నియోజక వర్గంలో అధికార పార్టీకి పెద్దదిక్కుగా వున్నటువంటి రావీ శ్రీనివాస్ దగ్గరి బందువే కావడంతో,పార్టీలో చేరే విష యమై ఎటువంటి అభ్యంతరాలు లేకపో వడం కాంగ్రెస్లో చేరిక సులభమైంది.రాజకీయాల్లో శాశ్వత మిత్రుడు,శాశ్వత శత్రువులు ఉండరని మరోసారి రుజువైంది.కోమరంభిం ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్నటువంటి రెండు నియోజకవర్గాలలో, సిర్పూర్(టి) నియోజక వర్గంలో బిఅర్ఎస్ పార్టీ పూర్తిగా బలహీన పడుతుంది.రాబోయే పార్ల మెంట్ ఎన్నికలలో నేపధ్యంలో బిఅర్ఎస్ నుండి ఇతర పార్టీలలోకి నేతలు వేలుతుండ్ డంతో బిఅర్ఎస్ పార్టీ విజయాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలుస్తోంది పార్లమెంట్ ఎన్నికలలో లోక్ సభ అభ్యర్థులను గెలిపించుకోకపోతే బిఅర్ఎస్ పార్టీ మరింత బలహీనపడి అవకాశ మున్నది.పార్లమెంట్ ఎన్నికల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు జరగనన్నాయి.పార్టీ బలహీన పడితే ,క్షేత్ర స్థాయిలో పని చేసేందుకు కార్యకర్తలు దొరకని పరిస్థితి నెలకొంటుంది. కోనేరు కొనప్పా లాంటి బలమైన నేతలు పార్టీ వీడితే పార్టీ మనుగడ పై తీవ్ర ప్రభావం చూపుతుంది.

## అంగన్వాడి భవన నిర్మాణనికి భూమి పూజ



**మంథని మార్చి 6(నినాదం న్యూస్):** మంథని మండలం చిల్లపల్లె గ్రామపం చాయతీ పరిధిలో మంథని ప్రజా పరిషత్ నిధుల నుండి 4 లక్షల 60 వేల రూపాయల అంగన్వాడీ భవన నిర్మాణనికి భూమిపూజ చేసి కొబ్బరి కాయ కొట్టి బుధవారం మంథని ఎంపీపీ కొండా శంకర్ పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో గ్రామాలలో సిసి డ్రైనేజీ మంచినీటి సమస్య లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని వారు తెలిపారు. అదేవిధంగా నాలుగు లక్షల రూపాయలతో స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన బోర్ ను ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ ఎంపిటిసి గుమ్మడి సత్యవతి రాజయ్య కాంగ్రెస్ కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులు ప్రారంభించిన ఎంపీపీ శంకర్



**మంథని మార్చి 6 (నినాదం న్యూస్):** మంథని మండలం ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో 15 లక్షల రూపాయలతో సి సి రోడ్ పనులను బుధవారం మంథని ఎంపీపీ కొండా శంకర్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కృషి వల్ల గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని రాష్ట్రంలో మంథని నియోజకవర్గం అగ్ర భాగంలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ స్వరూప్ రెడ్డి మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ ఎంపీటీసీ చైతన్య ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ సేమంతుల ఓదెలు కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పెగడ రాజు బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు భాష అశోక్ యూత్ సభ్యులు జంజర్ల శ్రావణ్ పుట్ట సుధాకర్ జింజర్ల నరేష్ నారమల్ల నరేష్ గుంజ సత్యనారాయణ నరమల్ల రాకేష్ మంథని సమ్మయ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న వైన్ షాప్‌పై చర్యలు తీసుకోవాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**




**మంథని మార్చి 6 (నినాదం న్యూస్):** మంథని పట్టణ కేంద్రంలో సమయపాలన పాటించకుండా నడుపుతున్న రాజన్న వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని బుదవారం ఎక్సైజ్ సీఐ కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ నిన్న అనగా మంగళవారం రాత్రి 10 గంటల 19 నిమిషాల వరకు సమయపాలన పాటిం చకుండా నిబంధనలను అతిక్రమించి రాజన్న వైన్ షాప్ యాజమాన్యం మద్యం బాటిల్లు విక్రయించారు. రాత్రి 10 గంటలకే మూసివేయాల్సిన వైన్ షాపు పది దాటాక కూడా మద్యం బాటిల్ విక్రయించారని అన్నారు.ఇట్టి రాజన్న వైన్ షాప్పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బావు రవి ఉన్నారు.

## 15 క్వింటాళ్ళ రేషన్ బియ్యం స్వాధీనం



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 6 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా లక్షేటిపేట పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. రామ గుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాసులు ఆదేశాల మేరకు లక్షెట్టిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చుట్టప్రక్కల ప్రాంతాలలో గుర్రాల కిషన్ అనే వ్యక్తి తక్కువ ధరలకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి సత్య సాయి నగర్ లోని ఒక షెడ్ లో నిల్వ ఉంచారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు స్వాధీనం చేసు కున్న15క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని తదుపరి విచారణ నిమిత్తం లక్షేటి పేట పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ ప్రసాద్,సిబ్బంది రాకేష్,రాజు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం

- ప్రతి రోజు వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం....
- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు...



**సుల్తానాబాద్, మార్చి 6 (నినాదం న్యూస్):** వార్డు సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు శాస్త్రి నగర్ లో పరిసరాల పరిశు భ్రతను పరిశీలించిన అనం తరం మాట్లా దుతూ వార్డు ప్రజలు కాలనీలను పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతగా వ్యవహరించాలని కాల నీలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రుగ్మతలు దరిచేరవని ప్రతి ఒక్కరూ విధిగా తడి పొడి చెత్తను వేరుచేసి మునిసిపల్ వాహనం తో వచ్చిన సి బ్బందికి అందించాలని మురుగు కాలువలలో చెత్త చెదారం వేయవద్దని ప్లాస్టిక్ గాజు సీసాలు ఇతరత్రా నిలువ చేసి సిబ్బందికి అందించాలని కవర్లు ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించా లని వాటి ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవు తాయని అన్నారు. కాలనీలను పరిశుభ్రంగా ఉం చుకుంటే తద్వారా మున్సిపల్ పూర్తిగా స్వచ్ఛ మున్సిపల్ గా మారుతుందని రోడ్ల పై ఇంటి చు ట్టుపక్కల ఎలాంటి పిచ్చి మొక్కలు చెత్త చెదా రం లేకుండా శుభ్రంగా ఉంచుకుంటే దోమలు ఈగలు దరిచేరకుండా పరిశుభ్రంగా గృహాలు ఉం టా యన్నారు. విధిగా ప్రతి ఒక్కరు సుల్తా నాబాద్ మున్సిపల్ ను స్వచ్ఛ మున్సిపల్ గా మార్చేందుకు సహకరించా లని కోరారు. అనంతరం ప్రతి ఇల్లు ఇల్లు తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో 11వవార్డు కౌన్సి లర్ రేవెల్లి తిరుపతి, సానిటరీ ఇ న్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, జవాన్ ఆనంద్లతోపాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

## రైతునేస్తం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుంది

**వారంలో 2సార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన.. జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 6 (నినాదం న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధానిలో వర్చువల్గా బుధ వారం రైతు నేస్తం కార్యక్రమం ప్రారం భించారు.ఈ సందర్భంగా రైతులకు అవ గాహన కల్పిస్తు రాష్ట్ర వ్యాప్తంగా 110 కేంద్రాలలో రైతు నేస్తం వీడియో కాన్ప రెన్స్ను అనుసంధానం చేస్తు రాష్ట్ర,జిల్లా పాలన అధికారులు, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు.ఈ రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయ తిలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతునేస్తం కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ రంగంలో సాంకేతిక పరంగా పురోగతి సాధించడానికి సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు,పలువురు సైంటిస్టులు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలి పారు.రైతులు నూతన టెక్నాలజీ,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎవిధంగా ఉపయోగించు కోవాలి,అదేవిధంగా ఆర్గానిక్ ఫార్మింగ్ పంటలు ఏ విధంగా పండించుకోవాలో ఈ కార్యక్రమాల ద్వారా రైతులకు వ్యవ సాయ శాఖ అధికారులు వివరించనున్న ట్లు తెలిపారు.రాష్ట్రంలో రైతులు పాడి పంటలు, కూరగాయల పెంపకం,పూల తోటల్లో అభివృద్ధి పురోగతి సాధించుకునే విధంగా శిక్షణ తరగతులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ప్రతి మంగళవారం, శుక్రవారం రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమం సందర్భంగా రైతులకు అవ గాహన సదస్సులు నిర్వహించబడతా యని, అదేవిధంగా అన్ని శాఖల అధికా రులు ఈ వేదిక నుండే వీడియో కాన్ప రెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికా రులతో చర్చించడానికి ఏర్పాట్లు చేసినట్లు అయిన తెలిపారు. ఈ రైతునేస్తం కార్య క్రమం భవిష్యత్తులో రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందన్నారు కార్యక్రమంలో ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్,ఎడి సురేఖ, తాహసిల్దార్ వైవి ప్రసా ద్,ఎంపిడిఓ మహేందర్,ఏఓలు వందన, కిరణ్మయి, ఎఈఓలు నాగదీప్తి,శ్రీనివాస్,పుష్ప,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం




**మంచిర్యాల ప్రతినిధి మార్చి 6 (నినాదం న్యూస్):** అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక సి ఎస్ ఐ ఉన్నత పాఠశాలలో బుధవా రం ఐసిడిఎస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,సిడిపిఓ ఉమాదేవి, కౌన్సిలర్లు సరిత, సంగీత, ప్రమీలలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించే దిశగా ప్రతి మహిళ ముందుకు సాగాలని అన్నారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోను రాణించాలని వారు పిలుపునిచ్చారు. లింగవివక్షత గురించి వివరించారు.బాలికలు బాలురుతో సమానంగా అన్ని రంగాల్లో విశేషంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఎల్ జ్యోతి,పలువురు అంగన్వాడీ టీచర్లు,తల్లులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**మల్కాజిగిరి, మార్చి 6(నినాదం న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయక్ నగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు మోమిన్ బాషా ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్, ఫుడ్ సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా స్టేట్ జనరల్ సెక్రటరీ ఇస్రాతున్నిస, నర్సింహగౌడ్, ఆశ, కీర్తి, గణేష్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 12 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ స్వాధీనం



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 6 (నినాదం న్యూస్):** రామగుండము పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాసులు ఆదేశాల మేరకు బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంబేద్కర్ నగర్ లో ఒక ఇంట్లో నిల్వ ఉంచిన12క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్సు సిబ్బంది తిరుపతి,శ్రీనివాస్,శ్రీధర్ లకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అంబేద్కర్ నగర్ బస్తీలోని అవనిగంటి సాంబమూర్తి నివాసంలో అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యం లభించినట్లు తెలిపారు.స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం,నిందితుడిని విచారణ నిమిత్తం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు వారు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ ధర్నా

- పంట పొలాలకు
- ఎస్సారెస్పీ నీటిని అందించాలే

మంథనిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ధర్నా



**మంథని మార్చి 6 (నినాదం న్యూస్):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్పార్టీ హామీ ఇచ్చినట్లుగా ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమ లు చేయాలని బీఆర్ఎస్పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మరియు మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు భీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మంథనిలోని అంబేద్కర్ చౌక్లో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఎన్నికలకు ముందు ఎల్ఆర్ఎస్ను ఉచితంగా అమలు చేస్తామనిచెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా యాసంగి పంటకు నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని, ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతంలోని పంటలకు ఎస్సారెస్పీ నీటిని అందించాలన్నారు. రైతుల పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పాలకులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు సాగునీరు లేక పంటలు ఎండి పోయిన సందర్భాలు లేవన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ ముత్తారం మండల అధ్యక్షులు పోతిరెడ్డి కిషన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్ మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఉప్పు శ్రీనివాస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్ మండల యూత్ అధ్యక్షులు కొండ రవీందర్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం | తెలంగాణ
7-3- 2024
www.ninadam.co.in

# అంత:రాష్ట్ర డిజిల్ దొంగల అరెస్ట్

**- పార్క్ చేసి ఉన్న లారిల నుండి డిజిల్ దొంగతలనాలకు పాల్పడుతున్న ఆరుగురు ముఠా సభ్యుల అరెస్టు - 6 లక్షల రూపాయల నగదు, 700 లీటర్ల డీజిల్,మూడు ఇన్నోవా వాహనాలు, ఒక జైలో**



**నల్గొండ బ్యూరో,మార్చి 6(నినాదం న్యూస్):** గత కొన్ని రోజులుగా నల్గొండ, సూర్యపేట జిల్లాలోని రహదారుల వెంబడి పార్క్ చేసియున్న లారిలను టార్గెట్ గా చేసి, డ్రైవరులు నిద్రమత్తులో ఉన్న సమయంలో లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగులగొట్టిగాని లేదా స్క్రూలు తీసిగాని డీజిల్ ను దొంగిలించుకొని ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఇన్నోవా వాహనాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి తరలించుచు నేరాలకు పాల్పడుతున్న ముఠాను నల్గొండఎస్ పి చందనా దీప్తి ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డీఎస్పీ కే . రాజశేఖర్ రాజు, పర్యవేక్షణలో, మిర్యాలగూడ రూరల్ సి ఐ , కే . వీరబాబు ఆద్వర్యంలో వాడపల్లి ఎస్ఐ సిబ్బంది సీసీస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు సహాయంతో ఇట్టి నేరాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని పలు నేరాలు చేధించినట్లు తెలిపారు. పట్టుబడిన నేరస్తుల వివరాలు. పొరుగు రాష్ట్రం పల్నాడు జిల్లా, గొల్లపల్లి మండలం. సీతారాంపురం తండా గ్రామానికి చెందిన బాణావత్ బాలబద్దునాయక్ 30 బాణావత్ గోవింద్ నాయక్ 33, మేరజుత్ శ్రీను నాయక్ , 35. ముదావత్ వెంకటేశ్వర్లు నాయక్. 27, వడ్త్య రాజు నాయక్. 23, మేరజుత్ బాబ్రీ నాయక్ ,40. నేరములు చేసే విధానం ఈ ఆరుగురు నేరస్తులు వారి సొంత గ్రామం సీతారాంపురం తండా, పల్నాడు జిల్లా నుండి (03) ఇన్నోవా వాహనాలు మరియు (01) జైలో వాహనాలలో రాత్రి సమయంలో నల్గొండ మరియు సూర్యపేట జిల్లా పరిదిలోని హైవే ల వెంబడి పార్క్ చేయబడి ఉన్న లారి లను టార్గెట్ గా చేసి, డ్రైవరులు నిద్రమత్తులో ఉన్నది గమనించి లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగులగొట్టిగాని లేదా స్క్రూలు తీసిగాని పైప్ సహాయంతో డీజిల్ ను క్యాన్ లలో నింపుకొని వారి యొక్క ఇన్నోవా, జైలో వాహనాలలో ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించి , దొంగిలించిన డీజిల్ ను అమ్ముకొని సొమ్ము చేసుకునేవారు. అదేవిధంగా గత నెల రోజులుగా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన నేనవత్ టాకు నాయక్ అను అతడు వీరి వద్ద నుండి సుమారు 1500 లీటర్ల డిజిల్ ను తక్కువ దరకు కొనుగోలు చేయడం జరిగినది. సదరు వ్యక్తి నుండి ప్రస్తుతం 700 లీటర్ల డిజిల్ ను స్వాదినపరుచుకొనైనది. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. నేర పరిశోధనలో భాగంగా బుధవారం 06 వ తేదీ తెల్లవారు జాము సమయమున వాడపల్లి ఎస్ ఐ తన సిబ్బంధి తో కలసి పెట్రోల్లింగ్ లో భాగంగా ఆర్ టీ ఏ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనికి చేయుచుండగా అదే సమయంలో సదరు నేరస్తులు ఆరుగురు రెండు రెండు ఇన్నోవా వాహనాలలో ఆంధ్ర వైపుకు వెళ్తుండగా, వారిపై అనుమానం కలిగి వాహనాలను తనికి చేయగా వాటినందు డీజిల్ క్యాన్ లు మరియు పైప్ లు కలిగి ఉండగా వారిని పట్టుబడు చేసి విచారించగా సదరు వ్యక్తులు తాము చేసిన నేరం ను ఒప్పుకున్నారు. అరెస్టు చేసిన నిందితుల పై నమోదు చేయబడ్డ 17 కేసుల వివరములను వివరించారు. ఇట్టి కేసులను చేధించి ప్రజలకు పోలీస్ ల పై మరింత నమ్మకం కలిగేలాచేసిన సీ ఐ,మిర్యాలగూడ రూరల్ గారిని, వాడపల్లి ఎస్ ఐ ని మరియు వారి సిబ్బంది ని ఎస్పి అభినందించారు.



# తొలిదశలో స్థలం ఉన్నవారికే ఆర్థిక సాయం

**భద్రాచలంలో 11న సిఎం చేతుల మీదుగా ఇళ్ల పథకం - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు. బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

# అనాధ పిల్లలకు వరం లాంటిది బాల సదనం

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు - 134.93 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన బాల సదరన్ భవనాన్ని శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే**



**సుల్తానాబాద్, మార్చి 06 (నినాదం న్యూస్):** అనాధ పిల్లలకు వరం లాంటిది బాల సదనం భవనం నిర్మాణం చేపట్టడం అని పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మల్టీ ఫ్లెక్స్ సమీపంలో నూతన బాల సదరన్ భవనాన్ని మిషన్ వతుల్య 134.93 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే భవనానికి పెద్దపల్లి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో బాల సదనమ్ బాలికల భవన నిర్మాణం కోసం శంఖుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తల్లితండ్రులు కోల్పోయిన అనాధ పిల్లలకు మేమున్నామంటూ అండగా ప్రభుత్వం నిలబడుతుంది అన్నారు.అలాగే 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు చిన్న పిల్లల కోసం ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ భవనాన్ని నిర్మించడం జరుగుతుందని అన్నారు.దాదాపు 12 సంవత్సరాల పాటు ఆ పిల్లలకు రెసిడెన్సీ తో పాటు చదువుకునే విధం గా అన్ని సౌకర్యలతో నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ, మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కౌన్సిలర్లు చింతల సునీత రాజు, నిషాద్ రఫిక్, దున్న పోతుల రాజయ్య, తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్పై భట్టి మాటలు.. వట్టి మాటలేనా ?

**- ఉత్తమ్ ముచ్చట.. ఉత్త ముచ్చటేనా..! - గతంలో ఎల్ఆర్ఎస్పై కోర్టు కెళ్లిన కోమటిరెడ్డి...**
**- ఇప్పుడు ఏ బార్లో తాగిపడుకున్నాడు - 20 వేల కోట్ల దోపిడికి కాంగ్రెస్ కుట్ర..**
**- నో ఎల్ ఆర్ ఎస్.. నో కాంగ్రెస్ - ఈ ఉత్తమ కుమారుల పాలనకు ఇక వీఆరెఎస్సే...**




**నల్గొండ బ్యూరో, మార్చి 6( నినాదం న్యూస్):** ఎల్ఆర్ఎస్పై ఉప ముఖ్యమంత్రి భట్టి మాటలు... వట్టి మాటలయ్యాయని,ఉత్తమ్ కుమార్ ముచ్చట ఉత్త ముచ్చటేనని జడ్పీ ఛైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి లు ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన పిలుపుమేరకుక్లాక్ టవర్ సెంటర్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఎల్ ఆర్ ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని ఎల్ఆర్ఎస్ విధానంపై చేపట్టిన ధర్నా కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బారుకు వెళ్ళడమే తెలిసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి .. గతంలో ఎల్ ఆర్ ఎస్ పై కోర్టుకు వెళ్ళారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల కోట్ల దోపిడీకి కుట్ర చేస్తే ఎక్కడకి పోతాడో చెప్పాలని వారు ప్రశ్నించారు.కాంగ్రెసు అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని తప్పుడు హామీ ఇచ్చి నేడు అధికారంలోకి రాగానే సామాన్య ప్రజలపై దాదాపు రూ.20 వేల కోట్ల బాదుడుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని వారు మండిపడ్డారు. ఎల్ ఆర్ ఎస్ పై మాట మార్చిన కాంగ్రెస్ ను బొందపెట్టాలనీ ప్రజలు అనుకుంటున్నారని ఇక కాంగ్రెస్ కు గోరి కట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. మేము చేస్తే సంసారం.. ఎదుటివారు చేస్తే వ్యభిచారం అన్నట్లు కాంగ్రెసు ప్రభుత్వం రెండు నాల్కల ధోరణిలో వ్యవహరిస్తోందని వారు అన్నారు.ఈ ఉత్తర కుమారుల పాలనలో తెలంగాణ ఎడారిగా మారుతుందని.. నీళ్లు లేక పొట్టకొచ్చిన పంటలను కాపాడుకునేందుకు రైతులు ట్యాంకర్లతో నీళ్ళు తెచ్చుకుంటున్నారని.. ఇంత జరుగుతున్నా గుంపుమేస్త్రీ ప్రభుత్వం ఏం చేస్తుందనీ వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో..రాష్ట్ర పార్టీ కార్యదర్శి.. నిరంజన్ వలి కల్లు గీత కార్పొరేషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ ,కనగల్ ఎంపీపీ కరీం పాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, చీర పంకజ్ యాదవ్ బొర్ర సుధాకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, ఫరీదొద్దీన్, జమాల్ ఖాద్రి, మైనం శ్రీనివాస్, నార బోయిన బిక్షం పెటిక ఉమామహేశ్వర్ కౌన్సిలర్ లు యామా కవిత దయాకర్, మారగొని గణేష్.. పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు తిప్పర్తి నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగొని యాదయ్య దేప వెంకటరెడ్డి.. ఎంపీటీసీలు, సందీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి, దొంతం ఇంద్రసేన రెడ్డి, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి కందుల లక్ష్మయ్య తవిటి కృష్ణ,, బడుపుల శంకర్ వనపర్తి నాగేశ్వరరావు, గాలి రాధిక కంచర్ల విజయ పలువురు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రామ్చరణ్ సరసన జాన్వీ

**అధికారికంగా పోస్టర్ విడుదల**



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి పాన్ ఇండియా చిత్రం ఆర్ సి16 కోసం 'ఉప్పెన' దర్శకుడు బుచ్చి బాబు సానా తో జతకట్టబోతోన్న విషయం తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సగర్వంగా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, సుకు మార్ రైటింగ్స్ బ్యానర్లపై అత్యంత భారీ బ్జడెట్, భారీ స్థాయిలో వెంకట సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన నటించే హీరోయిన్ విషయంలో గత కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఫైనల్గా ఈ సిని మాలో హీరోయిన్ని మేకర్స్ ఫిక్స్ చేశారు. అతిలోకసుందరి, దివం గత నటి శ్రీదేవి తనయ జాన్వీకపూర్ ఈ సినిమాలో హీరోయిన్గా ఫిక్సయింది. ఈ విషయాన్ని మేకర్స్ జాన్వీ కపూర్ పుట్టినరోజును పురస్కరించుకుని అధికారికంగా తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్లో జాన్వీ నిండైన చీర కట్టులో దర్శనమిస్తున్నారు. ఈ అధికారిక ప్రకటనతో.. ఆర్సి16 హీరోయిన్ విషయంలో మేక ర్స్ క్లారిటీ ఇచ్చేశారు. అద్భుతమైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్న ఈ చిత్రానికి ఉత్తరాంధ్ర స్లాంగ్లో డైలాగ్లను అనర్గళంగా చెప్పగల నటీనటుల అన్వేషణను ఇటీవల యూనిట్ జరిపింది. ప్రముఖ తారా గణం నటించనున్న ఈ సినిమా కోసం బుచ్చిబాబు యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్ఫుల్ స్క్రిప్ట్ని సిద్ధం చేశారు. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు.

# దేవర నుంచి జాన్వీ పోస్టర్ విడుదల



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం నటిస్తోన్న భారీ ప్రాజెక్ట్ 'దేవర'. ఈ సినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్లో తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం 'దేవర పార్ట్ 1' ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కాబోతున్నట్లుగా ఇటీవలే మేకర్స్ ప్రకటించారు. బుధవారం జాన్వీ కపూర్ బర్త్డే స్పెషల్గా ఈ సినిమా నుండి ఆమె న్యూ పోస్టర్ని మేకర్స్ విడుదల చేశారు. 'దేవర' సినిమాలో జాన్వీ కపూర్ పేరు 'తంగం'. ఆమె పేరుతో పాటు నిండైన చీరు కట్టులో ఉన్న ఆమె లుక్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. బ్యూటీఫుల్ బ్యూటీ అంటూ అందరూ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దసరా స్పెషల్గా 'దేవర పార్ట్ 1' చిత్రం అక్టోబర్ 10న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్గా రిలీజ్ కానుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్లోనే విడుదల చేయాలని ముందుగా మేకర్స్ డేట్ అనౌన్స్ చేశారు. కానీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల ఆలస్యం కారణంగా అక్టోబర్కి వాయిదా వేశారు. కాగా.. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్.. సినిమాపై ఓ రేంజ్లో అంచనాలను పెంచేసింది. 'దేవర' గ్లింప్స్ ఏ రేంజ్లో ట్రెండ్ అయిందో.. సోషల్ మీడియాలో ఎలాంటి రికార్డులను క్రియేట్ చేసిందో తెలిసిన విషయమే. అలాగే రీసెంట్గా రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తూ విడుదల చేసిన పోస్టర్ కూడా వైరలైంది. ఇప్పుడు జాన్వీ పోస్టర్తో మరోసారి 'దేవర' టాప్లో ట్రెండ్ అవుతోంది. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, చాకో, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుద్ సంగీత సారథ్యం వహిస్తుండగా శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్గా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్గా వర్క్ చేస్తున్నారు.

# ఆ ఒక్కటీ అడక్కు...

## నుంచి ఓహ్ మేడమ్ పాట విడుదల



అల్లరి నరేష్ నటిస్తోన్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. మార్చి 22న విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్ర మ్యూజిక్ ప్రమోషన్స్ని మేకర్స్ ప్రారంభించారు. లీడ్ పెయిర్- అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లాపై చిత్రీకరించిన ఫస్ట్ సింగిల్ 'ఓహ్ మేడమ్' ను మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ థమన్ లాంచ్ చేశారు. మనసుని హత్తుకునే మెలోడీ నంబర్స్ స్కోర్ చేయడంలో స్పెషలిస్ట్ అయిన గోపీ సుందర్ ఈ ఎనర్జిటిక్ మెలోడీకి స్వరాలు సమకూర్చగా.. లిరిసిస్ట్ భాస్కరభట్ల కథానాయకుడిలోని భావాలను అద్భుతంగా వ్యక్తం చేశారు. అనురాగ్ కులకర్ణి తన ప్లజెంట్ వోకల్స్తో మ్యాజిక్ చేశాడు. మొత్తంగా, ఈ పాట ఇన్స్టంట్గా కనెక్ట్ అవుతుంది. అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా ల జోడి తెరపై ఫ్రెష్గా కనిపించింది. అల్లరి నరేష్ ఆమెతో ఫ్లర్ట్ చేస్తుండగా, ఆమె అతని కంపెనీని ఆనందిస్తుంది. ప్రస్తుతం ఈ పాట టాప్లో ట్రెండ్ అవుతోంది. వెన్నెల కిషోర్, జామీ లీవర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ వంటివారు ఇతర పాత్రలలో నటిస్తున్న ఈ చిత్రానికి అబ్బూరి రవి రైటర్, సూర్య డీవోపీగా పని చేస్తున్నారు. ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లుగా, ఈ చిత్రాన్ని 22 మార్చి న ప్రేక్షకుల ముందుకు గ్రాండ్గా తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# కేరళ స్టోరీ హౌజ్ నుంచి బస్తర్ మూవీ

గతేడాది 'ది కేరళ స్టోరీ' చిత్రంతో సంచలన విజయం అందుకుంది ముంబై ముద్దుగుమ్మ ఆదా శర్మ. ఇక ఈ సినిమా ప్రశంసలతో పాటు విమర్శలు కూడా అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం ఆదాశర్మ మళ్లీ కేరళ స్టోరీ చిత్ర యూనిట్తో చేతులు కలిపిన విషయం తెలిసిందే. ఆదాశర్మ తాజాగా నటిస్తున్న చిత్రం 'బస్తర్: ది నక్సల్ స్టోరీ'. ఈ సినిమాకు కేరళ స్టోరీ దర్శకుడు సుదీప్తో సేన్ దర్శకత్వం వహిస్తుండగా.. విపుల్ అమృత్లాల్ షా, ఆషిన్ ఎ షా నిర్మాతలుగా వ్యవహారిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం మార్చి 15న విడుదల కానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఛత్తీస్గఢ్లోని బస్తర్ ప్రాంతంలో జరిగిన మావోయిస్టుల అమానుషాల నేపథ్యంలో ఈ సినిమా రూపొందిస్తున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో మావోయిస్టులను పట్టుకునే ఐపీఎస్ అధికారి నీరజా మాధవన్ పాత్రలో ఆదా శర్మ కనిపించనుంది. ఐసిస్, బోకోహరామ్ల తర్వాత ప్రపంచంలోనే అత్యంత క్రూరమైన తీవ్రవాదులు మావోయిస్టులే', పాకిస్థాన్తో జరిగిన యుద్దాల్లో కన్నా.. మావోయిస్టుల కారణంగానే చనిపోయిన సైనికులే ఎక్కువ.. అంటూ ట్రైలర్లో వచ్చిన డైలాగ్స్ ఇంట్రెస్టింగ్గా సాగాయి.

నినాదం సినిమా

13వ పెళ్లి వేడుకల్లో

# అల్లు అర్జున్

**భార్య స్నేహ వల్లనే నా ఎదుగుదల అంటూ ఎమోషన్**



అల్లు అర్జున్, స్నేహారెడ్డిల 13వ పెళ్లి రోజు సందర్భంగా ఈ జంటకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బుధవారం ఈ జంట హ్యాపీ మ్యారేజ్ డేను సెలబ్రేట్ చేసుకుంది. పెళ్లిరోజును పురస్కరించుకుని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా సోషల్ మీడియా వేదికగా 'నేను ఇంత గొప్పగా మారడానికి నీతో బంధమే కారణం' అని ఎమోషనల్గా ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. అంతేకాదు, ఈ పోస్ట్తో పాటు ఆయన షేర్ చేసిన ఫొటోలు కూడా టాక్ ఆఫ్ ద సోషల్ మీడియాగా మారాయి. అల్లు అర్జున్, అల్లు స్నేహారెడ్డిల వివాహం 2011లో జరుగగా.. వారికి అల్లు అయాన్, అల్లు అర్హ అనే ఇద్దరు సంతానం ఉన్నారు. అల్లు అర్జున్ హీరోగా 'గంగోత్రి' సినిమాతో పరిచయమై.. అంచెలంచెలుగా ఎదుగుతూ.. ఈ మధ్య వచ్చిన 'పుష్ప' సినిమాతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపును సొంతం చేసుకున్నారు. 'పుష్ప' సినిమాలోని ఆయన నటనకు ప్రపంచమే నీరాజనాలు పలికింది. ఫలితంగా టాలీవుడ్కి ఇప్పటి వరకు రాని, లేని నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డ్ను అల్లు అర్జున్ సాధించి పెట్టారు. అయితే ఈ కీర్తి ప్రతిష్టలకు కారణం తన భార్య స్నేహారెడ్డితో ఉన్న బంధమే కారణమంటూ అల్లు అర్జున్ తన తాజా పోస్ట్లో చెప్పుకొచ్చారు. 'హ్యాపీ యానివర్సరీ క్యూటీ.. మన పెళ్లి జరిగి 13 సంవత్సరాలు పూర్తయ్యాయి. నా ఈ అభివృద్ధికి నీతో ఈ బంధమే కారణం. నీ ప్రశాంతతతో నాకు బోలెడంత శక్తిని ఇచ్చావ్.. ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను..' అంటూ తన భార్యతో కలిసి దిగిన ఫొటోని, అలాగే తన పెళ్లి నాటి మరో ఫొటోని అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. అల్లు అర్జున్ చేసిన ఈ పోస్ట్ను తన ఇన్స్టా స్టోరీలో షేర్ చేస్తూ.. అల్లు స్నేహారెడ్డి ఓ లవ్ సింబల్ని పోస్ట్ చేశారు. ఈ ఫొటోలనే మళ్లీ పోస్ట్ చేస్తూ.. 'హ్యాపీ యానివర్సరీ' అంటూ ఫ్యాన్స్, నెటిజన్లు ఈ క్యూట్ కపుల్కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741